fb/prajasakti, www.prajasakti.com

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajamahendravaram, Srikakulam, ongole and Ananthapuramu

సంపుటి : 37 సంచిక : 48 | విజయవాడ, ఆదివారం 18 ఫిబ్రవరి 2018 | 12+12 పేజీలు + స్నేహ వెల : 5.00

పెద్దఎత్తున డిపాజిట్ల ఉపసంహరణ



- ఒక్క గుంటూరు జిల్లాలోనే 3నెలల్లో 2వేల కోట్లు
- పెరిగిన రుణ బకాయిలు

2



విచారణకు హాజరవుతున్న రామ్‌గోపాల్ వర్మ

రామ్‌గోపాల్ వర్మ ల్యాప్‌టాప్ సీజ్

- నాలుగు గంటల పాటు విచారించిన సిసిఎస్ పోలీసులు
- దేవికి క్షమాపణ చెప్పిన వర్మ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జీఎస్‌టీ వెబ్ సిరీస్‌కు సంబంధించిన కేసులో సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ల్యాప్‌టాప్‌ను హైదరాబాద్ పోలీసులు సీజ్ చేశారు. ఆయనపై నమోదైన కేసుల్లో భాగంగా వర్మను సిసిఎస్ అదనపు డిసిపి రఘువీర్ శనివారం నాలుగు గంటల పాటు విచారించారు. తదుపరి విచారణకు వచ్చే శుక్రవారం రావాలని నోటీసు జారీచేశారు. పోలీసులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన వర్మ.. జీఎస్‌టీ సినిమాకు కాన్సెప్ట్ మాత్రమే తాను ఇచ్చానని, సినిమా తాను విడుదల చేయలేదని, డైరెక్ట్ చేయలేదని చెప్పారు. ఈ వ్యవహారంలో కొన్ని సాంకేతిక అంశాల్ని పోలీసులు వర్మ నుంచి రాబట్టారు. పోలాండ్, యూకేలో జీఎస్టీ చిత్రీకరణ జరిగిందని వర్మ తెలిపారు. అయితే, పోలీసులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు మిగతా 9లో

త్రిపురలో నేడే పోలింగ్



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఈశాన్య రాష్ట్రాల్లో విద్య, వైద్య, మౌలిక వసతుల కల్పనలో అగ్రభాగాన నిలిచిన త్రిపుర ఎన్నికలు ఆదివారం శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలో మొత్తం 60 అసెంబ్లీ నియోజకవర్గాలు వుండగా, 59 స్థానాలకు ఆదివారం పోలింగ్ జరగనుంది. కాగా, ఛరిలామ్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్‌ను మార్చి 12వ తేదీకి వాయిదా వేశారు. ఆ స్థానంలో సిపిఎం తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి రామేంద్ర నారాయణ్ దేబ్ బర్మా ఐదు రోజుల క్రితం మతి చెందడంతో పోలింగ్ వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎన్నికల్లో అధికార సిపిఎం 57 స్థానాల్లో పోటీ మిగతా 9లో



ఎందుకీ పరీక్ష

- లేని పరీక్షా కేంద్రాలు కేటాయింపు
- టెట్ అభ్యర్థుల్లో ఆందోళన
- మొదటి నుంచీ ఇదే తీరు
- మరో రెండు రోజుల్లో పరీక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) అభ్యర్థుల సహనాన్ని ప్రభుత్వం పరీక్షిస్తోంది. పరీక్ష షెడ్యూల్ విడుదల చేసినప్పటి నుంచి తప్పుల మీద తప్పులు చేసుకుంటూ అభ్యర్థుల్ని ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తోంది. మరో రెండు రోజుల్లో టెట్ పరీక్ష ప్రారంభం కానుంది. దరఖాస్తుల నుంచి పరీక్ష కేంద్రాల వరకు తరచూ పాఠశాల విద్యాశాఖ ఏదో ఒక తప్పిదం చేస్తూనే ఉంది. పరీక్షా కేంద్రాల మిగతా 9లో

చట్టసభల్లోనే చెప్తాం

రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులపై అసెంబ్లీ, పార్లమెంట్‌లో లెక్కలిస్తాం



గుంటూరు జిల్లా కాకానిలో జెఎన్‌టియు నిర్మాణాల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

- గుంటూరు జిల్లా పర్యటనలో చంద్రబాబు

ప్రజాశక్తి-గుంటూరు సిటీ ప్రతినిధి

'ఈ మధ్య కొంతమంది కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన నిధులపై లెక్కలు అడుగుతున్నారు. వాటిని పార్లమెంట్, అసెంబ్లీ వేదికగానే చెబుతాం. కేంద్రం ఇంతవరకు ఏమి ఇచ్చిందో చర్చించేందుకు మేము సిద్ధమే' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా నరసరావుపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సిఎం చంద్రబాబు శనివారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. కాకాని వద్ద నిర్మించనున్న జెఎన్‌టియు నరసరావుపేట క్యాంపస్‌కు, కోటప్పకొండ వద్ద రోప్‌వేకు, అచ్చమ్మపాలెం వద్ద నిర్మించనున్న ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. కోటప్పకొండలో టూరిజం కాంప్లెక్స్, త్రిముఖ లింగాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సిఎం మాట్లాడుతూ.. రాష్ట్ర విభజనలో హేతుబద్ధత లేకపోవడంతో మిగతా 9లో

బిజెపికీ కాంగ్రెస్‌కు పట్టిన గతే : సిఎం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయకపోతే దేశంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్‌కు పట్టిన గతే బిజెపికి పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. బెంగళూరులో శనివారం ఓ ప్రవేటు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రం తమను అవమానపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీకి 29 సార్లు వెళ్లినా పట్టించుకోలేదన్నారు. ప్రధాని సహా మంత్రులందరినీ కలిసినా ఫలితం లేదన్నారు. ఇప్పటికే ఎన్డీఎ ప్రభుత్వంలో భాగస్వామిగానే కొనసాగుతున్నామని తెలిపారు.

చిత్తశుద్ధి ఉంటే అవిశ్వాసం పెట్టండి



మీడియాతో మాట్లాడుతున్న పవన్ కల్యాన్

- జెఎఫ్‌సి సూచన
- ఎంపీలు సరిగా పనిచేయ లేదు
- ముగిసిన సమావేశం
- 16 అంశాలపై సుదీర్ఘ చర్చ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాజీనామాలు చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదని, చిత్తశుద్ధి ఉంటే టిడిపి, కాంగ్రెస్, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలు పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వాలని జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ (జెఎఫ్‌సి) సూచించింది. అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడం ద్వారా దేశ వ్యాప్తంగా చర్చ జరిగేందుకు అవకాశముంటుందని, అప్పుడు కూడా న్యాయం జరగకపోతే రాజీనామాలకు వెళ్లడం సరైన పద్ధతి అని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలులో వాస్తవాల్ని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఏర్పాటైన జెఎఫ్‌సి తొలి సమావేశం శనివారం ముగిసింది. రెండు రోజుల పాటు సాగిన సమావేశాల్లో మొత్తం 16 అంశాలపై ప్రాథమికంగా చర్చించారు. ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని నిర్మాణం, లోటు బడ్జెట్ తదితర అంశాలపై జెఎఫ్‌సి మిగతా 9లో

కేంద్రం నిధులు ఏం చేశారు?

అవసరమైతే ఒంటరి పోరుకు సిద్ధం
చంద్రబాబుపై సోము వీర్రాజు ధ్వజం



ప్రజాశక్తి-పాలకొండ (శ్రీకాకుళం)

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి వేల కోట్ల నిధులు ఇస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాటిని ఏం చేశారని ఎమ్మెల్సీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లా పాలకొండలో శనివారం నిర్వహించిన బిజెపి నియోజకవర్గ బూత్ కమిటీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా ప్రచారం చేసుకుంటూ ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజలను మోసగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కంటే కేంద్రం నుంచి ఎక్కువ నిధులు తెచ్చే ముఖ్యమంత్రే లేరని చంద్రబాబునాయుడు, కేంద్రం అన్నీ ఇచ్చిందని కేంద్రమంత్రి సుజనాచౌదరి ప్రకటించారని, ఆ మాటలన్నీ ఇప్పుడు ఏమయ్యాయని ప్రశ్నించారు. అవసరమైతే భవిష్యత్‌లో ఒంటరిపోరుకు బిజెపి సిద్ధంగా ఉందన్నారు. అన్ని స్థానాల్లోనూ పోటీ చేస్తామన్నారు. పోలవరంతోపాటు మిగతా 9లో

విద్వేష, మతోన్మాద రాజకీయాలను ప్రతిఘటించండి



విద్యార్థి లోకానికి ప్రకాష్ రాజ్ పిలుపు

బెంగళూరు : విద్వేష, మతోన్మాద రాజకీయాలను ప్రతిఘటించాలని, వాటికి వ్యతిరేకంగా పోరు సల్పాలని విద్యార్థి లోకానికి ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ పిలుపునిచ్చారు. మనం భయంతో వారు బలం పుంజుకునేందుకు అనుమతించకూడదని అన్నారు. ధైర్యంతో వినిపించే ప్రతి గొంతూ వారిని భయపెట్టాలి, ఆందోళనకు గురి చేయాలని అన్నారు. ఎవరైతే అసమ్మతి స్వరం వినిపిస్తారో, ఎవరైతే సంక్లిష్టమైన ప్రశ్నలను లేవదీస్తారో వారందరినీ జాతి వ్యతిరేక శక్తులుగా ముద్ర వేసేస్తున్నారు. ఇదే గనుక కొనసాగితే, త్వరలోనే దేశంలో మెజారిటీ జాతి వ్యతిరేకులుగా ఆవిర్భవిస్తారని మిగతా 9లో

ప్రశ్నార్థకం ?



ప్రభుత్వాధికారుల నివాసాల ఏర్పాటుకు జరుగుతున్న పనులు

- రాజధానికి నిధులపై తర్జన భర్జన
- అప్పులతోనే నడుస్తున్న నిర్మాణాలు
- విభజన చట్టంలో అన్నీ లేవంటున్న బిజెపి
- ఇంకా అందని ప్రపంచబ్యాంకు అప్పు
- నాబార్డుతోనే కొనసాగింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధుల వ్యవహారం ప్రశ్నార్థకంగా మారింది. ఈ సారి బడెట్లో అయినా నిధులు కేటాయిస్తారా ? లేదా? అనేది చర్చనీయాంశమవుతోంది. ఇప్పటి వరకూ రాజధానికి కేంద్రం రూ.2500 కోట్లు కేటాయించింది. దీనిలో రూ.1000 కోట్లు విజయవాడ, గుంటూరుకు కేటాయించింది. మిగిలిన రూ.1500 కోట్లు రాజధానికి ఇచ్చినట్లు పేర్కొంది. ఈ నిధులు ఏమయ్యాయనేది ఇంతవరకు ప్రభుత్వం వద్ద వివరాలు లేవు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లోనూ రాజధానికి కేటాయింపులు లేవు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయింపులు చేసినా దానికి అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే రాజధాని ప్రచారం, ఇతర అంశాల కోసం సుమారు రూ.3000 కోట్ల వరకూ ఖర్చు చేశామని అధికారులు చెబుతున్నారు. అయినా అక్కడ కనీస సదుపాయాలు లేవు. తాత్కాలిక సచివాలయం తప్ప మరొకటి కనిపించడం లేదు. అయితే బిజెపి నాయకులు మాత్రం రాజధానిలో ప్రభుత్వ భవనాలకు సంబంధించి మూడు మాత్రమే విభజన చట్టంలో పేర్కొన్నారని, వాటికి రూ.1800 కోట్లు ఖర్చవుతుందని, వాటిని రాష్ట్రానికిచ్చేశామని చెబుతున్నారు. ప్రభుత్వం మాత్రం తాత్కాలిక సచివాలయం నిర్మించి చేతులు దులుపుకుంది. ఇటీవల అధికారుల నివాస సముదాయాలకు పనులు మొదలు పెట్టింది. రాజధానిలో ప్రభుత్వ భవనాల నిర్మాణం, సదుపాయాల కల్పన వంటి వాటికోసం నాబార్డు, ప్రపంచబ్యాంకు వద్ద నుండి అప్పులు తీసుకోవాలని నిర్ణయించింది. దీనిలో నాబార్డు రూ.7500 కోట్లు ఇచ్చేందుకు సిద్ధమయ్యింది. ఇప్పటి వరకూ రూ.1100 కోట్లు అప్పుగా ఇచ్చింది. నాబార్డు నిబంధనల ప్రకారం ఇచ్చిన నిధుల ఖర్చు చూపిస్తేనే మరోవిడత నిధులు విడుదల చేస్తుంది. ప్రపంచబ్యాంకు నుండి రూ.4200 కోట్లు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రపంచబ్యాంకుకు ఫిర్యాదులు వెళ్లడంతో నిధులు ఆగిపోయాయి. ఇంకా పరిశీలన దశలోనే ఉంది. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటి నుండి టిడిపిపై బిజెపి తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగుతోంది. తాము నోరెత్తితే టిడిపి నాయకుల అసలు భండారం బయటపడుతుందని చెబుతున్నారు. దీంతో కేంద్రం నుండి రాజధానికి నిధులొచ్చే పరిస్థితి కనిపించడం లేదు. మరోవైపు అప్పులతో అయినా నిర్మాణాలను పూర్తి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పనులు మొదలుపెట్టింది. రైతులకు కేటాయించిన స్థలాల్లో సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టింది. సిఆర్‌డిఏ దగ్గర ఉన్న నిధులు దాదాపు ఖాళీ అయ్యాయి. నాబార్డు నుండి నిధులు వస్తే తప్ప పనులు కొనసాగే పరిస్థితి లేదు. ప్రంచబ్యాంకు నిధులు కూడా వస్తాయో రావో అనుమానంగా ఉంది. ప్రపంచబ్యాంకు నిధులు ఇవ్వాలంటే కేంద్రం అనుమతి తప్పనిసరి. ఈ నేపథ్యంలో ప్రపంచబ్యాంకు నిధులకు కేంద్రం అనుమతిస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకమైంది. మరోవైపు వందల కోట్లతో పనులు మొదలుపెట్టిన ప్రభుత్వం దానికి వివిధ శాఖల నుండి నిధుల్ని మళ్లిస్తున్నట్లు తెలిసింది. తరువాతైనా వాటిని జమ చేయాల్సి ఉంటుంది. దీనివల్ల సిఆర్‌డిఏ, ఎడిసి ఇబ్బందులు ఎదుర్కోవడం మినహా మరొకటి లేదని చెబుతున్నారు. ఆరు నెలలుగా సిఆర్‌డిఏ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. మరోవైపు పనులు వేగవంతం చేయాలని అధికారుల్ని ముఖ్యమంత్రి ఆదేశిస్తున్నారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎడిసి) తాత్కాలిక సదుపాయాల పని చేస్తున్నా దానికి నిధులివ్వాల్సి ఉంది. అది కూడా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని, పనికి తగ్గట్టు ప్రభుత్వం నిధులివ్వడం లేదని అధికారులు చెబుతున్నారు. 2014లో రాజధాని ప్రకటించిన మిగతా 9లో

జపాన్‌లో సిఆర్‌డిఎ అధికారుల పర్యటన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అమరావతి రాజధాని నగరంలో, రాజధాని రీజియన్‌లో కాంప్రహెన్సివ్ ట్రాఫిక్, ట్రాన్స్‌పోర్టేషన్ ప్రణాళికను అమలు చేసేందుకు ఎపి సిఆర్‌డిఎ బృందం జపాన్‌లో పలు పర్యాటకాభివృద్ధి ప్రాంతాల్ని శనివారం సందర్శించింది. ఈ మేరకు సిఆర్‌డిఎ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. అమరావతికి అనువైన అంశాలపై బృందం చర్చించింది. ఈ బృందంలో సిఆర్‌డిఎ కమిషనర్ చెరుకూరి శ్రీధర్, గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్, విజయవాడ నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్, మున్సిపల్ కమిషనర్ నివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అరెస్టు

ఎర్రచందనం దుంగలతో సహా ఐదుగురు స్మగ్లర్లను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది



టాస్క్‌ఫోర్సుపై ఎర్రచందనం స్మగ్లర్ల దాడి

ఆత్మరక్షణకు గాల్లోకి కాల్పులు - ఐదుగురు తమిళ స్మగ్లర్లు అరెస్టు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ

టాస్క్‌ఫోర్స్‌పై స్మగ్లర్లు కత్తులు, రాళ్లతో దాడికి ప్రయత్నించడంతో అప్రమత్తమైన సిబ్బంది రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. దీంతో స్మగ్లర్లు చెల్లాచెదురయ్యారు. వీరిని పట్టుకునేందుకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కూంబింగ్‌ను ముమ్మరం చేసింది. వివరాలిలా ఉన్నాయి. శనివారం వేకువజామున తిరుపతి జూపార్కు నుంచి కళ్యాణి డ్యామ్ వరకు ఆర్ఎస్ఐ వాసు ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కూంబింగ్ నిర్వహించారు. శ్రీవారిమెట్టు సమీపంలో స్మగ్లర్ల అడుగుజాడలను సరికొత్త సాంకేతిక పరికరాలతో గుర్తించి కూంబింగ్‌ను ముమ్మరం చేశారు. వేకువజామున మూడు గంటల ప్రాంతంలో కొంతమంది స్మగ్లర్లు కనిపించడంతో వారిపై టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడి చేశారు. దీంతో స్మగ్లర్లు దుంగలను అక్కడే వదిలేసి దట్టమైన అటవీ ప్రాంతంలోకి పారిపోయారు. వారిని వెంబడించిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తమిళనాడు జావదిమళైకి చెందిన ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడే పడేసిన 16 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. కొంత సమయం తరువాత అడవిలోకి పారిపోయిన స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తక్కువ సంఖ్యలో ఉండటాన్ని గమనించి వారిపైకి కత్తులు, రాళ్లతో దాడి చేసే ప్రయత్నం చేశారు. దీంతో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై స్మగ్లర్ల దాడిని ఎదుర్కొనేందుకు గాల్లోకి రెండురౌండ్లు కాల్పులు జరిపారు. దీంతో స్మగ్లర్లు చెల్లాచెదురై పారిపోయారు. పారిపోయిన వారిని పట్టుకునేందుకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కూంబింగ్‌ను మరింత వేగవంతం చేశారు.



పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి- విశాఖపట్నం ప్రతినిధి

రాష్ట్రంలో స్వల్పంగా ఉష్ణోగ్రతలు పెరగుతున్నాయి. కడప, కర్నూలు, నంద్యాలలో శనివారం 35 డిగ్రీలు, జంగమహేశ్వరంలో 34.8, నందిగామలో 34.3 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి. గతంతో పోలిస్తే ఒకటి నుంచి రెండు డిగ్రీల మేర వేడి పెరిగినట్లు వాతావరణ శాఖ పేర్కొంది. మిగతా ప్రాంతాల్లో 31 నుంచి 32 డిగ్రీలు నమోదవుతున్నాయి. రాత్రి పూట ఇంకా చలి కొనసాగుతోంది. మరోవైపు ఆగ్నేయ అరేబియా నుంచి తూర్పు మధ్య అరేబియా వరకు అల్పపీడన ద్రోణి స్థిరంగా కొనసాగుతోందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. దీనికి అనుబంధంగా దక్షిణ కర్నాటక, దాని పరిసరాల్లో ఆవర్తనం నెలకొందని తెలిపింది. నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంక తీరంలో అల్పపీడన ద్రోణి కొనసాగుతున్నట్లు వివరించింది. వీటి ప్రభావం రాష్ట్రంపై ఉండదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

పెద్దఎత్తున డిపాజిట్ల ఉపసంహరణ

ఒక్క గుంటూరు జిల్లాలోనే 3 నెలల్లో 2 వేల కోట్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జాతీయ బ్యాంకుల్లో డిపాజిట్ల ఉపసంహరణ వేగవంతమైంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఎఫ్ఆర్‌డిఐ బిల్లు చట్టరూపం దాల్చితే తమ డిపాజిట్లను బ్యాంకులు వినియోగించుకునే అవకాశం ఉంటుందనే ప్రచారం డిపాజిట్‌దారుల్లో ఆందోళన కలిగిస్తోంది. కుటుంబ అవసరాల కోసం దాచుకున్న డిపాజిట్లకు ముప్పు పొంచి ఉందనే ఆందోళనతో గుంటూరు జిల్లాలో మూడు నెలల్లో దాదాపు రూ.రెండు వేల కోట్ల డిపాజిట్లను ఖాతాదారులు ఉపసంహరించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ జాతీయ, ప్రైవేటు బ్యాంకులు 824 శాఖలు ఉన్నాయి. ఆయా బ్యాంకుల్లో మొత్తం రూ.25,325 కోట్ల డిపాజిట్లు ఉన్నాయి. రుణాలు రూ.33,823 కోట్లు వరకూ ఇచ్చారు. రుణాల కంటే డిపాజిట్లు తక్కువగా ఉన్న నేపథ్యంలో డిపాజిట్ ఉపసంహరణ వేగమవడంతో బ్యాంకర్లలో ఆందోళన మొదలైంది. నోట్ల రద్దు తర్వాత నగదు చలామణిపై వచ్చిన మార్పులు, బ్యాంకు సేవలపై పెరిగిన ఆంక్షలు, జరిమానా రూపంలో పెరిగిన వసూళ్లు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎఫ్ఆర్‌డిఐ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే బ్యాంకులు ప్రజల డిపాజిట్లను తమ నష్టాలకు ఉపయోగించుకోనే అవకాశం ఉంటుందని ప్రసార మాధ్యమాల్లో ప్రచారమైంది. దీంతో ఒక్కసారిగా ఖాతాదారులలో అలజడి ప్రారంభమైంది. అంతేగాక బ్యాంకుల్లో నిరర్ధక ఆస్తులు కూడా పెరిగిపోతున్నాయి. బ్యాంకుల్లో గతంలో నాలుగు శాతమే నిరర్ధక ఆస్తులు (మొండి బకాయిలు) ఉండేవి. ఇప్పుడు 14 శాతం వరకూ పెరిగాయి. వీటిని వసూలు చేయడానికి బ్యాంకర్లు నానా తిప్పలు పడుతున్నారు. గతేడాది వరకూ ఏటా జిల్లాలో 15 నుంచి 17 శాతం వరకూ డిపాజిట్లు పెరిగేవి. ఇప్పుడు 10 శాతం వరకూ డిపాజిట్లు తగ్గాయని బ్యాంకు అధికారులు చెబుతున్నారు.

ఎఫ్ఆర్‌డిఐ ప్రతిపాదిత బిల్లు చట్టరూపం దాలిస్తే ప్రస్తుతం డిపాజిట్ల సొమ్ము రూ.లక్ష వరకూ మాత్రమే ఉన్న బీమా సదుపాయం రూ.10 లక్షల వరకూ ఉంటుందని దీని వల్ల ఇబ్బంది ఉండదని బ్యాంకు ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. ఇది ఒక సానుకూల అంశం కాగా బ్యాంకులు మొండి బకాయిలు వసూలు చేయలేని స్థితి వచ్చినప్పుడు ఇతర డిపాజిట్ల సొమ్మును బ్యాంకులు వినియోగించుకునేందుకు ఈ బిల్లు ద్వారా బ్యాంకులకు అవకాశం ఉంటుందనే ప్రచారం డిపాజిట్‌దారుల్లో ఆందోళన వచ్చిందని బ్యాంకు ఉన్నతాధికారులు చెబుతున్నారు. అంతేగాక రూ.2 లక్షలకు మించి నగదు డిపాజిట్ చేస్తే ఐటి శాఖకు వివరణివ్వాల్సి వస్తోంది. బ్యాంకుల్లో ఎప్పుడు నగదు ఉంటుందో? ఎప్పుడు ఉండదో? తెలియనిస్థితి ఏర్పడింది. 80 శాతం ఎటిఎంలలో నగదు అందుబాటులో ఉండటం లేదు. వారానికి ఒక్కరోజే నగదు అందుబాటులో ఉండే ఎటిఎంలు కేవలం 20 శాతమే ఉంటున్నాయి. దీంతో ప్రజలు నగదును బ్యాంకుల్లో ఉంచడం లేదు.

ఆర్‌బిఐ గతేడాది ఏప్రిల్ నుంచి నగదును జిల్లాలకు పంపడం మానేసింది. బ్యాంకులకు ప్రజల నుంచి వచ్చిన కరెన్సీని కొంత నేరుగా ఇచ్చేందుకు కొంత ఎటిఎంలకు ఇచ్చేందుకు వినియోగిస్తున్నారని బ్యాంకర్లు చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తమ సొమ్ము తాము తీసుకోలేకపోతున్నామని, అందువల్ల బ్యాంకుల్లో సొమ్ము ఉంచలేకపోతున్నామని వినియోగదారులు చెబుతున్నారు.



గుంటూరులోని నగరంపాలెం ఎస్‌బిఐ ఎటిఎం వద్ద ఖాతాదార్ల నిరీక్షణ

వృద్ధి రేటుకనుగుణంగా పథకాల అమలు

సామాజిక ఆర్థిక సర్వేపై మంత్రి యనమల
ఎమ్ఎస్ఎమ్ఇ పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి
గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్ని మెరుగుపర్చాలి
పరిశ్రమల వృద్ధి మందగించిందన్న అధికారులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి


ఆర్థిక వృద్ధి రేటు కనుగుణంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సూచించారు. ఈ మేరకు పథకాల్ని అమలు చేయాలని స్పష్టం చేశారు. శాసనసభలో ప్రవేశపెట్టాల్సిన ఆర్థిక సామాజిక సర్వే తయారీపై ఆయన ప్రణాళికాశాఖ అధికారులతో శనివారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్షించారు. వివిధ రంగాల్లో వృద్ధిపై ఆయన అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో వృద్ధి బాగున్నప్పటికీ, పరిశ్రమల రంగంలో వృద్ధి మందగించిందని, దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని అధికారులు మంత్రికి వివరించారు. సేవా రంగంలో వృద్ధి కొంతవరకు ఆశాజనకంగా ఉందని పేర్కొన్నారు. పారిశ్రామిక రంగంలో వృద్ధి కోసం పరిశ్రమల్ని రప్పించేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహకానికి అధికారులు చర్యలు తీసుకోవాలని యనమల ఆదేశించారు. దీనివల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ రంగానికి కావాల్సిన మౌలిక సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టాలని సూచించారు. సేవా రంగం వృద్ధికి సంబంధించి పర్యాటకం, ఐటి రంగాలపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. పట్టణీకరణ వల్ల సేవా రంగం వృద్ధి బాగుంటుందని, అందుకే పట్టణాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో భారీగా ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇది కూడా సేవా రంగంలో వృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.

తలసరి ఆదాయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వ్యత్యాసం ఉంటుందని, అందుకే ఇకపై విడివిడిగా తలసరి ఆదాయాన్ని గణించాలని యనమల సూచించారు. దీనివల్ల తలసరి ఆదాయం పెంపు చర్యలపై స్పష్టత వస్తుందన్నారు. ఆరోగ్యంపై ఎంత ఎక్కువ శ్రద్ధ చూపిస్తే అంతగా అభివృద్ధిపై ప్రభావం కనిపిస్తుందని, అందుకే గ్రామీణ వైద్య రంగంపైనా దృష్టి పెట్టాలని సూచించారు. ఆరోగ్యం కోసం ఎంతగా ఖర్చు చేసినప్పటికీ ప్రజలను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు తీసుకురాలేకపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఆరోగ్య కేంద్రాల్ని మెరుగుపర్చే విధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. తద్వారా ప్రజలకు వైద్య ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు. విద్యపై స్పందిస్తూ పట్టణాల్లో పాఠశాలల్ని అభివృద్ధి చేస్తున్నట్లుగానే గ్రామీణ ప్రాంతాల్లోని స్కూళ్లపైనా దృష్టి సారించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన యువత పారిశ్రామికంగా ఎలా అభివృద్ధి సాధించాలన్నది కూడా ఆర్థిక, సామాజిక సర్వేలో చూపించాలన్నారు.

సమన్వయంతో పని చేయాలి

విజయనగరం, శ్రీకాకుళం నేతలతో చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



నేతలు సమన్వయంతో పనిచేసినప్పుడే పార్టీ పటిష్టమవుతుందని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అన్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో శనివారం విజయనగరం, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గాల టిడిపి సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా జిల్లాల్లోని రాజకీయ, పరిపాలన విషయాలపై విస్తృతంగా చర్చించారు. నేతలు విభేదాల్ని పక్కన పెట్టి పార్టీ కోసం ఐక్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజా సమస్యలకు పరిష్కార మార్గాల్ని అన్వేషించాలన్నారు. దీని వల్లే ప్రజలు సంతృప్తి చెందుతారన్నారు. ప్రతిపక్షాలు రాష్ట్రాభివృద్ధికి అడ్డుతగులుతున్నాయని, వాటి ఆరోపణలను ఎండగట్టాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ ఛైర్మన్ వివివి చౌదరి, మంత్రులు గంటా శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, ఎమ్మెల్సీ జగదీశ్వరరావు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల టిడిపి అధ్యక్షులు చిన్నమనాయుడు, గౌతు శిరీష పాల్గొన్నారు.

చంద్రబాబుకు కమీషన్ల కక్కుర్తి

కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేష్


జైరామ్ రమేష్

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రాష్ట్ర ప్రయోజనాల కంటే కమీషన్లపై కక్కుర్తి ఎక్కువగా ఉందని, అందుకే రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోలేదని కేంద్ర మాజీ మంత్రి జైరామ్ రమేష్ విమర్శించారు. తిరుపతి అంబేద్కర్ భవన్‌లో శనివారం జరిగిన సభలో జైరామ్ రమేష్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి విభజన చట్టంలో పొందుపరిచిన ఒక్క అంశాన్నీ అమలు చేయలేదన్నారు. కమీషన్లకు కక్కుర్తిపడి, ఆ డబ్బునంతా విదేశాలకు తరలిస్తున్నారన్నారు. అందుకు సంబంధించిన ఆధారాలు సైతం తమ దగ్గర ఉన్నాయన్నారు. చంద్రబాబు కేంద్రం దగ్గర పోరాడి విభజన చట్టంలోని అంశాలను ఎందుకు తెచ్చుకోవడం లేదో జనానికి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో నరేంద్ర మోడీ, చంద్రబాబు ఇద్దరూ డ్రామాలు ఆడుతున్నారని, టిడిపి అంటే తెలుగు డ్రామా పార్టీ అని అభివర్ణించారు. విభజన చట్టంలో కాంగ్రెస్ పార్టీ కొన్ని అంశా లను పొందుపరచడం వల్లనే ప్రస్తుతం ఐఐటి, ఐసర్ వంటి సంస్థలు తిరుపతికి వచ్చాయన్నారు. రాష్ట్రానికి జీవనాధారంగా నిలుస్తోందనకున్న పోలవరం ప్రాజెక్టు అవినీతి ప్రాజెక్టుగా మారిందన్నారు. కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ మాట్లాడుతూ.. ప్రజాప్రయోజనాల కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు.

ప్రజ్ఞ

సమాధానాలు 7లో

1. తేజ్‌పూర్ విశ్వవిద్యాలయం (అస్సోం) నూతన వైస్ ఛాన్సలర్?
2. ప్రపంచంలోనే ఎతైన హోటల్ జెవోరాను ఎక్కడ ప్రారంభించారు?
3. దక్షిణాఫ్రికా నూతన అధ్యక్షులు ఎవరు?
4. నేపాల్ నూతన ప్రధాని ఎవరు?
5. భీమ్‌ఘర్ డ్యామ్ మధ్యప్రదేశ్‌లో ఏ నదిపై నిర్మించారు?

చంద్రబాబువి మొసలి కన్నీరు : కొలుసు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రత్యేక హోదా విషయంతో పాటు రాష్ట్రానికి జరుగుతున్న అనేక అన్యాయా లపై నాలుగేళ్లు మౌనంగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొలుసు పార్థసారధి అన్నారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్ విషయంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై 15 రోజుల తరువాత నోరు విప్పిన చంద్రబాబు, ఎవరి వల్ల అన్యాయం జరిగిందో కూడా చెప్పలేని దుస్థితిలో ఉన్నారన్నారు. అంతులేని అవినీతితో పాటు ఓటుకు నోటు కేసు వల్లే సిఎం నోరు మెదపలేకపోతున్నారన్నారు. దీంతో రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

ట్రాన్స్‌కోకు తప్పిన రూ.4000 కోట్ల భారం

గ్యాస్ విద్యుత్తు వివాదంపై అనుకూలంగా సుప్రీం తీర్పు
అధికారుల హర్షం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రైవేటు విద్యుదుత్పత్తి సంస్థలతో చేసుకున్న ఒప్పందాలకు సంబంధించి చెల్లింపులపై సర్వోన్నత న్యాయస్థానం తీర్పుతో విద్యుత్తు సంస్థలపై రూ.4,000 కోట్ల భారం తగ్గిందని ట్రాన్స్‌కో వెల్లడించింది. గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి సంస్థల్లో సహజ వాయువుకు రిగ్యాసిఫైడ్ లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్(ఆర్ఎల్ఎన్‌జి) ప్రత్యామ్నాయం కాదని సుప్రీం కోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసినట్లు ట్రాన్స్‌కో అదికారులు శనివారం విడుదల చేసిన ప్రకటనతో పేర్కొన్నారు. ఈ తీర్పు ఆధారంగా విద్యుదుత్పత్తి సంస్థల్లో జిఎంఆర్‌కు సుమారు రూ.1,200 కోట్లు, కోనసీమ, జీవీకే రెండవ దశ, జీవీకే, గౌతమిలకు భవిష్యత్తులో చెల్లించాల్సిన రూ.2,800 కోట్లు చెల్లించాల్సిర అవసరం లేదని తెలిపారు. జీఎంఆర్ వేమగిరి, జీవీకే, గౌతమి, కోనసీమ వంటి ప్రైవేటు సంస్థలతో విద్యుత్తు సంస్థలు 15 ఏళ్లకు 2003లో ఒప్పందాలు చేసుకున్నాయి. వీటి నిర్మాణ పనులు 2009కి పూర్తయ్యాయి. 2013 వరకు సంస్థలకు కేంద్రం గ్యాస్ సరఫరా చేసి అనంతరం నిలిపివేసింది. ఇందుకు ఐదు రెట్లు అదనపు వ్యయం అయ్యే ఆర్ఎల్ఎన్‌జితో ఈ సంస్థలు విద్యుదుత్పత్తి ప్రారంభించడానికి విద్యుత్ సంస్థల్ని సంప్రదించాయి. ఇందుకు సంస్థలు అంగీకరించలేదని, ఏపీఈఆర్సీని ఆశ్రయించినా నిబంధన లకు వ్యతిరేకమని స్పష్టం చేసిందన్నారు. ఉత్పత్తి సంస్థలకు ట్రిబ్యునల్ అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో సుప్రీం కోర్టును ఆశ్రయించి ట్రాన్స్‌కో తన వాదనల్ని వినిపించినట్లు వెల్లడించారు.


పెట్టుబడులకు పిలుపు

ఈ సారి లక్ష్యం 20 లక్షల కోట్లు

'కియా' నుంచే రూ.2 లక్షల కోట్ల ఒప్పందాలు
విశాఖలో 24 నుంచి 3 రోజులపాటు సిఐఐ
ఎపి ప్రభుత్వ భాగస్వామ్య పెట్టుబడుల సదస్సు-2018

ప్రజాశక్తి - విశాఖపట్నం ప్రతినిధి

విశాఖలో ఈనెల 24-26 వరకూ మూడు రోజుల పాటు సిఐఐ-ఎపి ప్రభుత్వ భాగస్వామ్య పెట్టుబడుల సదస్సు-2018 జరగనుంది. సదస్సులో ఈసారి 24 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో 12 'కియా' సంస్థవే ఉండాలని జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులకు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. 2017 భాగస్వామ్య సదస్సులో 12 స్టాళ్లే ఏర్పాటు చేశారు. విశాఖ కేంద్రంగా 2016 సంవత్సరం నుంచి కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సిఐఐ) భాగస్వామ్య సదస్సును ఏపి ప్రభుత్వం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అప్పట్లో రూ.4 లక్షల కోట్ల విలువైన ఎంఓయూలు, 2017లో రూ.12 లక్షల కోట్ల విలువైన ఎంఓయూలు జరిగాయి. తాజాగా జరుగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు రూ.20లక్షల కోట్లు ఎంఓయూలు రావాలని ఆదేశించింది. 10 భిన్నమైన రంగాల నుంచి 10 సెషన్స్ జరుగనున్నాయి. తొలిరోజు 24న సిఐఐ సదస్సు మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభం కానుంది. రెండో రోజు ఆగ్రో, ఫుడ్‌ప్రోసెసింగ్, టెక్స్‌టైల్, కెమికల్, ఫార్మా, ఐటి, ఎలక్ట్రానిక్స్, సాధారణ పరిశ్రమలు తదితర అంశాలపై సెషన్స్ పూర్తి రోజు ఉంటుంది. 3వ రోజు (26న) భాగస్వామ్య సదస్సు ముగింపోత్సవం జరుగనుంది. సదస్సులకు హాజరయ్యే పారిశ్రామిక సంస్థలు, ప్రతినిధులకు ఎంట్రీ ఫీజును రూ.5 వేలుగా నిర్ణయించి... గతం కంటే ప్రభుత్వం డబుల్ చేసింది. దీంతో హాజరు శాతం తగ్గే అవకాశాలున్నట్లు కొంతమంది అధికారులు భావిస్తున్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్లను 15 రోజుల క్రితం నుంచే ప్రారంభించారు.



మేలు అత్యల్పం

విశాఖలో గతంలో రెండు సార్లు, మరలా ఈ నెల 24 నుంచి జరుగుతున్న సిఐఐ భాగస్వామ్య సదస్సులో నగరానికి జరిగిన మేలు అత్యల్పమనే చెప్పాలి. 2016లో 20 ప్రాజెక్టులు, 2017లో 20 ప్రాజెక్టుల్లో 35 సంస్థలకు స్థలాన్ని చూపించక పోవడంతో ఆ పరిశ్రమలేవీ క్షేత్రస్థాయిలో రాలేదు. 2016కు చెందిన మూడు మాత్రమే ఉత్పత్తిని ప్రారంభించాయి. శ్రావణ్ షిప్పింగ్ కంపెనీ, అరబిందో, లూరస్ ల్యాబ్స్ వీటిలో ఉన్నాయి. మరో 3 సంస్థలు నాట్కో, సిప్రా, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ విస్తరణ దిశగా యంత్ర సామగ్రిని ఏర్పాటు చేసుకుంటున్నాయి. దివీస్ లేబరేటరీస్ (భీమిలి చిప్పాడ వద్ద) రూ.500కోట్లతో 109 ఎకరాల్లో నిర్మాణం ప్రారంభించగా, అచ్యుతాపురంలో ఐటిసిఎల్ రూ.480 కోట్లతో ఎపిఐఐసి ఇచ్చిన 40 ఎకరాల్లో పనులు తాజాగా ప్రారంభించింది.

ప్రతిపాదనల్లోనే 2017 ఎంఓయూలు...

2017 ఎంఓయూల్లో భాగమైన ఫుడ్ పార్క్ (సబ్బవరం మండలం పైడివాడ- ఎరుకునాయుడ పాలెం)లో రూ.500కోట్లతో 200 ఎకరాల్లో ప్రారంభించాల్సి ఉన్నా ప్రభుత్వం స్థలం మంజూరు చేయడంలో జాప్యం చేస్తోంది. స్టోన్ పార్క్ కూడా గాలి బీమవరంలో రూ.500 కోట్లతో 160 ఎకరాల్లోనూ, ఫుడ్ పార్క్ (అనకాపల్లి)లో రూ.400 కోట్లతో 80 ఎకరాల్లోనూ ఏర్పాటు చేసేందుకు ప్రతినిధులు ముందుకొచ్చినా ఈ స్థలాలన్నీ ఇంకా ప్రతిపాదన దశలోనే ఉన్నాయి.

సంక్షిప్తం

రాజమహేంద్రవరంలో అప్‌కాస్ట్ ఉప ప్రాంతీయ కేంద్రానికి నేడు మంత్రి సిద్ధా శంకుస్థాపన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజమహేంద్రవరంలో ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి (అప్‌కాస్ట్) ఉప ప్రాంతీయ కార్యాలయాన్ని నిర్మించనున్నారు. పర్యావరణ, అటవీశాఖ మంత్రి సిద్ధా రాఘవరావు ఈ ప్రాజెక్టుకు ఆదివారం శంకుస్థాపన చేయనున్నారు. ఐదెకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ సైన్స్ సెంటర్‌కు రూ 15.2 కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారు. అందులో కేంద్ర భాగస్వామ్యం రూ 6.5 కోట్లు కాగా మిగిలిన మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. ఈ సైన్స్ సెంటర్‌లో ఫన్ సైన్స్ సిటీ, ఖగోళ , మానవ మిషనరీ, బయోటెక్నాలజీ గ్యాలరీలు ఏర్పాటు చేసేలా ప్రతిపాదించారు. వాటితోపాటు 8 ఎమ్ డయా డోమ్ ప్లానిటోరియం, త్రీ ఇ థియేటర్ వంటి కేంద్రాల్ని ఏర్పాటు చేయనున్నారు.

సిఎం కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయనకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు.

ఉప రాష్ట్రపతి, గవర్నర్, చంద్రబాబు..

ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, గవర్నర్లు ఇఎస్ఎల్ నరసింహన్, విద్యాసాగరరావు, సత్యపాల్ మాలిక్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఛత్తీస్‌గఢ్ సిఎం రమణ్‌సింగ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సిఎల్‌పి నేత జానారెడ్డి, ఎంపి జ్యోతిరాధిత్య సింధియా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కెసిఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

గిట్టుబాటు ధర కోసం పోరాటం

ప్రకాశం జిల్లా యాత్రలో వైఎస్ జగన్

ప్రజాశక్తి-వలేటివారిపాలెం (ప్రకాశం)


ప్రకాశం జిల్లా వలేటివారి పాలెంలో పొగాకు కూలీలతో మాట్లాడుతున్న జగన్

పంటలకు గిట్టుబాటు ధర లభించేలా పోరాడదామని వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్ రైతులకు పిలుపునిచ్చారు. జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర వలేటివారిపాలెం మండలంలోని బంగారక్కపాలెం గ్రామం నుంచి శనివారం ప్రారంభమైంది. బంగారక్కపాలెం, గాంధీనగర్, వలేటివారిపాలెం, పోలినేనిపాలెం, కూనిపాలెం, పోకూరు వరకు సాగింది. శనివారం ఉదయం పొగాకు రైతులు జగన్‌ను కలిసి తమ బాధలు చెప్పారు. కిలో పొగాకు ఉత్పత్తి వ్యయం రూ.176 అవుతోందని, కౌలు ఖర్చులు అదనంగా అవుతున్నాయని వివరించారు. కనీస గిట్టుబాటు ధర రూ.210 ఉండేలా చూడాలని రైతులు కోరారు. మరో ఏడాదిలో మనందరి ప్రభుత్వం వస్తుందని, అన్ని పంటలకూ గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని జననేత హామీ ఇచ్చారు. నవరత్నాలు పథకం ద్వారా పేద ప్రజలందరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. పాదయాత్ర ఆ సాంతం మహిళలను మాత్రమే పాదయాత్రలోకి అనుమతించారు. శనివారంతో పాదయాత్ర 90వ రోజుకు చేరుకుంది. 14.7 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది. యాత్రలో ఎంపిలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తూమాటి మాధవరావు నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై జగన్ వైఖరి తెలపాలి : ఎమ్మార్పీఎస్

ఎస్సీ వర్గీకరణకు హామీ ఇవ్వాలని కోరుతూ పోకూరులో ఆందోళన చేశారు. దీనికి అనుకూలంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించారు. జగన్ సమీపించేలోనే వారిని అక్కడి నుంచి పంపించేశారు. ఆందోళనపై జగన్ ఎటువంటి ప్రకటనా చేయకుండా యాత్రను కొనసాగించారు.

రుయా ఆసుపత్రికి బ్యాటరీ వెహికల్ విరాళం

ప్రజాశక్తి తిరుపతి:

పేదలకు ఉపయోగపడే విధంగా, రుయాలో మెరుగైన చికిత్స అందించేందుకు రుయా అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పి.ఎస్.ప్రద్యుమ్న అన్నారు. శనివారం మధ్యాహ్నం రుయా ఆసుపత్రిలో బ్యాటరీ ఆపరేటేడ్ వెహికల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో బ్యాటరీ వెహికల్ వినియోగం రుయాలోనే ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కమ్మపల్లి ఆసుపత్రి కమిటీ అధ్యక్షులు చిన బాబు డిసిసిబి బ్యాంకు నిధులతో డిసిసిబి అధ్యక్షులు అమాస రాజశేఖరరెడ్డి బ్యాటరీ ఆపరేటేడ్ వెహికల్‌ను అందించరన్నారు.



కర్నూలు జిల్లాలో శనివారం జరిగిన రాయలసీమ జిల్లాల బార్ అసోషియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగలక్ష్మిదేవి.

'అనంత'లో చంద్రబాబును అడ్డుకుంటాం

మార్చి 6న చలో అమరావతి - హైకోర్టు వచ్చే దాక ఆందోళన

రాయలసీమ న్యాయవాదుల జెఎసి తీర్మానం

ప్రజాశక్తి - కర్నూలు లీగల్/కడప

శ్రీబాగ్ ఒప్పందంలో భాగంగా రాయలసీమకు హైకోర్టును ఇవ్వకపోతే ఈ నెల 22న అనంతపురం జిల్లా పెనుగొండకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అడ్డుకుంటామని రాయలసీమ జిల్లాల న్యాయవాదుల జెఎసి హెచ్చరించింది. శనివారం కర్నూలులో రాయలసీమ జిల్లాల బార్ అసోషియేషన్, సీనియర్ న్యాయవాదుల సమావేశం జరిగింది. రాయలసీమకు హైకోర్టు ఇచ్చేదాకా ఆందోళనలు ఆపేది లేదని, మార్చి 9 దాకా ఆందోళన చేయాలని, మార్చి 6న అసెంబ్లీని ముట్టడించేందుకు చలో అమరావతిని కార్యక్రమం చేపట్టాలని తీర్మానించింది. కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగలక్ష్మిదేవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి అనంతపురం జిల్లా బార్ అధ్యక్షులు మధుసుదన్‌రెడ్డి, కడప మస్తాన్‌వలి, చిత్తూరు సీనియర్ న్యాయవాదులు హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును న్యాయవాదులు ఎండగట్టారు. రాయలసీమ జిల్లాలకు రాజధానిని ఇస్తే కోస్తాకు హైకోర్టును ఇవ్వాలని, కోస్తాకు రాజధానిని ఇస్తే రాయలసీమకు హైకోర్టును ఇవ్వాలని పెద్దమనుషుల ఒప్పందంలో ఉందన్నారు. పెద్దమనుషుల ఒప్పందాన్ని ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో బార్‌కౌన్సిల్ సభ్యులు పి.రఘువీరా, కొండారెడ్డి, సీనియర్ న్యాయవాది వై.జయరాజ్ , మహిళా న్యాయవాది పి నిర్మల, అనంతపురం నుంచి హరినాథరెడ్డి, గురుప్రసాద్, ఉమాపతి, కడప నుంచి ప్రమోద్ కుమార్‌రెడ్డి, జయరామిరెడ్డి, జిసి రంగన్న, ఎస్ బషీర్ పాల్గొన్నారు.

కూత పెట్టని విశాఖ మెట్రో రైలు



రెండేళ్లయినా ప్రాజెక్టుకు అనుమతి ఏదీ?

రూ.13 వేల కోట్లు అప్పు తెచ్చి నిర్మిస్తే ప్రజలపైనే అదనపు భారాలు

ప్రజాశక్తి- విశాఖపట్నం ప్రతినిధి

2016లో రూ. కోటి.. 2017లో రూ. లక్ష.. 2018లో జీరో.. ఈ లెక్కలు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు కేంద్రం తన బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు. నాలుగేళ్లుగా విభజన హామీలపై కేంద్రం అనుసరిస్తున్న తీరు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను చూసిన వారికి మెట్రోపై భ్రమలు తొలగిపోయాయి. విజయవాడ మెట్రోకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది. ఫీజిబిలిటీ లేదని ఈ ఏడాది బడ్జెట్‌లో నిధులు చూపలేదు. విశాఖ మెట్రోకు ఫీజిబిలిటీ ఉన్నా ఇప్పటివరకు అనుమతించలేదు. దీంతో ఇది కూడా 'ప్రత్యేక హోదా', 'రైల్వే జోన్' జాబితాలోకి చేరిపోయిందన్న ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో అతి పెద్దదైన విశాఖకు విభజన హామీల్లో భాగంగా మెట్రో ప్రాజెక్టు డిపిఆర్ బాధ్యతను 2014లోనే డిఎంఆర్‌సి చైర్మన్ శ్రీధరన్‌కు అప్పగించారు. ఆయన పలుమార్లు విశాఖ వచ్చి డిపిఆర్‌పై అధ్యయనం చేశారు. 2015లో మెట్రోకు సంబంధించి డిపిఆర్‌ను తయారు చేసిన డిఎంఆర్‌సి.. రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించింది. దానికి ఆమోదం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం అదే ఏడాది నవంబరులోనే కేంద్రానికి పంపించింది. విశాఖ మెట్రో డిపిఆర్ ను పిపిపిలో తయారు చేయడం, కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చిన మెట్రో పాలసీ కూడా పిపిపికి అనుకూలంగా ఉండటంతో విశాఖ మెట్రోకు ఢోకా ఉండదనుకున్నారు. అంతే కాకుండా పాలసీలో ప్రకటించిన విధంగా కేం ద్రం ఇవ్వాల్సిన 20 శాతం నిధులను దశల వారీగా విడుదల చేస్తుందను కున్నారు. అయినా ఇప్పటికీ దానిపై కేంద్రం తన నిర్ణయాన్ని ప్రకటించలేదు. ఇందుకు సంబంధించి డిఎంఆర్‌సికి సహాయకు నిగా ఉండేందుకు కేటాయిం చిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవిని ఇటీవల వుడాకు బదిలీ చేశారు. దీంతో మెట్రో ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకున్నాయి.

రూ.13వేల కోట్లు అంచనా

మూడు కారిడార్లు.. 42 కిలోమీటర్ల పొడవునా మెట్రో రైలు నిర్మాణానికి రూ.13 వేల కోట్లు అవసరమని డిపిఆర్‌లో పేర్కొన్నారు. కొత్త పాలసీ ప్రకారం కేంద్రం 20 శాతం నిధులు మాత్రమే ఇచ్చే అవకాశం ఉంది. మిగిలినవి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాతో పాటు రుణం ద్వారా సమకూర్చాలి. అంటే దాదాపుగా రూ.పది వేల కోట్లకు పైగా రాష్ట్రమే సమకూర్చుకోవాలి. ఆచరణలో ఇది సాధ్యమయ్యేది కాదు.

డిపిఆర్‌లో ఉన్నదేంటి?

మెట్రో ప్రాజెక్టు అంచనాలో 50 శాతం కేంద్రం భరించాలి. మిగిలిన నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులు, జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ ఏజెన్సీ(జైకా) ద్వారా సమకూర్చుకోవాలనుకున్నారు. 2016 లోనే ఈ ప్రాజెక్టును ప్రారంభించి 2018 చివరి నాటికి తొలి దశలో 35 కిలోమీటర్ల కారిడార్‌ను నిర్మించాలనుకున్నారు. కేంద్రం కొత్త పాలసీతో మెట్రోకు నిధులు ఇచ్చేది లేదని తేల్చేసింది. దీంతో ఎక్కడి వేసిన గొంగలి అక్కడే అన్న చందాన తయారైంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రాన్ని డిమాండ్ చేసే పరిస్థితి కనిపించకపోవడంతో మెట్రో ఇప్పట్లో ముందుకు కదిలే అవకాశాల్లేవన్న అభిప్రాయం నెలకొంది.



మెట్రో రైలు ప్రాజెక్టు రానున్న రహదారి ఇదే..

బరువెక్కిన ఎరువు



ఎరువులను చల్లుతున్న రైతు

డిఎపి, కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంపు

సిక్కోలు రైతాంగంపై రూ.20.24 కోట్ల భారం

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ఎరువుల ధరలు పెరగడంతో అన్నదాతపై భారం పడింది. కేంద్ర ప్రభుత్వ అనుమతితో డిఎపి బస్తాపై రూ.134, కాంప్లెక్స్ ఎరువులపై బస్తాకు గరిష్టంగా రూ118కి ఎరువుల కంపెనీలు పెంచాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి సరుకుల ధరలు పెరిగినందున ధరల పెంపునకు అవకాశమివ్వాలంటూ పలు కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాయి. ఇందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. పెరిగిన ఎరువుల ధరలపై సంబంధిత కంపెనీలు సమాచారమిచ్చాయని, పాత నిల్వలను పాత ధరలకే అమ్మాలని, నిబంధనలను అతిక్రమిస్తే సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు జి.రామారావు ఒక ప్రకటనలో వెల్లడించారు. 2017 ఖరీఫ్‌లో వరికి క్వింటాలుకు రూ.80 మాత్రమే ప్రభుత్వం పెంచింది. ఎరువుల ధరల దగ్గరకొచ్చేసరికి అధికంగా పెంచి రైతాంగం నడ్డివిరిచింది. వంద కేజీల బస్తా ఒక్కంటికీ డిఎపిపై రూ.268, కాంప్లెక్స్ ఎరువులపై రూ.236 పెంచింది. అంటే వరికి పెంచిన మద్దతు ధర కంటే ఎరువుల ధరలు మూడు రెట్లు పెరిగాయి. శ్రీకాకుళం జిల్లాలో అన్ని పంటల సాగు సాధారణ విస్తీర్ణం 5,95,975 ఎకరాలు. అందులో వరి 5,09,237.5 ఎకరాల్లో సాగవుతోంది. వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం వరి, ఇతర వాణిజ్య పంటలకు ఏడాదిలో 1,95,221 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులు వినియోగిస్తున్నారు. వీటిలో డిఎపి ఎరువులను 21,896 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులను 60,904 మెట్రిక్ టన్నులు వినియోగిస్తున్నట్లు అధికారుల రికార్డులు తెలియజేస్తున్నాయి. డిఎపి బస్తాకు (50 కిలోలు) రూ.134 పెరగడంతో టన్ను ధర రూ.2,680కు చేరుకుంది. ఈ లెక్కన 21,896 టన్నులకు రూ.5.87 కోట్ల భారం రైతులపై పడనుంది. కాంప్లెక్స్ ఎరువుల ధర బస్తాకు (50 కిలోలు) రూ.118 పెరిగింది. దీనిప్రకారం టన్ను ధర రూ.2,360 కానుంది. ఈ లెక్కన 60,904 వేల టన్నులపై రూ.14.37 కోట్ల భారం పడనుంది. డిఎపి, కాంప్లెక్స్ ఎరువుల ధరల పెంపుతో రూ.20.24 కోట్ల భారం పడనుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అమరావతిలోనూ ప్రముఖ హీరోల సినిమా చిత్రీకరణ

రాష్ట్ర చలనచిత్ర, టివి, నాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ అంబికా కృష్ణ

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు)

గుంటూరు జిల్లా తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న నంది నాటకోత్సవాలు కొనసాగుతున్నాయి. ప్రదర్శనల్లో భాగంగా శనివారం కనకదుర్గ మహత్యం, ఆంధ్ర మహావిష్ణు, మోహినీ భస్మాసుర పౌరాణిక పద్య నాటకాలను ప్రదర్శించారు. ఇదిలా ఉండగా ప్రదర్శనలను రాష్ట్ర చలనచిత్ర, టివి, నాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ అంబికా కృష్ణ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటకం నుంచే సకల కళలు టివి, సినిమాలు పుట్టుకొచ్చాయని చెప్పారు. ప్రముఖ హీరోల సినిమా చిత్రీకరణలో ఒక షెడ్యూలును అమరావతిలో నిర్మించేలా ఆరుగురు అగ్ర హీరోలు సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. వైజాగ్‌లో స్టూడియో నిర్మాణం కోసం సహకరించాలని ప్రముఖ హీరో ప్రభుత్వానికి దరఖాస్తు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎవిఎం ప్రొడక్షన్స్ వారు ఫిలిం స్టూడియో నిర్మాణానికి స్థలాన్ని కోరారని, తడ వద్ద 25 ఎకరాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే నంది అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

బెజవాడ కేంద్రంగా నకిలీ సర్టిఫికెట్ల రాకెట్

ఆర్‌టిసి ఎండి ఓఎస్‌డి సంతకం ఫోర్జరీ

కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ ప్రతినిధి

మొన్న ఫ్యామిలీ పెన్షన్ కుంభకోణం... నిన్న మగధ విశ్వవిద్యాలయం పేరుతో నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి అధ్యాపకులుగా చలామణి అవుతున్న వారి గుట్టురట్టు... తాజాగా ఆర్‌టిసి ఎండి ఎం.మాలకొండయ్య వద్ద ఓఎస్‌డిగా పని చేస్తున్న నాగేశ్వరరావు సంతకం ఫోర్జరీ... తదితర సంఘటనలతో నకిలీ సర్టిఫికెట్ల రాకెట్‌కు కేంద్రంగా బెజవాడ వెలుగులోకి వచ్చింది. రాజధాని ప్రాంతంలో ఇలా ఒక్కొక్కటిగా వెలుగు చూస్తుండటంతో ఉద్యోగ వర్గాల్లో తెలియని అభద్రతా భావం నెలకొంది. ఎవరు నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారనే విషయం సామాన్యుల్లో సైతం చర్చకు తెరలేపింది. వివరాల్లోకి వెళితే..

ఆర్‌టిసిలో జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు కడప జిల్లాకు చెందిన షేక్ చాన్‌బాషా పేరుతో ఆర్‌టిసి ఎండి మాలకొండయ్య వద్ద ఓఎస్‌డిగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావు సంతకంతో ఓ ఫైలు సంబంధిత అధికారుల వద్దకు చేరింది. ఉద్యోగ నియామకాలు చేపట్టే అధికారం ఓఎస్‌డికి ఉండదనే విషయాన్ని గుర్తించిన అధికారులు నాగేశ్వరరావుకు సమాచారం అందించారు. అప్రమత్తమైన నాగేశ్వరరావు విజయవాడ కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని శనివారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ప్రారంభించారని ఎసిపి శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల నగరంలోని ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలలో ఇద్దరు అధ్యాపకులు మగధ విశ్వవిద్యాలయంలో నకిలీ పిహెచ్‌డి పట్టాలను సృష్టించి ఎపిపిఎస్‌సిని బురిడీ కొట్టించి సుమారు రూ.70 లక్షల మేర ప్రభుత్వం నుంచి జీతాల రూపేణా డ్రా చేసుకున్నారని విజిలెన్స్ అధికారులు గుర్తించారు. నివేదికను విజిలెన్స్ డిజికి ఇవ్వడానికి సిద్ధం చేసినట్లు సమాచారం. ఇద్దరు అధ్యాపకుల్లో ఒకరు నగరంలోని ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలలో పనిచేస్తుండగా.. మరొకరు మొవ్వలోని కళాశాలలో పనిచేస్తున్నారు. వీరిద్దరు ఇప్పటి వరకు ఒక్కొక్కరు రూ.35 లక్షల చొప్పున రూ.70 లక్షలు డ్రా చేసినట్లు నిర్ధారణ అయింది. అంతేకాకుండా కృష్ణా జిల్లాలో ఉపాధ్యాయులుగా పనిచేయకుండానే పనిచేస్తూ పదవీ విరమణ పొందినట్లు నెలవారీగా ప్రభుత్వ పింఛన్ పొందుతున్న వారు సుమారు 20 మందికిపైగా ఉన్నట్లు విజిలెన్స్ దర్యాప్తు అధికారులు గుర్తించారు. రాష్ట్ర రాజధానిలో నకిలీ సర్టిఫికెట్లు, ఫోర్జరీ సంతకాలతో ఉద్యోగాలు వెలగబెడుతున్న వారు ఉంటే మిగిలిన జిల్లాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ఇట్టే అర్ధమవుతోంది.

19న విద్యుత్ కార్మికుల చలో విజయవాడ

పలుచోట్ల సమ్మె సన్నాహక సమావేశాలు, నోటీసుల అందజేత

ప్రజాశక్తి-యంత్రాంగం

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 19న నిర్వహించే చలో విజయవాడను విజయవంతం చేయాలని పలుచోట్ల సమ్మె సన్నాహక సదస్సులు, ధర్నాలు, నోటీసుల అందజేత కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. శ్రీకాకుళంలోని విజయానంద్ భవన్‌లో విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక జిల్లా చైర్మన్ నర్తు గణపతి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గోవిందరావు మాట్లాడారు. సమ్మె సందర్భంగా జిల్లాలోని అన్ని విద్యుత్ ఉప కేంద్రాల వద్ద సమ్మె శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీని నేటికీ నెరవేర్చలేదన్నారు. తెలంగాణ మాదిరిగా కార్మికులను విద్యుత్ సంస్థలో విలీనం చేసి, నేరుగా సంస్థ ద్వారా వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. విధి నిర్వహణలో మృతి చెందే కార్మికుల కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.



విశాఖలోని ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

విశాఖలో కార్మికుల ధర్నా

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు విశాఖలోని ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక అధ్యక్షులు, సిఐటియు నగర అధ్యక్షులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలన్నింటినీ ఈ నెల 19వ తేదీలోగా పరిష్కరించకపోతే 20 నుంచి నిరవధిక సమ్మెకు జెఎసి పిలుపునిచ్చిందని తెలిపారు.

నెల్లూరులో సమ్మె నోటీసు అందజేత

విద్యుత్ కాంట్రాకు కార్మికులు ఈ నెల 19న చేపట్టిన చలో విజయవాడ సమ్మెకు సంబంధించిన నోటీసును నెల్లూరు విద్యుత్ ఎస్ఇకి అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ.. 19న ఉదయం 10 గంటలకు విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి అలంకార్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన, అనంతరం ధర్నాచౌక్‌లో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. సభానంతరం భారీ ప్రదర్శనగా విద్యుత్ సౌధ వరకు వెళతారని తెలిపారు. సభకు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, విద్యుత్ సంస్థలోని పర్మినెంట్ ఉద్యోగ సంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు. 20న ఉదయం 6కు రాష్ట్రంలోని కాంట్రాక్టు కార్మికులు సమ్మెలో పాల్గొంటారని తెలిపారు.

ప్రత్యేకం

గిరిజన తండాల్లో మృత్యుఘంటికలు

- అంపశయ్యపై గిరిపుత్రులు
- పీల్చి పిప్పి చేస్తున్న కిడ్నీ వ్యాధులు
- ఆపన్నహస్తం కోసం ఎదురు చూపులు
- వ్యాధి నిర్ధారణపై అలసత్వం
- ఉపశమన చర్యలు శూన్యం

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి, ఎ.కొండూరు

కృష్ణాజిల్లా తిరువూరు నియోజకవర్గంలోని గిరిజన తండాల్లో మృత్యుఘంటికలు మోగుతున్నాయి. గిరిపుత్రులను కిడ్నీ వ్యాధులు కబలించి వేస్తున్నాయి. ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెం పంచాయతీ దీప్లానగర్, మాన్‌సింగ్ తండా, రామచంద్రాపురం పంచాయతీలోని లక్ష్మీపురం (బిసి), పాతకొండూరు తండా, గోపాలపురం తండా, మాత్రీయతండా, కుమ్మరికుంట, రొయ్యపూడి తండా, చీమలపాడు పంచాయతీ గొల్లమందల, గంపలగూడెం మండలం నారకంపాడు, వినగడపతండాలను కిడ్నీ వ్యాధులు చుట్టుముట్టాయి. వంశపారంపర్యంగా వ్యాధులు ప్రబలుతుండవచ్చునని తొలుత వైద్య సిబ్బంది భావించినా వందల సంఖ్యలో రోగులు బయటకు వస్తుండటంతో వ్యాధికారక పరిస్థితులు అర్ధంకాక తలలు పట్టుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా విజయవాడలోని ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వారానికి రెండుసార్లు ఉచితంగా డయాలసిస్ చేయించుకుంటున్నా వెళ్లిరావటానికి బస్సు ఛార్జీలు, మందుల ఖర్చుల నిమిత్తం నెలకు రూ.వేలు వెచ్చించలేక మృత్యువు ఒడిలోకి చేరుకుంటున్నారు. ఇటీవల జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన వైద్య శిబిరాల్లో 50 మందికి రక్త పరీక్ష నిర్వహించగా 25 మందికి కిడ్నీలు దెబ్బతిన్నట్లు నిర్ధారణవ్వటం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది.

మా బతుకులిలా తెల్లారిపోవాల్సిందేనా!

ఇప్పటికి 14 సార్లు డయాలసిస్ చేయించుకున్నా. ఓపిక చేసుకుని కూలి పనికెళు న్నా. డబ్బులు ఉన్నప్పుడే మందులు. ఎవరైనా దాతలు వస్తారేమోనన్న ఎదురు చూపులు మాత్రమే మిగులుతున్నాయి. మా గ్రామంలో 15 మంది కిడ్నీ వ్యాధి గ్రస్థులున్నారు.

- లకావతి గాంధీ, బాధితుడు, వినగడప తండా

చావు కోసం ఎదురు చూపులు

భర్త, కొడుకు లేరు. ప్రభుతం ఇచ్చే పింఛను తప్ప చేతిలో చిల్లిగవ్వ లేని ధీనురాలిని. వీటితో కడుపే నింపుకోనా. కిడ్నీ జబ్బుకు మందులే వేసుకోనా..! చావు కోసం మొండిగా ఎదురు చూస్తున్నా. ప్రభుత్వం ఉపశమనం కల్గిస్తుందన్న నమ్మకం లేదు. ఎందుకంటే నాలుగేళ్ల నుంచి కిడ్నీ జబ్బులతో తండాలన్నీ వణికిపోతున్నా నాయకులు, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.

- భూక్యా లక్ష్మీ, బాధితురాలు, దీప్లానగర్

కారణాలు తెలియటం లేదు

తండాల్లో మేనరిక వివాహాలు ఎక్కువగా జరుగుతుంటాయి. ఇక్కడ పుట్టే పిల్లల్లో మానసిక, శారీరక వికలాంగులు ఎక్కువ. కిడ్నీ వ్యాధులు ప్రబలటానికి ఇదే కారణమై ఉండొచ్చునని తొలుత భావించినా అది వాస్తవం కాదని తర్వాత అర్ధమైంది. అయితే మండలంలో 50 వేల మంది జనాభా ఉన్నారు. రెండు పిహెచ్‌సిలు ఉన్నాయి. నలుగురు మెడికల్ ఇన్‌చార్జిలు ఉండాల్సి ఉండగా నేను ఒక్క దానినే పనిచేస్తున్నాను. సమయం చాలకపోవటంతో తరచూ తండాల్లోకి వెళ్లలేకపోతున్నాను. అవగాహన సదస్సులు తరచూ నిర్వహించటం ద్వారా వ్యాధి ఉధృతిని కొంత తగ్గించొచ్చు. అయితే ప్రభుత్వ స్థాయిలో దీనిపై నిర్ణయం తీసుకోవాలి.

- డాక్టర్ ఎం. అనూష, ఎ కొండూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం



వృద్ధులకు చీరలు అందిస్తున్న ఖాదర్, తదితరులు

తెనాలిలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - తెనాలి (గుంటూరు జిల్లా)

తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు గుంటూరు జిల్లా తెనాలిలో కెసిఆర్ అభిమాని ఖాదర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కెసిఆర్ 64 జన్మదినం సందర్భంగా కెసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్ తెరిస్సా ఆశ్రమంలోని వృద్ధులకు చీరలు పంపిణీ చేయడంతోపాటు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఖాదర్ మాట్లాడుతూ.. కెసిఆర్ ఉద్యమ స్ఫూర్తితో ఆయన అభిమానిగా మారినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కెసిఆర్ పాత్రను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, సుభాని, సునీల్, షేక్ ఆమ్లే, రఫీ, మాణిక్యరావు, శివ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు చర్చనీయాంశంగా మారాయి.

అసంపూర్తిగా చర్చలు

గ్రామస్తుల అభిప్రాయాలు తెలుసుకోకుండానే ముగింపు

ప్రజాశక్తి - అమలాపురం (తూర్పుగోదావరి)

తమ అభిప్రాయాలు తెలుసుకోకుండానే చర్చలు ముగించడంపై అల్లవరం మండలం ఓడలరేవు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓఎన్‌జిసి అధికారులు తమ గ్రామాభివృద్ధికి చర్యలు తీసుకోవాలంటూ 60 రోజులుగా దీక్షలు చేస్తున్న ఓడలరేవు గ్రామస్తులతో ఓఎన్‌జిసి అధికారులు అమలాపురం ఆర్‌డిఒ కార్యాలయంలో శనివారం చర్చలు జరిపారు. వీటికి మంత్రితో పాటు అమలాపురం ఎంపి పందుల రవీంద్రబాబు, ఎమ్మెల్యే ఆనందరావు, డిఎస్‌పి ప్రసన్నకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, ఎంపి రవీంద్రబాబు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఓఎన్‌జిసి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 24 గంటలూ నీటి సదుపాయం, స్థానికులకు పూర్తిస్థాయిలో ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ రుణంతో పాటు ఓఎన్‌జిసి ద్వారా రూ.లక్ష ఇచ్చేలా చర్యలు చేపడతామని చెప్పారు. ప్రొడక్షన్ వాల్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. మల్టీపర్పస్ హెల్త్ సెంటర్, అంబులెన్స్ సర్వీసు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 65 ఏళ్లుదాటిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ద్వారా పింఛను మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్తులు మాట్లాడే అవకాశం ఇవ్వకుండానే చర్చలు ముగించారు. గ్రామస్తులు సిపిఎం ఆధ్వర్యాన స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఎంపి రవీంద్రను కలిశారు. తాము మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా చర్చలు ముగించారని, స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు, నాయకులు పి.వసంతకుమార్ మాట్లాడుతూ గ్రామస్తులతో పూర్తిస్థాయిలో చర్చలు జరపాలని, డిమాండ్లను నెరవేర్చే వరకు ఆందోళన ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

చర్చల సమయంలో గ్రామస్తుల ధర్నా

ఓఎన్‌జిసి అధికారులతో చర్చలు జరుగుతున్న సమయంలో బయట ఉన్న ఓడలరేవుకు చెందిన కొందరు గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఫ్లెక్సీలతో పెద్దఎత్తున నినదించారు. చర్చలకు పూర్తిస్థాయిలో ఓడలరేవు గ్రామస్తులను లోపలికి అనుమతించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సంపాదకీయం


మాతృభాష

మాతృమూర్తి, మాతృభూమి, మాతృభాష- వీటిపై ప్రతి మనిషికీ వుంటుంది అవ్యాజమైన ప్రేమ. మాతృభాష సంస్కృతికి ప్రతిరూపం. జీవన సౌందర్యం. 'నిజమైన భావ ప్రేరేపణ, ప్రగతి, మాతృభాష వల్లనే వస్తుందని, స్వభాషలో విద్య ఉంటే, స్వరాజ్యం ఎప్పుడో వచ్చేదని' గాంధీజీ 1938లోనే చెప్పారు. మాతృభాషలో విద్యను బోధిస్తే మానసిక వికాసానికి, సంపూర్ణ మూర్తిమత్వానికి దోహదం చేస్తుంది. 'పరభాషలో విద్య నేర్చుకోవడం మెట్లులేని మేడ' లాంటిదంటాడు ఠాగూర్. 'తల్లిపాల వంటిది మాతృభాష- పోతపాల వంటిది పరభాష' అంటారు కొమర్రాజు వారు. ఇక మన మాతృబాష విషయానికొస్తే 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని కీర్తించాడు శ్రీకృష్ణదేవరాయలు. ఇతర బాషలలో లేని స్పష్టత, అవగాహనా సౌలభ్యం తెలుగు బాషకు ప్రత్యేక లక్షణాలుగా భాషిస్తాయి. 'చక్కెర పొంగలి తీపిరుచులు/ చక్కిలాల కరకరలు/ కోయిలమ్మ కుహుకుహులు/ మైనాపక్షి మధుర పలుకులు/ తన మనసు నిండా పొదుపుకున్న/ పచ్చిపాల మీగడంటి అచ్చమైన భాష/ అదే అదే మన మాతృభాష..' అంటారో కవి. తెలుగుభాష అజంత భాష కావటం వల్ల ప్రతి పదాన్నీ స్పష్టంగా పలికే వీలవుతోంది. అజంతమవడంలో ఈ భాషకు స్పష్టతే కాకుండా శ్రావ్యత కూడా సమకూరింది. దేశంలో ప్రస్తుతమున్న ప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటి. ప్రపంచంలో మొత్తం 6,600 భాషలుంటే అందులో ఎక్కువగా మాట్లాడే భాషల జాబితాలో తెలుగు 15వ స్థానంలో వుంది.

ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 21ని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నారు. బహుభాషాతనాన్ని, భాష సాంస్కృతిక భిన్నత్వాన్ని గుర్తించేందుకు, అవగాహన పొందేందుకు ఈ రోజును జరుపుతున్నారు. యునెస్కో 1999 నవంబర్ 17న తొలిసారి ఈ రోజును అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల స్వంత భాషలు సమాధి అయిపోతున్నాయని భాషాధ్యయనాలు ఘోషిస్తున్నాయి. మన దేశంలో మాత్రం మేధావులనుకునే వారికి సైతం ఈ సమస్య తీవ్రత తెలియకపోవడం విచారకరం. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ, దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ 13 కోట్ల మంది మాట్లాడే తెలుగు భాష ఎలా మాయమై పోతుందని వారు నొసలు చిట్లిస్తున్నారు. గిరిజన భాషలతో పాటు అనేక ఆఫ్రికన్ భాషలు అంతరించిపోవడంలోని ఆంతర్యాన్ని అర్థం చేసుకోరు. మనా రాష్ట్రాన్ని పాలిస్తున్న పార్టీ పేరులో తెలుగు ఉన్నా పాలకుల ప్రాధామ్యాల్లో తెలుగు చాలా కిందన ఉంది. పిల్లలకు కనీసం ప్రాధమిక స్థాయివరకైనా మాతృభాషలోనే విద్యాబోధన ఉండాలని అనేక శాస్త్ర పరిశోధనలు ఉద్ఘోషిస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు. ప్రయివేటు పాఠశాలలు తెలుగు మాధ్యమానికి ఏనాడో తిలోదకాలిచ్చేశాయి. ప్రభుత్వం కూడా ప్రాథమిక స్థాయినుండి పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని ఎత్తివేసి ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడానికి చేసిన ప్రయత్నాన్ని ఉపాధ్యాయులు, తెలుగు భాషాభిమానులు ఐక్యంగా ఉద్యమించి తిప్పికొట్టారు.

'తెలుగు భాష తీయదనం తెలుగు జాతి గొప్పదనం/ తెలుసుకున్న వాళ్లకి తెలుగే ఒక మూలధనం/ తల్లి తండ్రి నేర్పినట్టి మాతృభాషరా/ తెలుగు మరచిపోతే వాళ్ళని నువ్వు మరచినట్టురా' అని సినీకవి చంద్రబోసు అన్నట్టుగా ఒక జాతి నాగరికతను, సంస్కృతిని, ప్రజాజీవనాన్ని భాష ప్రతిభింబిస్తుంది. భాష కేవలం భావవ్యక్తీకరణ, భావ ప్రకటన సాధనంగానేకాక, భావాలను సమైక్యపరిచి భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించటానికి దోహదం చేస్తుంది. తెలుగు భాషా వికాసం రేపటి తరాలను నిర్దేశించే విద్యాలయాల్లో జరగాలి గాని శిథిలమై పోతున్న రాజాస్థానాల్లో, దేవ స్థానాల్లో కాదు. అచ్చ తెలుగు అంటే ప్రజల తెలుగు. శ్లోకాలు వల్లెవేయించడం, గీతాపారాయణాలు చేయించడం మాతృభాషాభివృద్ధికి మార్గం కాదు. ఈ రెండు రకాల విపరీతాల నుంచి తెలుగును కాపాడుకోవడం తెలుగుబిడ్డల కర్తవ్యం. అసలు సిసలైన తెలుగు భాష పచ్చి పల్లెటూళ్ళలో, స్వచ్ఛమైన ప్రజల వాడుకలో ఉంది. చదువుకున్న వాళ్లు ఇతర భాషలు నేర్చుకొని మాతృభాషను, సంస్కృతిని విస్మరిస్తున్నారు. భాష అనేది ఒక సాంస్కృతిక హక్కు. ఆ హక్కు ఎంత ఉన్నతమైనదో, విలువైనదో తెలియక అన్యభాషల ప్రవాహంలో కొట్టుకుపోతూ మాతృభాషకు నీళ్లొదులుతున్న వారిని కాళోజీ ఘాటుగానే విమర్శించాడు. తెలుగు అంటే 'బడి పలుకుల భాష కాదు/ పలుకుబళ్ళ భాష' కావాలని నిర్ద్వంద్వంగా చెప్పాడు. అందుకే మాతృభాషను కాపాడుకోవాలి. తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా మేల్కొని తెలుగును బతికించేందుకు పూనుకోవాలి. 'పరిమళాలనెవడాపును,/ పైరగాలినెవడాపును' అని సినారె అన్నట్టుగా తెలుగువాడు పిడికిలి బిగిస్తే.. వారి సంకల్పాన్ని ఎవరాపుతారు.

ఇది విషయం




చీకటిపై కాషాయం
విశ్వాసం పెంచుతోంది...
ఉన్మాదమే ఊపిరిగా
పీఠంపై గెంతుతోంది!

శవాలపై రాజకీయ
చరిత్రలెపుడు రాయలేదు...
మతం మనిషి శ్వాసగా
రాజ్యమెపుడు నిలవలేదు!

- కొల్లూరు వెంకట్

దేశానికి రూ.12 వేల కోట్ల 'వజ్రాల టోపీ'

విశ్లేషణ





తెలకపల్లి రవి

విదేశాలకు తరలిపోయిన రూ. లక్షల కోట్ల నల్ల డబ్బును తీసుకొస్తే దేశంలో ప్రజలందరికీ తలకు రూ. పది వేల చొప్పున వస్తుందని ఒకప్పుడు ఎన్నికల ప్రచారంలో చెప్పారు ప్రస్తుత ప్రధాని మోడీ. పైగా నల్ల డబ్బు ఆట కట్టించడానికంటూ హఠాత్తుగా నోట్ల రద్దు ప్రకటించి సామాన్యులు తమ శ్రమ ఫలితం పొందడానికి కూడా ఎటిఎంల ముందు పడిగాపులు గాచే పరిస్థితి కల్పించారు. ఈ ఊపులోనే బ్యాంకుల మోసాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని కూడా ప్రకటించారు. ఈ ప్రచార పరంపరలో ఏదీ నిజం కాలేదు గాని బ్యాంకులను, ప్రజలను బాహాటంగా కొల్లగొట్టిన ఘరానా బాబులు విమానాలెక్కి వుడాయిస్తుంటే భేషుగ్గా వీడ్కోలు చెప్పి పంపించారు. ప్రభుత్వం వచ్చిన కొన్నాళ్లకే ఐపిఎల్ పెద్ద చేప లలిత్ మోడీ బిజెపి పెద్దల ఆశీస్సులతో హాయిగా చెక్కేశారు. తర్వాత కొంత కాలానికి విలాస విమాన వ్యాపారి విజయ్ మాల్యా బ్యాంకులకు కుచ్చు టోపీ పెట్టి దర్జాగా నిష్క్రమించారు. ఇప్పుడు పంజాబ్ నేషనల్ బ్యాంక్ తదితర సంస్థలను నగదు, షేర్ల పతనం తదితరాలతో దాదాపు రూ. 30 వేల కోట్ల మేర మోసానికి, నష్టానికి గురి చేసిన బడాబడా వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ, ఆయన మామ సకుటుంబ సపరివార సమేతంగా విదేశాలకు వెళ్లిపోవడానికి వీలు కల్పించింది.

గత ప్రభుత్వ హయాంలో ప్రకంపనాలు సృష్టించిన 2జి స్కాములో నిందితులను నిర్దోషులుగా సిబిఐ కోర్టు విడుదల చేసినప్పుడు కూడా మోడీ ప్రభుత్వం పెద్దగా ప్రతివాదన చేసేందుకు సిద్ధపడకపోవడం ఇక్కడ గుర్తు చేసుకోవాలి. అంతకు ముందు బిజెపి ఎన్నికల ప్రచారం 2జి గురించే జరిగినా తర్వాత ఎందుకుని బలంగా వాదించలేదు? విజయ్ మాల్యా దేశం నుంచి పారిపోవడాన్ని ఎలా అనుమతించింది? ఈయనను కర్ణాటక నుంచి కాంగ్రెస్ బిజెపిలు రెండూ బలపర్చిన చరిత్ర దేనికి సంకేతం? దానికన్నా ముందు లలిత్ మోడీ ఏకంగా విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్, రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధర రాజేల వత్తాసుతో పారిపోవడం నిజం. అప్పుడు కూడా ఇలాగే వారి నేరాలు కాంగ్రెస్ హయాంలో జరిగాయని కేంద్రం వాదించింది. అదే నిజమైతే వారిని తాము పట్టుకుని బోనెక్కించి వుండాల్సింది. అలాగాక బలహీనమైన వాదనలతో వారిపై కేసులు వీగిపోవడానికీ, ఒకవేళ కేసులున్నా నిందితులు ఎగిరిపోవ డానికి ఎలా అనుమతించారు? ఇప్పుడు నీరవ్ మోడీ విషయం లోనూ అదే జరగడానికి కారణమేంటి? ఈ లోతుపాతులు దాటేసి బిజెపి కాంగ్రెస్‌లు పరస్పరం తిట్టుకున్నంత మాత్రాన దేశానికి ప్రయోజనం శూన్యం.

జాతీయం చేయబడిన బ్యాంకులలో దేశంలో రెండవ స్థానంలోని పిఎన్‌బి కుంభకోణం ఇప్పటివరకూ చూసిన బ్యాంకింగ్ నేరాలలో పెద్దది. పైగా చాలా అవలీలగా మోసం జరిగిపోయింది. ఇదంతా కొన్నేళ్ల పాటు నిరాఘాటంగా కొనసాగిందంటే ఎవరో కొందరు ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేకుండా సాధ్యం కాదు. 2011 నుంచి 2017 వరకూ అంటే రెండవ యుపిఎ నుంచి ప్రస్తుత నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలన చివరి ఏడాది వరకూ ఈ కుంభకోణం కొనసాగింది.

ఎవరీ నీరవ్ మోడీ?

మెహుల్ చోక్సీకి గీతాంజలి జెమ్స్ అనే నగల కంపెనీ చాలా పెద్దది వుంది. చోక్సీ మేనల్లుడు నీరవ్ మోడీ. బెల్జియంలో ప్రపంచ వజ్రాల వ్యాపార రాజధానిగా చెప్పే అంటెర్ప్ పట్టణంలో పుట్టాడు. 1990లో మామయ్య దగ్గర చేరి తను కూడా వజ్రాల వ్యాపారం ప్రారంభించాడు. కొద్ది కాలంలోనే వీరు రకరకాల పద్ధతుల్లో పైపైకి ఎగబాకుతూ వచ్చారు. ఈ క్రమంలో అనేక ఆరోపణలు కూడా ఎదుర్కొన్నారు. 2000 సంవత్సరం తర్వాత నీరవ్ కూడా భారీ ఎత్తున వజ్రాల వ్యాపారం మొదలెట్టాడు. అనతి కాలంలోనే అతనో బ్రాండ్‌గా మారాడు. 2014 నాటికి ఫోర్బ్స్ మహా సంపన్నుల జాబితాలో చోటు సంపాదించాడు. విదేశాలలో వందలాది బ్రాంచీలు స్థాపించి గొప్పవాళ్లకంతా వజ్రాలు సరఫరా చేశాడు.

నేపథ్యంలో పిఎన్‌బి..

నీరవ్ మోడీ ఇంత వేగంగా ఎదగడం అందరినీ ఆశ్చర్య పరిచినా అనుమానాలు కలిగినా సిబిఐ గాని ఇతర దర్యాప్తు సంస్థలు గాని ఆర్థిక శాఖ గాని ఎలాటి నిశిత పరిశీలన జరిపింది లేదు. ఇన్ని వందల కోట్ల పెట్టుబడులు ఎక్కడ నుంచి వస్తున్నాయంటే కేవలం పిఎన్‌బిని కొల్లగొట్టడం ద్వారానేనని ఇప్పుడు తేలిపోయింది. ఆ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ గోకుల్ నాథ్ షెట్టి నీరవ్‌తో చేతులు కలిపాడు. తమ దగ్గరున్న పెద్ద ఖాతాదారులు విదేశాల నుంచి దిగుమతి ఎగుమతి వ్యాపారం చేయాలన్నా, విదేశాలలోని బ్యాంకు బ్రాంచీల నుంచి రుణాలు తీసుకోవాలన్నా ఒక పూచీకత్తు ఇస్తుంటారు.దీన్నే లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ (ఎల్‌వోయు) అంటారు. స్విఫ్ట్ (సొసైటీ ఆఫ్ వరల్డ్ వైడ్ ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్స్) ద్వారా ఈ ఎల్‌వోయులు ఇస్తారు.ఇవన్నీ సిబిఎస్ అంటే సెంట్రల్ బ్యాంకింగ్ సిస్టం పర్యవేక్షించాలి. వీటిపై సంతకం చేసే అధికారం ఆయా బ్యాంకుల్లో కొందరు పైఅధికారులకే వుంటుంది. పిఎన్‌బిలో అలాటి అధికారం వున్న డిప్యూటీ జనరల్ మేనేజర్ షెట్టి 150 ఎలవోయులు ఇచ్చారు. దీన్ని అడ్డం పెట్టుకుని నీరవ్ హాంకాంగ్‌లో భారీగా బ్యాంకుల నుంచి నిధులు దండుకున్నారు. అలహాబాద్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, స్టేట్‌బ్యాంక్ వంటివి కూడా అందులో వున్నాయి. 2017 చివరి వరకూ ఈ దందా సాగినట్టు సాక్ష్యాధారాలు చెబుతున్నాయి. 2015లోనే దీనిపై ప్రధాని కార్యాలయానికి ఫిర్యాదు అందింది గాని స్పందన లేదు. 2016 జులైలో మరింత బలంగా ఫిర్యాదులొచ్చినా పట్టించుకోలేదు. మామూలుగా ఇలాంటి కీలక స్థానాల్లోని అధికారులను రెండు మూడేళ్లలో బదిలీ చేస్తుంటారు గాని పిఎన్‌బిలో మాత్రం నిందితులే ఏడేళ్లకు పైగా కొనసాగారు. కాబట్టి సమస్యలు రాకుండా ఫిర్యాదులు బయట పడకుండా చూసుకున్నారు. ఎట్టకేలకు సేఠ్ అనే ప్రధాన సూత్రధారి ఇటీవల రిటైరు కాక తప్పలేదు. ఆ స్థానంలో వచ్చిన వారిని 2018 జనవరి 3న కంపెనీ ప్రతినిధులు పాత పద్ధతిలోనే వ్యవహారం నడపాలని చూడటంతో తీగ కదిలింది. అలా అలా మొత్తం 11 వేల కోట్ల మేరకు నీరవ్ మోడీ బ్యాంకులను మోసం చేసిన తర్వాత అనుకోకుండా ఇది బహిర్గతమైంది. నీరవ్ మోడీ, చోక్సీల కంపెనీలే గాక ఔరా జెమ్ కంపెనీ, సీనో ట్రేడర్స్ కంపెనీ, సన్‌షైన్ జెమ్స్, ట్రై కలర్ జెమ్స్, పసిఫిక్ డైమండ్స్ వంటి రకరకాల కంపెనీలకు ఎల్‌వోయుల కింద చెల్లింపులు జరిగాయి. ఇప్పుడు వీటిపై పిఎన్‌బి అధికారులు సిబిఐకి ఫిర్యాదు చేశారు. ఈ కంపెనీలు కూడా నీరవ్‌కు సంబంధించినవే అయివుంటాయని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. అయితే ఎల్‌వోయుల కింద ఆయా బ్యాంకులు చేసిన చెల్లింపులకు పిఎన్‌బి బాధ్యత వహించాలని లేకుంటే అంతర్జాతీయంగా భారత ఆర్థిక సంస్థల విశ్వసనీయత దెబ్బతింటుందని ఆర్‌బిఐ ఆదేశించింది. అంటే నీరవ్ మోసాన్ని భరించడమే గాక అతనికి జరిగిన చెల్లింపులను పిఎన్‌బి ఆ విదేశీ బ్యాంకులకు కట్టాలన్న మాట. ఇంతలోనే తాను ఆ విధంగా ఆదేశాలు ఇవ్వలేదని వివరణ వచ్చింది. నీరవ్ మోడీని పక్కకు తప్పించేందుకు వీలుగా అతని కంపెనీ ప్రతినిధి హేమంత్ భట్ ఈ సంతకాలన్నీ చేసినట్టు ఆరోపణతో అతన్ని అరెస్టు చేశారు. ఇప్పుడు ఐటి సిబిఐ సెబి తదితర అనేక సంస్థలు దర్యాప్తు చేస్తున్నట్టు చెబుతున్నారు.

> దేశంలో ఒక శాతం కుబేరుల దగ్గర 73 శాతం సంపదలు ఎలా పోగవుతున్నాయో దీన్ని బట్టి తెలుస్తుంది. సరళీకరణ తర్వాత విచ్చలవిడిగా ప్రయివేటు సంస్థలతో కుమ్మక్కవడం, వారికి ప్రకృతి వనరులనే గాక ప్రజా ధనం కూడా దోచిపెట్టిన తీరుకు ఇదో ఉదాహరణ మాత్రమే. కొంతమంది ఇవన్నీ వదలిపెట్టి అసలు బ్యాంకుల జాతీయీకరణే నేరమని అందుకే ఇవన్నీ జరిగాయని వితండ వాదన చేస్తుంటారు.

పరస్పర ఆరోపణలు

మరో వైపున కాంగ్రెస్ బిజెపిలు దీనికి సంబంధించి ఆరోపణలు గుప్పించుకుంటున్నాయి. రాహుల్ గాంధీ గీతాంజలి స్టోర్సును ప్రారంభించి వారికి అప్పులు ఇచ్చేలా ఒత్తిడి చేశాడని బిజెపి ఆరోపిస్తే... నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో నీరవ్ మోడీ పేరును గొప్పగా చెప్పారని ఒక వీడియోను కాంగ్రెస్ విడుదల చేసింది. అంతేగాక దావోస్‌లో ఇటీవల మోడీ తీయించుకున్న గ్రూపు ఫొటోలో నీరవ్ వున్న ఫొటో సిపిఎం నేత సీతారాం ఏచూరి ట్వీట్ చేశారు. ఆ ఫోటోను కాదనలేని ప్రభుత్వం ప్రయివేటు వ్యాపారుల బృందంలో భాగంగా నీరవ్ వచ్చాడని సంజాయిషీ ఇస్తున్నది. నోట్ల రద్దు తర్వాత తమ సొమ్ము కాపాడుకోవడానికి చాలామంది నీరవ్ దగ్గర బాగా ఖరీదైన వజ్రాలు కొని ధర తక్కువగా చూపించి నగదు కాపాడుకున్నారు. గీతాంజలి సంస్థ హైదరాబాదులోనూ 2014 తర్వాత సెజ్ పేరిట స్థలం సంపాదించింది.

లక్షా నలభై నాలుగు వేల కోట్ల సంపదతో ప్రపంచ కుబేరుల జాబితాలోక్కెకిన నీరవ్ చేసిన కుంభకోణాలు కూడా అంతే భారీగా వున్నాయి. దేశంలో ఒక శాతం కుబేరుల దగ్గర 73 శాతం సంపదలు ఎలా పోగవుతున్నాయో దీన్ని బట్టి తెలుస్తుంది. సరళీకరణ తర్వాత విచ్చలవిడిగా ప్రయివేటు సంస్థలతో కుమ్మక్కవడం, వారికి ప్రకృతి వనరులనే గాక ప్రజా ధనం కూడా దోచిపెట్టిన తీరుకు ఇదో ఉదాహరణ మాత్రమే. కొంతమంది ఇవన్నీ వదలిపెట్టి అసలు బ్యాంకుల జాతీయీకరణే నేరమని అందుకే ఇవన్నీ జరిగాయని వితండ వాదన చేస్తుంటారు. బ్యాంకులను మొత్తంగానే ప్రయివేటు వారికి అప్పగిస్తే అప్పుడు ఇంతకన్నా మెరుగ్గా వుంటుందా? మొదటికే మోసం వస్తుందా? గతంలో హర్షద్ మెహతా కుంభకోణం వస్తే వ్యవస్థల వైఫల్యం అన్నారు. సరళీకరణ యుగంలో కేతన్ పరేఖ్ మరెన్నో రెట్లు భారీ మోసానికి పాల్పడితే ఆర్థిక నేరం కింద తీసేశారు. ఇప్పుడు ఇంత భారీ కుంభకోణం బహిర్గతమైతే అధికారులను సహాయకులను అపరాధులను చేసి అధినేతలనూ ఆర్థిక సామ్రాట్లను ఆదుకుంటున్నారు. అవినీతిపై యుద్ధం గురించి ఇంకెందుకు మాట్లాడ్డం?

విశేషాలు

ఖైదీలకు సహాయంగా...



మన దేశంలోకెల్లా అత్యంత రద్దీగా వుండే కారాగారం తీహార్ జైలు. కనీసం 14,500 మంది ఖైదీలు వుంటారందులో. నాలుగు గోడల మధ్య ఊచలు లెక్కించే వారిలో ఎన్నెన్నో సందేహాలు. 'ఎన్ని రోజుల్లో విడుదల అవుతాను? ఈ సీజన్లో నిమ్మకాయలు ఇవ్వరా? దోమలు కుట్టకుండా మస్కిటో రిప్పలెంట్ ఇవ్వలేదెందుకు?' వంటి అనేక విషయాలను తెలుసుకోవాలనుకుంటారు. కానీ అడగ్గానే ఎవరు సమాధానం చెప్తారు? సమాచార హక్కు చట్టం అందుకు చక్కగా ఉపయోగపడుతోంది. తమ విడుదల తేదీలను తెలుసుకోవడంతో పాటు అక్కడ వైద్యుల దగ్గర చూపించుకున్న ఆరోగ్య సంబంధ వివరాలు, రోజువారీ అందించే ఆహారం, కల్పించే సౌకర్యాల వరకు ఎన్నో విషయాలను తెలుసుకుంటున్నారు. వీరికి దరఖాస్తులు ఉచితంగానే అందుతాయి. గత డిసెంబర్ మాసంలో 70 మంది, ఈ జనవరిలో 59 మంది పలు రకాల సమాచారం తెలుసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. జైలు వైద్యుల దగ్గర చూపించుకున్న ఆరోగ్య వివరాలను, సర్టిఫికెట్లను సైతం ఈ పద్ధతిలోనే సంపాదించి కోర్టుకు సమర్పించి పెరోల్ తీసుకుంటున్నారు.

వరుడే రిపోర్టర్



ఎవరి పెళ్లికి వారే మంత్రాలు చదువుకుంటే ఎలా వుంటుంది? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పడం కొంచెం కష్టమే. ఎందుకంటే అలాంటి ఘటన వెలుగులోకి వచ్చిందో లేదో గానీ మన దృష్టికి మాత్రం రాలేదు. అయితే ఎవరి పెళ్లి కవరేజిని వారే ఒక టీవీ చానల్‌కు అందిస్తే ఎలా వుంటుందో మాత్రం తెలిసింది. పాకిస్తాన్‌కు చెందిన రిపోర్టర్ హనన్ తన వివాహాన్ని అత్యద్భుతంగా తను పని చేసే టీవీ చానల్‌కే అత్యంత రసవత్తరంగా అందించాడు. భార్యతో పాటు చుట్టాలు, పక్కాల ఇంటర్వ్యూలకు... అతిథుల స్పందనలను జోడించి మరీ తమ సంతోషాన్ని ప్రేక్షకులతో పంచుకోవడం పెద్ద సంచలన వార్త అయ్యింది.

మెక్సికో బస్టాండ్‌లో పులి పిల్ల



ఒక్కోసారి అస్సలు ఊహించనివి ఎదురుపడుతుంటాయి. అలాంటి అనుభవం మెక్సికో పోలీసులకు ఇటీవల ఎదురైంది. జాలిస్కో లోని సెంట్రల్ బస్ స్టేషన్ అందుకు వేదిక అయ్యింది. అక్కడ వారికి ఒక నీలం రంగు ప్లాస్టిక్ టబ్బులో బెంగాలీ టైగర్ పిల్ల కన్పించి అవాక్కయ్యారు. దానికి మత్తు మందు ఇచ్చి దొంగతనంగా రవాణా చేస్తూ పట్టుబడ్డాడో పంతొమ్మిదేళ్ల కుర్రాడు. వెంటనే స్థానిక వన్య ప్రాణుల సంరక్షణా కేంద్రానికి పంపించి వైద్య సేవలు అందించడంతో పులి పిల్ల ఆరోగ్యంగానే వుందని సమాచారం. మెక్సికో వీధుల్లో ఎవరో పులి పిల్లను అమ్ముతుంటే తను 330 డాలర్లకు కొనుక్కున్నానని అధికారులకు చెప్పాడట. అతని మాటల్లోని నిజానిజాల సంగతి పక్కన పెడితే ... పులి పిల్ల ఫొటోలు మాత్రం సోషల్ మీడియాలో హల్‌చల్ చేసేస్తున్నాయి.

వ్యాసాలు, ఉత్తరాలు పంపాల్సిన చిరునామా
editpageps@gmail.com

జన వాక్యం


ఎదురు చూపులు ఎన్నాళ్లు?

నాలుగు సంవత్సరాల టిడిపి అసమర్థ పాలన ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకుంది. ఒక వైపు పంటకు గిట్టుబాటు ధరలేక, పోలవరం పూర్తి కాక, రుణాలు మాఫీ జరగక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరొక పక్క నిరుద్యోగులు సంవత్సరాల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇంత వరకు భర్తీ కానీ పోస్టులు ఒకటిన్నర లక్షకు పైనే వున్నాయి. ఎమ్మెల్యేలుగా, మంత్రు లుగా, ఆయన బంధువులను, కుటుంబ సభ్యులను నియమించ డంలో శ్రద్ధ చూపిస్తున్న బాబు నిరుద్యోగుల ఉపాధి పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానన్న చంద్రబాబు, రెండు విడతలకు రూ.6 వేలను మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపు కున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ఉరకలు పెట్టిస్తాం అన్న బాబు, ఏ విషయంలో అభివృద్ధి చేశారో అర్థం కావడం లేదు. రాష్ట్రానికి తీసుకు వస్తామన్న జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నాయి. రాజధాని మాటలకే పరిమితమైంది. హైకోర్టు, రైల్వే జోన్ విషయంలో అర్థం కాని పరిస్థితి! ఈ అసమర్థ అబద్ధాల పాలనను ప్రజలు ఎంతోకాలం భరించలేరు. ఈ ఏడాదిలోనైనా ఇచ్చిన హామీలలో కొన్నింటినైనా నెరవేర్చటానికి చంద్రబాబు ప్రయత్నిస్తారో లేదో!

బాలకృష్ణ ఎక్కలూరి,

సమాన పనికి సమాన వేతనం

సందర్భం



ఎ వి నాగేశ్వరరావు

ఫిబ్రవరి 20వ తేదీ ఉదయం 6 గంటల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరూ ఐక్యంగా నిరవధిక సమ్మెకు సన్నద్ధమౌతున్నారు. విద్యుత్ రంగంలోని కాంట్రాక్టు కార్మికుల 10 సంఘాలు ఏకమై జనవరి 18వ తేదీ నుండి జిల్లా, డివిజన్ కేంద్రాలలో రిలే దీక్షలు, 24 నుండి 25 వరకు విజయవాడలో నిరవధిక దీక్షలు నిర్వహించాయి. అయితే జనవరి 27 నుండి నిర్వహించాల్సిన నిరవధిక సమ్మెను యాజమాన్య రాతపూర్వక హామీతో ఫిబ్రవరి 20వ తేదీకి వాయిదా వేశారు. వీరి పోరాటానికి ఏపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ జెఎసి, విద్యుత్ రంగంలోని రెగ్యులర్ ఉద్యోగ సంఘాలు, సిఐటియు, ఎఐటియుసి తదితర కార్మిక సంఘాలు, సిపిఎం, సిపిఐ, వైఎస్ఆర్‌సిపి, జనసేన, కాంగ్రెస్ పార్టీలు ఇప్పటికే మద్దతు ప్రకటించాయి. వీరి న్యాయమైన పోరాటానికి ఇతర ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజల మద్దతు అవసరం ఉంది.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలోని జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలో సుమారు 24 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పీస్ రేటు పద్ధతిలో వివిధ కేడర్లలో కార్మికులు పని చేస్తున్నారు. ప్రజలకు, రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా అందించడంలో అహో రాత్రులు కష్టపడుతున్నారు. అతి తక్కువ వేతనాలతో ఎనలేని సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, అత్యంత వేగంగా లైన్స్ పునరుద్ధరించడంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సేవలు మరచిపోలేనవి. పీస్‌రేటు పద్ధతిలో మీటర్ రీడర్లు, బిల్ కలెక్టర్ తదితర ఉద్యోగులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారు. విధి నిర్వహణలో అనేక మంది విద్యుత్ ప్రమాదాలలో మరణిస్తున్నారు. అయినా అధికారులు, ప్రభుత్వం పట్టించు కోకపోవడం అమానుషం. ఒక ఆదర్శ యజమానిగా వ్యవహరించాల్సిన ప్రభుత్వమే నేడు దుర్మార్గపు యజమానిగా వ్యవహరించడం శోచనీయం. ఇలా వుండగా విద్యుత్ రంగంలోని కాంట్రాక్టు కార్మికులను కట్టుబానిసలుగా మార్చడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నది. 'సర్వీస్ ఔట్‌సోర్సింగ్' విధానం ద్వారా దోపిడీ చెయ్యడానికి సన్నద్ధమౌతున్నది. ఈ పేరుతో నయా కాంట్రాక్టర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ప్రభుత్వ పెద్దలు కాంట్రాక్టులను చేజిక్కించుకోవడానికి సన్నద్ధమవుతున్నారు.

అమలుకు నోచుకొని హామీలు

తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులందర్నీ రెగ్యులరైజ్ చేస్తామని, వేతనాలు పెంచుతామని గత ఎన్నికల ముందు టిడిపి హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులరైజ్ చేస్తుందని మూడున్నరేళ్లుగా కాంట్రాక్టు కార్మికులు ఎదురుచూస్తూనే వున్నారు. అయితే కోర్టు తీర్పులు అడ్డంగా ఉన్నందున కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయలేమని ఇటీవల ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు ప్రకటించారు. ఈ ప్రకటన చేయడం కోసం వారి కమిటీకి ఇన్నేళ్లు పట్టిందా? ఎన్నికల ముందు హామీనెందుకు ఇచ్చినట్లు? చిత్తశుద్ధి ఉంటే రెగ్యులరైజేషన్‌కు అడ్డంకిగా ఉన్న చట్టాలు మార్చాల్సింది లేదా సవరించాల్సింది. అసెంబ్లీలో మెజార్టీ వారిదే కదా? ఆ పని చెయ్యకుండా కోర్టు తీర్పులు అడ్డంకిగా ఉన్నాయని కుంటిసాకులు ఎందుకు చెప్తున్నట్లు? అవసరమైతే 2/94 చట్టానికి సవరణ చేసి, కటాఫ్ డేట్‌ను మార్చి అందరినీ రెగ్యులరైజ్ చెయ్యవచ్చు. తెలుగుదేశం ప్రభుత్వం చెప్తున్నది వాస్తవమైతే, రాష్ట్ర విభజనకు ముందు వరకు మన వారితోనే పని చేసిన తెలంగాణ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను అక్కడి ప్రభుత్వం ఎలా విలీనం చేసుకొన్నట్లు? అక్కడ అడ్డు లేని కోర్టు తీర్పులు ఏపిలో ఎలా అడ్డు ఉన్నాయి? నేటికీ ఇరు రాష్ట్రాలకు హైకోర్టు ఒకటే కదా? అంటే తెలుగుదేశం ఇచ్చిన హామీ, ఎన్నికలలో ఓట్లు వేయించుకోవడానికేనా?

20 నుండి విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె



సుప్రీంకోర్టు తీర్పు

రెగ్యులరైజేషన్‌కు కోర్టు తీర్పులు ఆటంకం అంటున్న మన రాష్ట్ర ప్రభుత్వం, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై నోరు మెదపడం లేదు. సుప్రీంకోర్టు గత సంవత్సరం అక్టోబర్ నెలలోనే సివిల్ అప్పీల్ 213 ఆఫ్ 2013లో కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్, డైలీ వేజ్, కంటింజెంట్ తదితర ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు అమలు చెయ్యాలని తీర్పు ఇచ్చింది. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేయించు కొంటూ, తక్కువ వేతనాలు ఇవ్వడం బానిస దోపిడీ అని వ్యాఖ్యానించింది. ఒక రెగ్యులర్ ఉద్యోగికి వచ్చే కనీస బేసిక్, ఇతర సౌకర్యాలు అమలు చేయకుండా పని చేయించుకోవడం రాజ్యాంగ ఉల్లంఘన అని పేర్కొంది. సంక్షేమ రాజ్యంగా చెప్పుకొనే ప్రభుత్వాలు ఆ పని చేయ్యరాదంది. రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలంది. ఉద్యోగులు తమ ఆత్మగౌరవాన్ని చంపుకొని పని చేస్తున్నారు. అంటే దానికి కారణం అతనిపై ఆధారపడ్డ కుటుంబాన్ని పోషించుకోవడానికేనని, దాన్ని అలుసుగా తీసుకొని సంక్షేమ రాజ్యాలుగా చెప్పుకొనే ప్రభుత్వాలు రెగ్యులర్ ఉద్యోగులకన్నా తక్కువ వేతనాలపై వెట్టిచాకిరీ చేయించుకోవడం 'బానిస దోపిడీయేనని' సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయినా మన రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేదు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు కోరుతున్న 'సమాన పనికి సమాన వేతనం' న్యాయసమ్మతమే కాక, చట్ట సమ్మతమైనది కూడా. కాంట్రాక్టు లేబర్ (అబాలిషన్, రెగ్యులేషన్) 1970 చట్టం ప్రకారం ఒకే పని చేస్తున్న కార్మికులకు సమానమైన వేతనాలు చెల్లించాలి. ఈ చట్టం వచ్చి నేటికి 47 సంవత్సరాలు గడుస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు లేదా 1970 చట్టం ప్రకారం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పీస్‌రేట్, పార్ట్‌టైం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు కావాలి. ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చెయ్యకుండా చట్టం ముందు దోషిగా నిలబడింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత కార్మికులకు సమాన పనికి – సమాన వేతనం అమలు చెయ్యాలి.

సమరభేరి

కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం తదితర సమస్యల పరిష్కారానికై వారు చేస్తున్న న్యాయమైన పోరాటానికి రెగ్యులర్ ఉద్యోగ సంఘాలన్నీ సంపూర్ణమైన మద్దతు తెలపాలి. వారి సమ్మెకు బాసటగా నిలవాలి. తమతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వమే దుర్మార్గంగా దోపిడీ చేస్తోంటే కొన్ని సంఘాలు మౌనంగా ఉండటం సరైనది కాదు, ఇప్పటికైనా వారు ముందుకు వచ్చి మద్దతు తెలపాలి. భవిష్యత్‌లోనూ కాంట్రాక్టు, రెగ్యులర్ సంఘాలన్నీ కలసి విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలి. ప్రయివేటీకరణను అడ్డుకోవాలి. విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఆందోళనలకు, సమ్మెకు వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ పథకాలలోని కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘాలన్నీ మద్దతు తెలపవలసిందిగా జెఏసి పిలుపునిస్తున్నది.

(రచయిత చైర్మన్, జెఏసి ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్ అండ్ వర్కర్స్)



నిన్నరాత్రి.. ఓ పాటల ప్రోగ్రామ్. పాటలు పాడి.. ఏ..అర్ధరాత్రో ఇంటికి చేరిక. అలా.. కనురెప్పలు వాల్చాయో లేదో.. మళ్ళీ అదే హడావుడి. కాస్తంత తెల్లారిందో లేదో.. సూట్‌కేస్ సర్దుకుని.. క్యాబ్‌లో ఎయిర్‌పోర్ట్‌కి ప్రయాణం. ఇదంతా... పాట తెచ్చిన సందడి. ఆ సందడిలో తీరిక లేని ప్రయాణం. ఆ ప్రయాణంలో బోల్డన్ని పాటలు. ఆ పాటల్లో బాహుబలిలాంటి ప్రేక్షకాదరణ. వెరసి.. ఆ పాటపేరే మమతల తల్లీ. తెలుగు సినిమా పాట గురించి.. కాస్తంత పరిచయం ఉన్నవారందరికీ.. ఆ మమతల తల్లి ఎవరో.. ఈపాటికే అర్ధమైపోయి ఉంటుంది.

యస్.. మీ ఊహ కరెక్టే! **సత్యయామిని ..**

బాహుబలితో.. వెలుగులోకొచ్చిన గాయనీగాయకుల్లో సత్యయామిని ఒకరు. బాహుబలిలో పాడిన సింగర్స్ అందరిలో యామినీనే చిన్నమ్మాయి. అయినా పెద్దపేరే సంపాదించింది. ఇప్పుడిప్పుడే టాలీవుడ్ సింగింగ్ వరల్డ్‌లో.. ప్రత్యేక ఇమేజ్‌తో అలరిస్తున్న సత్యయామిని పాటల ప్రయాణంలో కొన్ని ఆసక్తికర 'జీవన' సరిగమలు మీకోసం..

మమతల తల్లి సత్య యామిని



'మమతల తల్లీ.. ఒడి బాహుబలీ
లాలనతేలీ.. శతధావరలీ
ఎదలో ఒక పాలకడలి.. మధనం జరిగే స్థలీ..'

అని ఎంతో గంభీరంగా పాడిన ఆ చిన్నిగొంతు.. ఆనక.. ఆ గంభీరానికి అతీతంగా.. భిన్నంగా.. అంతే కొంటెగా..

'సోగ్గాడే.. చిన్నినాయినా.. ఒక్కపిట్టనైన కొట్టలేదే సోగ్గాడూ..' అంటూ హుషారుగా పాడేసింది. 'బాహుబలి' ఇచ్చిన గుర్తింపుతో వరసగా పలు సినిమాల్లో.. ప్లేబ్యాక్ సింగర్‌గా పాటలు పాడుతున్న యామిని.. ప్రస్తుతం స్టేజ్‌షోల్లోనూ బిజీబిజీ.

రెండులైన్ల పాటే కానీ..

మమతలతల్లీ.. అనేపాట కేవలం రెండు, మూడులైన్ల పాట. కానీ, సినిమాలో కీలకమైన సందర్భాన.. ఆ సన్నివేశాన్ని ప్రేక్షకులకు మరింత దగ్గర చేసిన పాట. శివగామి అనే పాత్రలోని స్వభావాన్ని, గాఢతను ప్రకటించిన పాట. ఈ పాటలోని ఎమోషన్ అలాంటిది. సాహిత్యంలోని ఆర్ద్రత అలాంటిది. అదంతా ఆ చిన్నిగొంతులో చక్కగా పలకడంవల్లనే.. పాట అంత హిట్టయ్యింది. 'మమతల తల్లీ..' అంటూ సినిమాలో లాలనగా అలా వచ్చి.. ఇలా వెళ్ళిపోయిన బుల్లిపాటైనాగానీ.. సంగీత ప్రియుల్ని నాలుగు కాలాలపాటు వెంటాడుతూ నిలిచిపోయిన పాటయ్యింది. అందుకే ఆ పాట పాడిన సింగర్‌పై కూడా మమతానురాగాల వర్షం కురిసింది. పాటలోని గొప్పతనం అలాంటిది. అసలు ఎవరీ అమ్మాయి.. అని ఆరా తీసినప్పుడు.. ఆమె గురించి కొంత తెలిశాక.. ఆమె మెడలో నాలుగు అభినందనపు వీరతాళ్ళు వెయ్యకుండా ఉండలేం. అన్నట్టు.. ఇప్పటికే ఈ అమ్మాయి పాట మెచ్చుకుని.. మెడలో బోల్డన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కలిగిన వీరతాళ్ళు చాలానే వేశారండోయ్. వాటి గురించి తర్వాత చెప్పుకుందాం. ముందు యామిని పాటల సంగతి చూద్దాం. కాదు కాదు.. విందాం!

కొందరంతే!

అందరూ కాదుగానీ, కొందరు ఇరవై, పాతికేళ్ల వయసులో ఉన్న యువతీయువకులు ఎలా ఉంటారు? అని అడిగితే.. వారిగురించి కొందరిలా చెబుతారు.. చేతిలో సెల్‌ఫోన్ ఉంటే.. వారికి ఆకలుండదు.. దప్పికుండదు. 24 గంటలూ.. సోషల్ మీడియాలో తూలుతూ, ఊగుతూ కనపడుతుంటారు. నేర్చుకోవాల్సిన, సాధించాల్సిన వయసులో.. కష్టపడకుండానే.. రాత్రికి రాత్రే ఆకాశంలోని నక్షత్రాలను తెంపుకుంటున్నామనే.. భ్రమలో బతుకుతూ పనీపాటలోగల బాధ్యతల్ని మర్చిపోతుంటారని.. చెబుతుంటారు. నిజమే, కొందరంతే.. అలాగే ఉంటారు.



కానీ, మరికొందరు అదే వయసు ఉన్న పిల్లలు.. పట్టుమని పాతికేళ్ళయినా రాకుండానే.. విరాట్‌కోహ్లీ రూపమెత్తి.. సచిన్ టెండూల్కర్ సాధించిన బ్యాటింగ్ రికార్డుల్ని తిరగ రాసేస్తుంటారు. పీవి సింధులా రాకెట్‌పట్టి.. దడదడలాడిస్తారు. కొందరంతే.. ఇంకా కాలేజ్ చదువు పూర్తవ్వకముందే.. తమ అభిరుచిని ఆసరా చేసుకుని.. కెరీర్లో దూసుకుపోతుంటారు. చక్కటి ఆటలా, పాటలా.. గలగలపారే సెలయేరులా. ముచ్చటైన యామిని పాటలా..!

లిటిల్‌ఛాంప్స్‌లా!



"ఇంట్లో నాన్న బాగా పాడేవారు. అవి భక్తి, భజన పాటలైనాగానీ.. నేనూ నాన్నతో కలిసి హమ్ చేస్తుండేదాన్ని. అలా నాన్న పాడుతుంటే.. నాలోనూ పాటపై ఇష్టం ఏర్పడింది.." అని చెప్పే సత్యయామిని నిజానికి గాయని కావాలని ఎప్పుడూ అనుకోలేదు. హైస్కూల్ చదివే వయసు నుంచే డాక్టర్ కావాలనే కోరికతో ఉండేది. ఇంట్లో అమ్మ శ్రీదేవి, నాన్న ప్రభాకర్ కూడా.. తమ ఒక్కగానొక్క కూతురు డాక్టర్ కావాలనే కలలుగన్నారు. కానీ, లోపలున్న సింగింగ్ టాలెంట్.. కళాశాల చదువు పూర్తికాకముందే తననో మంచి సింగర్‌గా ప్రపంచానికి పరిచయం చేసింది. ఇక్కడ ఇంకోమాట చెప్పాలి. 'మమతలతల్లి'గా గుర్తింపు తెచ్చుకున్న యామిని.. చదువులతల్లిగానూ బడిలో, స్కూల్లో, కాలేజ్‌లో పెద్దపేరు. పాటతో ప్రయాణం మొదలైనాగానీ.. చదువును ఎక్కడా అశ్రద్ధ చేయలేదు. కాకపోతే, సింగర్‌గా అవకాశాలు వస్తుండటంతో మెడిసిన్ చదువుకు బదులుగా ఎలక్ట్రానిక్స్‌లో బీటెక్ చదివింది.

కాస్తంత వెనక్కివెళితే.. 7వ తరగతి చదివేటప్పుడు 'లిటిల్‌ఛాంప్స్' ప్రోగ్రామ్‌లో అనుకోకుండానే పాల్గొంది యామిని. నిజానికి అప్పటికి తనకు సినిమా పాటలు అంతగా రావు. కానీ అక్కడికి వెళ్ళిన తర్వాత, అప్పటికప్పుడు పాట నేర్చుకుని పాడింది. మొదటిరౌండ్ ఆడిషన్లో సెలెక్ట్ అయ్యింది. రెండో రౌండ్ ఆడిషన్లో సెలెక్ట్‌కావాల్సి ఉంది. ఏపాట పాడాలో తెలియని అయోమయంలో ఉండగా.. తన వెంటవచ్చిన యామిని తండ్రి ప్రభాకరే అక్కడకక్కడ పాట నేర్పిస్తే.. యామిని.. చక్కగా పాడేసింది. అలా 2007 సంవత్సరంలో లిటిల్‌ఛాంప్స్ సంగీత కార్యక్రమంలో బాలగాయనిగా పాల్గొన్న యామిని ఆక్రమంలో వరసగా నాలుగైదు రియాల్టీషోల్లో పాల్గొంటూ.. చక్కగా పాటలు పాడుతూ సినీసంగీత దర్శకుల దృష్టిలో పడింది. ఈ క్రమంలోనే డాక్టర్ కావాలనుకున్న అమ్మాయి సంగీతంపై మనసు మళ్ళించుకుంది. అలా చిన్నప్పుడు గురువులు దగ్గర నేర్చుకున్న సంగీతజ్ఞానాన్ని మరింత మెరుగు పెట్టుకునేందుకు 'లిటిల్ మ్యుజిషియన్స్' అకాడమీలో చేరింది. అలా అలా.. టీవీలోని మ్యూజికల్ రియాల్టీషోలు, స్టేజ్‌షోలు, సినిమాపాటలు, కోరస్‌లు, ట్రాక్‌లు ఇలా.. యామినీని సంగీతలోకంలోనే ఉండిపోయేలా చేశాయి. పాటపట్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి.

బాహుబలి పాట

'మమతలతల్లీ.. అనే పాట పాడింది.. బాహుబలి సినిమా కోసమే.. అని ముందే తెలిసినా.. సినిమా రిలీజ్ అయ్యేవరకూ.. నేను పాడిన పాటే ఉంటుందనే నమ్మకంలేదు. ఎందుకంటే.. ఓపెద్ద సినిమాలో.. పేరున్న సింగర్స్‌తో పాడిస్తారుగానీ, నాలాంటి అప్‌కమింగ్ సింగర్ పాడిన పాటను ఎందుకు ఫైనల్ చేస్తారు.. అనే అనుకున్నా. కానీ ఆడియో విడుదల సమయంలో ఆల్బమ్‌పై నాపేరు చూసుకున్నాకే.. ఇది నిజమా?! అని ఆశ్చర్యపోయాను" అని తనకెంతో గుర్తింపుతోపాటు, రాత్రికి రాత్రే సెలబ్రిటీ సింగర్‌గా మార్చేసిన బాహుబలిలోని 'మమతలతల్లీ' పాట నేపథ్యాన్ని అంతే ఎగ్జైటింగ్‌గా గుర్తు చేసుకుంటారు యామినీ. "ఎంతో పరిణిత చెందిన గాయనిగా ఆ పాట పాడటానికి కారణం.. కీరవాణిగారే. సాహిత్యం, పాత్ర స్వభావానికి అనుగుణంగా.. ఆ పాట ఎలా భావయుక్తంగా పాడాలి.. గొంతును ఎలా మలచుకోవాలి.. అనే విషయాలన్నీ కీరవాణిసారే పాడుతూ.. నేర్పించడంవల్లనే.. నేను ఆమాత్రం పాడగలిగాను" అంటూ సంగీత దర్శకుడు కీరవాణి ప్రోత్సాహాన్ని గుర్తుచేసుకుంటారు యామిని.

అవార్డుల.. ప్రోత్సాహం

ఐఫా, సైమా అంటే.. ప్రతిష్టాత్మకమైన సినిమా, మ్యూజిక్ అవార్డులుగా చెప్పుకుంటారు. అలాంటి ఈ రెండు అవార్డుల్నీ.. కేవలం ఒకేఒక్క 'మమతలతల్లీ..' పాటతో యామినీని వరించాయి. అంతేకాదు సాక్షి ఎక్సలెన్సీ మ్యూజిక్ అవార్డ్, టీఎస్సార్–టీవి9 అవార్డు వంటివి చాలానే వచ్చాయి.

యామిని తెలుగు అమ్మాయైనాగానీ చక్కగా హిందీపాటలూ పాడుతుంది. వెస్ట్రన్ మ్యూజిక్‌లో లేటెస్ట్‌ట్రెండ్‌గా చెప్పుకునే 'కప్‌సాంగ్స్' స్టయిల్‌లోనూ యామినీ తెలుగు పాటలు పాడేస్తూ.. యూట్యూబ్‌లో హల్‌చల్ చేస్తోంది. ఈమధ్య దర్శకుడు ఆర్పీపట్నాయక్ రిలీజ్ చేసిన 'నీతో ఏదో చెప్పాలనే ఉంది' అనే మ్యూజిక్ ఆల్బమ్‌లో హీరోయిన్‌గా నటించి, పాడి.. శభాష్ అనిపించుకుంది. ఇలా చిన్న వయసులోనే మల్టీటాలెంటెడ్ సింగర్‌గా పేరు తెచ్చుకుంటున్న సత్యయామని అలియాస్ మమతల తల్లి మరిన్ని మంచి పాటలు పాడి.. అలరించాలని మనమూ కోరుకుందాం!

- గంగాధర్ వీర్ల

చాలా నేర్చుకోవాలి!

చదివే వయసులోనే.. గాయనిగా స్థిరపడే అవకాశాలు వచ్చాయి. దీంతో పూర్తిస్థాయిలో సంగీతం నేర్చుకునే అవకాశం రాలేదు. కానీ, సంగీతం సముద్రంలాంటిది. ఎంతో నేర్చుకోవాలి. సాధన చేయాలి. ఇకమీదట శాస్త్రీయబద్ధంగా కర్నాటక సంగీతం నేర్చుకోవాలి అనుకుంటున్నా. ఇక గాయనిగా అన్నిరకాల పాటలు పాడాలి. సంగీత దర్శకులందరి దగ్గరా పాడాలి. ఇదే నా కోరిక.

- సత్యయామని



హిజబ్‌ను వ్యతిరేకిస్తున్న మహిళలు

ఏ దేశంలోనైనా ముస్లిం మహిళలు బుర్ఖాలు ధరించడం ఆనవాయితీ. బుర్ఖాలే కాదు హిజబ్ అనేదీ వారికి ముఖ్యం. ఈ మధ్యకాలంలో ఇరాన్‌లో హిజబ్ గురించి చాలా పోరాటాలే జరుగుతున్నాయి. హిజబ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న 29 మంది మహిళలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసినా వారి పోరాటం ఆగలేదు. సోషల్ మీడియాలో వీటిగురించి ఓ ప్రచారమే జరుగుతోంది. ఇంతకీ అక్కడి మహిళల పోరాట ఫలితాలు ఎలా ఉన్నాయి? ప్రచారంలో కీలకపాత్ర పోషిస్తోంది ఎవరు?

ఆధునిక యుగంలోనూ మహిళలు హిజబ్‌ను ఎందుకు ధరించాలి? అని అనుకున్న అప్పటి ఇరాన్ రాజు షా పహ్లావి హిజబ్‌ను నిషేధించారు. అలా 1936కు ముందు అది మహిళల ఇష్టం. వారికి ఇష్టం ఉంటే ధరించవచ్చు.. లేదంటే లేదు. దశాబ్దాలు గడిచినా చాలామంది మహిళలు హిజబ్ లేకుండా ఇంటి నుంచి బయటకు రావాలంటే సంకోచించేవారు. దాంతో, 1979లో ఇస్లామిక్ విప్లవం తర్వాత ఇరాన్ నాయకుడు అయతుల్లా ఖోమెనీ హిజబ్‌ను తప్పనిసరిగా ధరించాలనే నియమాన్ని పెట్టారు. దీన్ని అత్యంత కఠినంగానూ అమలుచేశారు. ఎవరైనా హిజబ్ ధరించకుండా బయట కనిపించినా వారికి జరిమానా, శిక్షలు తప్పేవి కాదు. 'హిజబ్ వేసుకో.. లేదంటే చావు!' అనే నినాదాలు చేశారు. కానీ, వారి ఆటలు సాగనివ్వలేదు కొందరు మహిళలు. హిజబ్‌కు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. అలా చాలామంది జైలు పాలయ్యారు. ఇప్పటికీ అవుతూనే ఉన్నారు. 2006లో ఇరానీ స్త్రీవాదులు తమకు మద్దతుగా పదిలక్షల మందితో సంతకాలు సేకరించారు. ఆ నియమాన్ని నిషేధించాలని మహిళలు ప్రభుత్వాన్ని కోరారు. కానీ, ప్రభుత్వం పట్టించుకోలేదు. అయితే, ఇరాన్‌లో హిజబ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టే మహిళల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతూ వచ్చింది.

ఒక్కొక్కరిగా!

గతేడాది డిసెంబర్ 27 విడా మొహావేదీ అనే 31 సంవత్సరాల యువతి టెహ్రాన్ రోడ్డుపై యుటిలిటీ బాక్సు ఎక్కి తన హిజబ్‌ను తీసి ఒక కర్రకు కట్టి, నిరసన వ్యక్తం చేసింది. అలాచేసినందుకు ఆమెను అరెస్టు చేసి, జైల్‌లో పెట్టారు. కొన్నిరోజులకు బయటకు వచ్చి, చాలామంది అమ్మాయిలతో కలిసి ఓ శాంతి నిరసన చేసింది. అలా ఇరాన్‌లో మహిళలు యుటిలిటీ బాక్స్ కానీ, ఇతర ఏ ప్రాంతాలపైకి ఎక్కి కట్టెపై కానీ, చెట్టు మీద కాని వారి హిజబ్‌లను చుట్టి ఊపుతూ వారి నిరసలను వ్యక్తపరచడం ప్రారంభించారు. అయినప్పటికీ అక్కడి ప్రభుత్వంలో మార్పురాలేదు.





నేటికీ ఇరాన్ మహిళలు గుంపుల మధ్యలో రోడ్డుపై వెళుతున్నప్పుడు హిజబ్ తీసివేసే పరిస్థితి లేదు. కానీ, లోలోపల వారి పోరాటం ఆగలేదనే చెప్పాలి. 2014లో మాసిహ్ అలినేజాద్ పేరుగల ఓ ప్రవాసి ఇరానీ పాత్రికేయురాలు ఓ ఉద్యమాన్ని చేపట్టారు. అమెరికా రిపోర్టర్‌గా వెళ్లిన ఆమె 2014లో హిజబ్ సరిగ్గా వేసుకోని 36 లక్షల మంది మహిళలపై కేసులు ఉన్నాయని పోలీసులు చెప్పడంతో ఆశ్చర్యపోయారు. హిజబ్‌కు వ్యతిరేకంగా ఏదో ఒకటి చేయాలి అని ఆమె అప్పుడే నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా 'మేరి గుప్త్ స్వాధినత' (మై స్టెల్దీ ఫ్రీడం) పేరుతో ఓ ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేశారు. ఆ పేజీలో మొదటగా హిజబ్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ ఆమె తీసుకున్న ఓ ఫొటోను అప్‌లోడ్ చేశారు. అలాగే, స్థానిక అమ్మాయిలు ఇరాన్ రోడ్లపై, బజార్లలో, ఎక్కువ జనం ఉన్న బహిరంగ ప్రదేశాలలో నిలబడి మీ హిజబ్‌ను తీసి, ఫోటో తీసుకుని ఈ పేజ్‌లో పెట్టండి అని కోరింది. ఇలా తన నిరసనను వ్యక్తపరిచారు. గతేడాది మాసిహ్ అలినేజాద్ ఇంకో ఆందోళన చేపట్టింది. దానిపేరు 'సఫేద్ బుధవార్' (వైట్ బుధవారం). తెల్లని వస్త్రం ధరించి హిజబ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టమని కోరింది.

విడా మొహావేదీ, మాసిహ్ అలినేజాద్ ప్రేరణతో చాలామంది అమ్మాయిలు గతేడాది డిసెంబర్ 27 బుధవారం తెల్లని హిజబ్‌ను ఎగరవేశారు. నేటికీ ఇరాన్‌లో హిజబ్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల నిరసన తెలిపినందుకుగానూ 29 మంది మహిళలను అరెస్టు చేశారు. అయితే, ఈ అరెస్టులకు భయపడి మహిళలు వారి పోరాటాలను ఆపడం లేదు. ఇంకా ప్రేరేపితులై పోరాటాలను కొనసాగిస్తున్నారు. 'ఒకప్పుడు ప్రభుత్వాన్ని చూసి మహిళలు భయపడేవారు. కానీ, ఇప్పుడు ప్రభుత్వం మహిళలను చూసి భయపడతుంది. ఇలాగే మనం పోరాటాలు చేస్తే విజయాన్ని దక్కించుకోవడం అంత కష్టమేమీ కాదు' అంటూ అక్కడి మహిళల్లో ఆత్మస్థయిర్యాన్ని నింపుతున్నారు మాసిహ్. హిజబ్ వద్దు అని చెప్పేంత వరకూ వీరి పోరాటం కొనసాగాలని ఆశిద్దాం.

- అమల తిలారు

(జాగ్రన్ పోస్ట్ ఆధారంగా)

ఇంటికి అతిథులొస్తే.. ఇల్లు ఇలా!

ఇంటికి అనుకోకుండా అతిథులు వస్తున్నారంటే ఎవరికైనా కంగారే. వారు వచ్చే సమయానికి ఇల్లు శుభ్రంగా లేకపోతే ఎలా? వచ్చినవారు ఏమనుకుంటారో అని భయపడతాం. కంగారు కంగారుగా ఇల్లు శుభ్రం చేయడంలో పడిపోతాం. అయితే ఇలా అనుకోకుండా అతిథులు వస్తుంటే తక్కువ సయంలో ఇల్లు నీటుగా ఉంచాలంటే కొన్ని చిట్కాలు పాటిస్తే చాలు. ఇంటికి వచ్చిన అతిథుల నుంచి మన్ననలను పొందొచ్చు.



క్లీనింగ్: అతిథుల కోసం మనం చేసే ఇంటి అలంకరణలో మొదటిది ఇంటిని శుభ్రంగా ఉంచడం. త్వరగా దుమ్ము దులిపేసి, ఫ్లోర్‌ను క్లీన్ చేయాలి. వెంటనే ఇంట్లో చెత్తా చెదారాన్ని తొలగించాలి. షింక్‌లో ఉన్న పాత్రలను శుభ్రంగా కడిగి, షింక్‌ను శుభ్రంగా కడిగిపెట్టాలి. సాధ్యం అయితే షింక్‌ను తేమ లేకుండా పొడిగా ఉంచాలి.

చక్కగా సర్దాలి: ఇంట్లో ప్రతిరోజూ చదివే న్యూస్ పేపర్లు, ల్యాప్‌టాప్, మొబైల్స్ వంటివి ఎక్కడ పడితే అక్కడ ఉంచకుండా వాటిని జాగ్రత్తగా తీసి, సురక్షితమైన ప్రదేశంలో ఉంచాలి. ముఖ్యంగా లివింగ్ రూమ్‌తో పాటు మిగిలిన గదుల్లోని వస్తువులు, బట్టలు, పుస్తకాలు, న్యూస్ పేపర్లు చిందరవందరగా లేకుండా వెంటనే సర్దేయాలి. ఇలా చేస్తే ఇల్లు చూడటానికి శుభ్రంగా కనబడుతుంది. హాల్ ద్వారం వద్ద అందంగా కనబడేలా అలంకరించాలి. దానికోసం టైట్ అండ్ ఫిట్‌గా ఉండే కుషన్లను ఉపయోగించాలి.

కవర్స్ మార్చాలి: అనుకోకుండా అతిథులు ఒకటి రెండు రోజులు ఉండాల్సి వస్తే? అందుకే ముందు జాగ్రత్తగా వారు రావడానికి ముందే అప్పటికే మనం వాడుతున్న బెడ్ షీట్లు, బెడ్ అండ్ పిల్లో కవర్స్, సోఫా కవర్స్, కుషన్స్‌ను తొలగించాలి. వాటి స్థానంలో శుభ్రం చేసిన వాటిని ఏర్పాటు చేసుకోవాలి.

సర్వ్ చేయడానికి: వచ్చినవారికి ఇవ్వడానికి సరిపడా స్నాక్స్ అందుబాటులో ఉంచుకోవాలి. పాతగా ఉన్న, పగిలిన ప్లేట్స్, బౌల్స్, గ్లాసులను పక్కకు పెట్టాలి. కొత్తవాటిని తీసి సిద్ధంగా పెట్టుకోవాలి. ఒకవేళ అతిథులు ఎక్కువ సమయం ఉండేట్లు అయితే భోజనానికి ఏర్పాటు చేసుకోవాలి. అవసరమైతే సరదాగా అందరూ భోజనానికి బయటకు వెళ్ళొచ్చు.

ఫ్లవర్‌వాజ్‌తో: తాజాగా, గుభాళించే పువ్వుల కంటే ఇంటిని మరేది ఫ్రెష్‌గా కనబడనీయదు. కాబట్టి అతిథులను మరింత ఆశ్చర్యపరిచే విధంగా ఉండాలంటే ఫ్లవర్‌వాజ్‌లను, ఫ్లోటింగ్ బౌల్‌ను పువ్వులతో అలంకరించాలి. ఇంట్లో గార్డెన్ ఉంటే కనుక ఈ పని మరింత సులభం అవుతుంది.

బాత్‌రూమ్స్: వచ్చేవారు ఎంత సమయం ఉన్నా, ఎన్ని రోజులున్నా కానీ, అతిథుల కోసం ఇంటిని అలంకరించేటప్పుడు, బాత్రూమ్‌ను క్లీన్ చేయడం మర్చిపోకూడదు. షింక్స్, వాష్ బేషిన్స్, బాత్‌టబ్స్ శుభ్రంగా ఉండేలా శ్రద్ధ తీసుకోవాలి. అలాగే బాత్రూమ్‌లో అవసరానికి బాత్ టవల్స్, సబ్బు, టిష్యూలను అందుబాటులో ఉంచాలి. ★

మీ కోసం

చేతులకు నూనెరాసి పనసకాయ తరిగితే జిగురు అంటుకుండా ఉంటుంది.



జీవన సౌరభం

వైఫల్యం ఎదురవగానే నిరాశ చెందకూడదు. అది కొత్త ప్రేరణకు పునాది కావాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయం,
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref.C1/38/18 — తేది: 16-2-2018

ఫారమ్ నెం.VI(ఎ)

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన పశ్చిమ గోదావరి జిల్లా బుట్టాయిగూడెం మండలం బెదదనూరు H/o.అర్.గణపవరం గ్రామం నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనట్లు స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు భావించినందున భూసేకరణ, నష్టపరిహారం, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము-2013 నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా నోటీసు జారీ చేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, సంబంధించి పర్యావరణం ప్రభావం మదింపు (ఇఐఎ) క్లియరన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం.జె-12011/74/2005-1ఎ1, తేది.25-10-2005 ప్రకారం జారీ చేయబడినది. ఈ భూసేకరణ వలన సుమారు 181 కుటుంబాలు నిర్వాసితులగుదురు.

ఈ ప్రాజెక్టు వలన పైన పేర్కొన్న గ్రామం ముంపునకు గురిఅగుటవలన అందలి 181 కుటుంబాలు నిర్వాసితులగుతున్నారు.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్టు అధికారి, సంయుక్త కలెక్టరు, పశ్చిమ గోదావరి జిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస, పునరుపాధికల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వాహకునిగా నియమించుచూ ప్రభుత్వ జి.ఓ.ఎమ్.ఎస్.నెం.1, ఇరిగేషన్-సి.ఎ.డి (పిడబ్ల్యు,ఆర్-ఆర్.ఎ-2) డిపార్టుమెంటు, తేది.2-01-2015 నందు ప్రకటించబడెను.

స్పెషల్ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక కలక్టరు పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి / స్పెషల్ డిప్యూటీ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ యూనిట్-1, కొవ్వూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/స్పెషల్ డిప్యూటీ కలక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-1, కొవ్వూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/స్పెషల్ డిప్యూటీ కలక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-1, కొవ్వూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: ప.గో మండలం: బుట్టాయిగూడెం గ్రామం: బెదదనూరు H/o అర్.గణపవరం

క్రమ సంఖ్య	సర్వే నెం/ స.డి.నెం.	ప్లాట్ నెం	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	చెట్లు మరియు కట్టడముల వివరాలు	
1	2	3	5	7	
1	576/2	1	గుడి	--	గుడి
2	576/2	2	మడకం సత్యనారాయణ తండ్రి రామన్న	మామిడి-2,బొప్పాయి-2 బత్తాయి-2,జామ-1 గులాబి-2,పనస-1 అరటి-1,గానుగ-1,వేప-2	బంగాళా పెంకుటిల్లు ఎసి షీట్ పందిరి ఆర్‌సిసి బాత్ రూమ్
3	576/2	3	కురసం వీరాస్వామి తండ్రి లక్ష్ముడు	మామిడి-2,కొబ్బరి-1 జామ-1,సపోట-1 వేప-1	ఎసి షీట్ ఇల్లు, వంట షెడ్
4	576/2	4	కురసం నాగేశ్వరరావు తండ్రి వీరాస్వామి	--	ఎసి షీట్ ఇల్లు
5	576/2	5	కణితి రాముడు తండ్రి వెంకప్ప	అరటి-1,మామిడి-1 కొబ్బరి-3	తాటాకు ఇల్లు, జి.ఐ.షీట్, బాత్రూమ్, తాటాకు పందిరి, తాటిఆకుల వంటపాక
6	576/2	6	సోయం చిన బుచ్చమ్మ భర్త రాముడు	మామిడి-3,కొబ్బరి-1 నిమ్మ-1	ఆర్‌సిసి పైకప్పు
7	576/2	7	సోయం బాబూరావు తండ్రి రాముడు	--	ఎసి షీట్ ఇల్లు బాత్రూమ్
8	576/2	8	సోయం శ్రీను తండ్రి రాముడు	--	ఎసి షీట్ ఇల్లు
9	576/2	9	కూరం ఆదిలక్ష్మి భర్త రాముడు	కొబ్బరి-1,మామిడి-1 అరటి	తాటిఆకుల ఇల్లు తాటిఆకుల వంటపాక బాత్ రూమ్
10	576/2	10	పూనెం వెంకటేశ్వరరావు తండ్రి బొజ్జి	--	తాటాకుల పందిరి
11	576/2	11	కొర్సా కమలమ్మ భర్త శ్రీరాములు	వేప-2,జిల్లేడు-1 చింత-1,గానుగ-1	ఎసి షీట్ ఇల్లు బాత్రూమ్
12	576/2	12	కొర్సా శ్రీను తండ్రి శ్రీరాములు	నేరేడు-1,మామిడి-3 జామ-2,జామూన్-1 సపోట-1	ఎసి.షీట్ ఇల్లు
13	576/2	13	ఐరపా సావిత్రి భర్త ఊసారావు	గానుగ-2,వేప-1 సీతాఫలం-5, మామిడి-1	తాటాకుల ఇల్లు, తాటాకు పందిరి, తాటాకు గోడలతో కూడిన వంటపాక
14	576/2	14	కొర్స బాలకృష్ణ తండ్రి శ్రీరాముడు	మామిడి-2 పనస-1 బందారు-1	ఆర్‌సిసి బిల్డింగ్, ఆర్‌సిసి స్తంభాలతో కూడిన ఎసి షీట్‌పందిరి, బాత్‌రూమ్, వంటషెడ్
15	576/2	15	కొర్స వెంకటేశ్వరరావు తండ్రి లక్ష్ముడు	తాడి-1	జిఐ షీట్ రూఫ్ (బేరన్)
16	576/2	16	ఐరపా లక్ష్మణరావు తండ్రి రాముడు		జిఐ షీట్ రూఫ్ (బేరన్)
17	576/2	17	ఐరపా బోడియ్య తండ్రి దూలప్ప	గానుగ-1,నిమ్మ-1, సీతాఫలం-3,చింత-1 జామ-1,మామిడి-3	బంగాళా పెంకుటిల్లు, బాత్‌రూమ్,వంటపందిరి, తాటాకు పందిరి
18	576/2	18	కూరం ఆదిలక్ష్మి భర్త సుబ్బారావు	కొబ్బరి-2,మామిడి-4 నిమ్మ-2,సీతాఫలం-2 వేప-1,మేడి-1,గానుగ-3	తాటాకులు ఇల్లు తాటాకుల పందిరి
19	576/2	18 A	సోయం బోడియ్య తండ్రి బోడియ్య	మామిడి-1,కొబ్బరి-1, సీతాఫలం-2,వేప-2 గానుగ-3,టేకు-7 ఉసిరి-1, సపోట-1	బంగాళా పెంకుటిల్లు జిసి షీట్ బాత్రూమ్ 4 స్తంభాలతో కూడిన ఎసి షీట్ రూఫ్ ఎసి షీట్ వంట షెడ్
20	576/2	19	పూనెం రాజారావు తండ్రి బక్కయ్య	కొబ్బరి-1,మామిడి-1 జామ-1,బొప్పాయి-1, నేరేడు-2	తాటాకు ఇల్లు, తాటాకు వంటపాక తాటాకు పందిరి బాత్‌రూమ్
21	576/2	19 A	కుర్సం నాగమ్మ భర్త సీతప్ప	వేప-1,సీతాఫలం-1 జామ-1,మునగ-1	బంగాళా పెంకుటిల్లు 4 స్తంభాలతో కూడిన ఎసి షీట్ పందిరి, బాత్‌రూమ్
22	576/2	20	కూరం సోమరాజు తండ్రి సీతయ్య	--	ఎసి షీట్ ఇల్లు
23	576/2	21	కూరం ముత్తమ్మ భర్త పెద నర్సయ్య	గానుగ-1	ఆర్‌సిసి బిల్డింగ్ తాటాకు వంటపాక
24	576/2	22	కూరం దుర్గమ్మ భర్త దుర్గారావు	సీతాఫలం-4,కొబ్బరి-1 మామిడి-3	ఆర్‌సిసి బిల్డింగ్, బాత్‌రూమ్, ఎసి షీట్ షెడ్, వంటపాక, పశువుల షెడ్,నీళ్ళతొట్టి
25	576/2	23	కొర్సా దుర్గమ్మ భర్త పెద వెంకటేశ్వరరావు	ఉసిరి-1, బొప్పాయి-1	ఆర్‌సిసి బిల్డింగ్ ఎసి షీట్ బాత్‌రూమ్, ఎసి షీట్ పందిరి తాటాకు పైకప్పుతో వంట షెడ్
26	576/2	24	కారం రాముడు తండ్రి కాముడు	మామిడి-3,జామ-2 సీతాఫలం-1,ఉసిరి-1 గానుగ-1	జిఐ షీట్ ఇల్లు తాటాకు వంటపాక, ఆర్‌సిసి బాత్‌రూమ్
27	576/2	25	కారం శ్రీరాములు తండ్రి లక్ష్ముడు	మామిడి-1, కొబ్బరి-1,నేరేడు-10	ఆర్‌సిసి బిల్డింగ్, ఎసి షీట్ బాత్‌రూమ్, తాటాకు పందిరి, తాటాకు గోడలతో వంటపాక
28	576/2	26	కూరం రామారావు తండ్రి సోమన్న	కొబ్బరి-1 గానుగ-1	ఎసి షీట్ ఇల్లు తాటాకు పందిరి, తాటాకు వంటపాక, ఎసి షీట్ బాత్‌రూమ్
29	576/2	27	కూరం బేబి భర్త శ్రీను	సీతాఫలం-1 జామ-1	ఆర్‌సిసి బిల్డింగ్ ఎసి షీట్ బాత్‌రూమ్, ఎసి షీట్ వంట షెడ్
30	576/2	28	కూరం బేబి, భర్త శ్రీను	--	ఎసి షీట్ ఇల్లు
31	576/2	29	కూరం బేబి, భర్త శ్రీను	--	ఎసి షీట్ ఇల్లు తాటాకు షెడ్
32	576/2	30	పూనెం వెంకటేశ్వరరావు తండ్రి బుజ్జి	మామిడి-3,నిమ్మ-2 జామ-2,వేప-1	బంగాళా పెంకుటిల్లు, సిసి ఫ్లోరింగుతో కూడిన జిఐ షీట్ వరండా, తాటాకు పందిరి, ఎసి షీట్ బాత్‌రూమ్
33	576/2	31	రామాలయం	--	రామాలయం
34	576/2	32	ఐరపా వెల్లాయమ్మ భర్త నాగేశ్వరరావు	మామిడి-1	ఆర్‌సిసి బిల్డింగ్ ఆర్‌సిసి బాత్‌రూమ్
35	576/2	33	కురసం శేఖర్ తండ్రి కన్నయ్య	--	ఎసి షీట్ ఇల్లు, ఇనుప గేటు
36	576/2	34	కురసం కన్నయ్య తండ్రి వీరాస్వామి	కొబ్బరి-1 బత్తాయి-1	బంగాళా పెంకుటిల్లు, ఎసి షీట్ పందిరి, బాత్‌రూమ్,ఎసి షీట్ షెడ్-2, తాటాకు పందిరి, తాటాకు వంటపాక
37	576/2	35	కూరం ఆదెమ్మ భర్త భీముడు	నిమ్మ-1,జాం-1, మామిడి-10, టేకు-11, నేరేడు-1	తాటాకు ఇల్లు, తాటాకు పందిరి, బాత్‌రూమ్
38	576/2	36	కూరం చంద్రరావు తండ్రి పెద ఎర్రప్ప	మామిడి-3,బొప్పాయి-1 సీతాఫలం-3,జామ-1, వేప-1,గానుగ-1	ఆర్‌సిసి ఇల్లు, ఎసి షీట్ షెడ్ (ఫస్ట్ ఫ్లోర్)
39	576/2	37	సరియం ముత్తమ్మ భర్త వెంకటేశ్వరరావు	నిమ్మ-1,జామ-1, సీతాఫలం-1,కొబ్బరి-1 మామిడి-1,గానుగ-1	ఎసి షీట్ ఇల్లు
40	576/2	38	బరగడ వెంకటేశ్వరరావు తండ్రి కన్నయ్య	కొబ్బరి-1,జామ-2 సీతాఫలం-1, రామాఫలం-1, సపోట-1,గానుగ-1, నేరేడు-1	బంగాళా పెంకుటిల్లు, ఎసి షీట్ రూఫ్, ఆర్‌సిసి బాత్‌రూమ్, తాటాకు పందిరి, ప్రహారీ గోడ,ఐరన్ గేటు
41	576/2	39	కూరం లక్ష్ముడు తండ్రి ఎర్రప్ప	--	బంగాళా పెంకుటిల్లు బాత్ రూమ్, తాటాకు పందిరి
42	576/2	40	కూరం రాజేష్ తండ్రి నాగేశ్వరరావు	కొబ్బరి-1,జామ-1, మామిడి-10, సీతాఫలం-1, బొప్పాయి-1,నేరేడు-1	ఆర్‌సిసి బిల్డింగ్, ఆర్‌సిసి బాత్‌రూమ్ ఎసి షీట్ పందిరి
43	576/2	41	ఐరపా కన్నయ్య తండ్రి రాముడు	బొప్పాయి-1,మామిడి-1, సపోట-1,వేప-1, గానుగ-2	ఎసి షీట్ ఇల్లు తాటాకు వంటపాక, బాత్‌రూమ్
44	576/2	42	కురసం రమాదేవి భర్త లక్ష్మణరావు	బొప్పాయి-2 బాదం-1	తాటాకు ఇల్లు, బాత్‌రూమ్
45	576/2	43	ఐరపా కన్నయ్య తండ్రి రాముడు	--	తాటాకు ఇల్లు, బాత్‌రూమ్
46	576/2	44	కూరం చిరంజీవి తండ్రి పెద బోడియ్య	కొబ్బరి-1	తాటాకు ఇల్లు, ఎసి షీట్ బాత్‌రూమ్
47	576/2	45	కారం గంగులు తండ్రి కాముడు	జామ-1,సీతాఫలం-2 కొబ్బరి-1,మామిడి-1, గానుగ-1	ఎసి షీట్ ఇల్లు
48	576/2	46	కారం రాధ భర్త భీముడు	గులాబి-5,లిల్లీ-2, వేప-1	తాటాకు ఇల్లు, బాత్‌రూమ్
49	576/2	47	కూరం గంగమ్మ భర్త పుల్లారావు	మామిడి-1, కొబ్బరి-2	ఆర్‌సిసి బిల్డింగ్, తాటాకు పందిరి, తాటాకు వంటపాక ప్రహారీగోడ,ఐరన్‌గేటు
50	576/2	48	కాకి దుర్గారావు తండ్రి రాఘవులు	జామూన్-3,అరటి-2 జామ-2,నిమ్మ-1, మామిడి-2,వేప-1	ఆర్‌సిసి బిల్డింగ్, వంటపాక
51	576/2	49	పాయం సంకురుడు తండ్రి కృష్ణమూర్తి	జామ-1,మామిడి-1, పనస-1,శీతాఫలం-2, కనకాంబరం-10	తాటాకు ఇల్లు, ఎసి షీట్ బాత్రూమ్ తాటాకు పందిరి
52	576/2	50	కూరం చినభీముడు తండ్రి బొర్రప్ప	కొబ్బరి-2,జామ-1, జామూన్-1,మామిడి-1 బొప్పాయి-1,సపోట-1, గానుగ-1,వేప-1, నేరేడు-1	ఆర్‌సిసి బిల్డింగ్ తాటిఆకుల పందిరి, తాటిఆకుల వంటపాక
53	576/2	51	కూరం చిన బోడియ్య	కొబ్బరి-1,మామిడి-5 బొప్పాయి-1	తాటాఆకుల పైకప్పు
54	576/2	52	సరియం సంకురమ్మ భర్త నాగేశ్వరరావు	నిమ్మ-2,జామ-3, కొబ్బరి-2,జామూన్-1 మామిడి-2,వేప-2 నేరేడు-1	ఆర్‌సిసి బిల్డింగ్, ఆర్‌సిసి బాత్రూమ్ తాటాకు షెడ్ తాటాకు వంటపాక
55	576/2	53	కణితి చెల్లమ్మ భర్త నాగేశ్వరరావు	జామ-1,శీతాఫలం-4 కొబ్బరి-1,వేప-1, బొప్పాయి-1	ఆర్‌సిసి ఇల్లు ఎసి షీట్ బాత్రూమ్ తాటాకు షెడ్
56	576/2	54	కణితి భీముడు తండ్రి లక్ష్ముడు	మునగ-1,నిమ్మ-1 కొబ్బరి-1,సీతాఫలం-1 మామిడి-2,జామ-2 ఎర్రచందనం-2,వేప-1	తాటిఆకుల పైకప్పు వంట షెడ్
57	576/2	55	కూరం రమేష్ తండ్రి ఎర్రప్ప	జామ-1,అనాస-4 మామిడి-2, సీతాఫలం-1,కొబ్బరి-2	తాటిఆకుల పైకప్పు బ్లూ షీట్
58	576/2	56	కూరం రాంబాబు తండ్రి బుచ్చన్న	జామూన్-1,సీతాఫలం-1 నిమ్మ-1,నేరేడు-1	ఎసి షీట్ ఇల్లు ఆర్‌సిసి బాత్రూమ్
59	576/2	57	కూరం గంగాధరరావు తండ్రి బుచ్చన్న	నిమ్మ-1 జామూన్-1	పూర్తికాని బిల్డింగ్
60	576/2	58	కూరం రాజన్న భర్త బుచ్చన్న	అరటి-3,పనస-1 మామిడి-3	ఆర్‌సిసి పైకప్పు బాత్రూమ్-1 తాటాకుల షెడ్-1
61	576/2	59	కలుం ముత్తమ్మ భర్త నాగేశ్వరరావు	మామిడి-4,కొబ్బరి-1 దానిమ్మ-2,నిమ్మ-1 సీతాఫలం-6,జామ-5 వేప-1,తాడి-1,గానుగ-1	ఎసి షీట్ ఇల్లు, తాటిఆకుల వంటషెడ్, జిఐ షీట్ బాత్రూమ్
62	576/2	60	కారం సోమరాజు తండ్రి గంగులు	సీతాఫలం-1,మామిడి-2 నిమ్మ-1,జామాయిల్-1 వేప-1	ఆర్‌సిసి బిల్డింగ్ బాత్రూమ్
63	576/2	61	కలుము వెంకన్నబాబు తండ్రి గంగరాజు	టేకు-1 పచ్చఅరి-1	ఎసి షీట్ రూఫ్
64	576/2	62	కలుము లక్ష్మి భర్త గంగరాజు	నేరేడు-1 టేకు-1	ఆర్‌సిసి బిల్డింగ్ ఎసి షీట్ షెడ్ ఆర్‌సిసి స్తంభాలు-6 పశువుల పాక
65	576/2	63	పాయం దుర్గారావు తండ్రి ముత్యాలరావు	జామాయిల్-1	ఎసి షీట్ ఇల్లు
66	576/2	64	పాయం వెంకమ్మ భర్త లక్ష్ముడు	--	ఎసి షీట్ పైకప్పు
67	576/2	65	పాయం వెంకమ్మ భర్త లక్ష్ముడు	--	ఆర్‌సిసి బిల్డింగ్ తాటాకుల షెడ్,బాత్రూమ్
68	576/2	66	కణితి కన్నమ్మ భర్త గంగులు	నిమ్మ-1,దానిమ్మ-1 కొబ్బరి-3,గానుగ-1 వేప-1	ఆర్‌సిసి బిల్డింగ్ ఎసిసి షీట్ షెడ్ తాటాకుల వంటపాక
69	576/2	67	కణితి శ్రీరామమూర్తి తండ్రి గంగరాజు	అరటి-1,జామ-1 గానుగ-1,నేరేడు-1	స్తంభాలతో కూడిన ఎసి షీట్ పైకప్పు
70	576/2	68	కాకి నాగదివ్య తండ్రి గంగరాజు	కొబ్బరి-1	తాటిఆకుల ఇల్లు తాటాకుల షెడ్ B/u షీట్ టాయిలెట్
71	576/2	69	పాయం ముత్యాలరావు తండ్రి బక్క లక్ష్ముడు	బొప్పాయి-1 సీతాఫలం-1	ఆర్‌సిసి బిల్డింగ్ జిఐ షీట్ బాత్‌రూమ్ తాటాకు షెడ్
72	576/2	70	కట్టం బోడియ్య తండ్రి బొండు	సీతాఫలం-2 జామ-2	తాటిఆకుల పాక
73	576/2	71	కట్టం బోడియ్య తండ్రి బొండు	మామిడి-1, అరటి-6 కొబ్బరి-1, జామ-1, నిమ్మ-1, సీతాఫలం-2 ద్రాక్ష-1, అరి-1	ఎసి షీట్ ఇల్లు బాత్రూమ్
74	576/2	72	కూరం బుజ్జి తండ్రి గంగరాజు	మామిడి-1,సీతాఫలం-2 సపోట-1,అరటి-2 బొప్పాయి-1,గానుగ-1	ఆర్‌సిసి బిల్డింగ్ ఎసి షెడ్ ఎసి షీట్ బాత్రూమ్ తాటిఆకుల షెడ్
75	576/2	73	పాయం శ్రీను తండ్రి ముత్యాలరావు	మునగ-1,జామ-1 మామిడి-1, సీతాఫలం-2,బొప్పాయి-1	జిఐ షీట్ ఇల్లు, B/u షీట్ పైకప్పు బాత్రూమ్
76	576/2	74	పాయం దుర్గమ్మ భర్త రాజులు	సీతాఫలం-2 బొప్పాయి-2	ఎసి షీట్ ఇల్లు
77	576/2	75	పాయం దుర్గమ్మ భర్త రాజులు	మునగ-1,కొబ్బరి-2 అరటి-7	ఆర్‌సిసి బిల్డింగ్ బాత్రూమ్, పశువులపాక
78	576/2	76	కణితి ప్రతాప్ కుమార్ తండ్రి వీరభద్రరావు	మామిడి-2,నిమ్మ-2 జామ-2,తాడి-6	ఎసి షీట్ షెడ్ B/u షీట్, బాత్రూమ్
79	576/2	77	కారం మల్లేశ్వరరావు తండ్రి రాయుడు	--	తాటిఆకుల పాక
80	576/2	78	కణితి బుచ్చిరాజు తండ్రి గంగరాజు	జామ-1,మామిడి-2 వేప-2,తాడి-2	ఆర్‌సిసి పైకప్పు బాత్రూమ్ తాటిఆకుల పాక
81	576/2	79	కణితి వెంకటేశ్వరరావు తండ్రి నాగులు	అరటి-2,మామిడి-2 జామ-2,బొప్పాయి-2 ఉసిరి-2,నారింజ-2 వేప-1,ఉసిరి-2	తాటిఆకుల ఇల్లు B/u షీట్ బాత్రూమ్
82	576/2	80	కణితి దుర్గారావు తండ్రి వెంకప్ప	కొబ్బరి-1,మామిడి-2 కనకాంబరం-2, గులాబి-2	తాటిఆకుల ఇల్లు B/u షీట్ బాత్రూమ్
83	576/2	81	కణితి వెంకప్ప తండ్రి బుచ్చన్న	వేప-1,జామ-1, మామిడి-3,కొబ్బరి-1 బంతిపువ్వు-2, సీతాఫలం-1,గులాబి-1	తాటిఆకుల ఇల్లు B/u షీట్ బాత్రూమ్, వంటపాక
84	576/2	82	కణితి వసంతరావు తండ్రి వెంకప్ప	మామిడి-4,నిమ్మ-3, జామ-2,అరటి-1, గులాబి-4, నందివర్ధనం-2	ఆర్.సి సిసి బిల్డింగు, ఫ్లోరింగుతో కూడిన ఎసి షీట్, తాటాకు షెడ్, తాటాకు వంటపాక, ఎసి షీట్,బాత్‌రూమ్
85	576/2	83	కణితి ముత్యాలరావు తండ్రి వెంకప్ప	అరటి-8,మామిడి-1 మునగ-1,సీతాఫలం-1 బొప్పాయి-1,గులాబి-3, కనకాంబరం-2, మల్లెచెట్టు-1	తాటాకు ఇల్లు, తాటాకు షెడ్
86	576/2	84	కట్టం రాముడు తండ్రి బోడియ్య	జామ-2,మునగ-2, పనస-1,కమలాఫలం-1 గులాబి-3,కనకాంబరం-4 మామిడి-2,ఉసిరి-1, వేప-1,నేరేడు-1	ఆర్‌సిసి పైకప్పు తాటాకు వంటపాక ఎసిసి షీట్ బాత్‌రూమ్
87	576/2	85	కుంజా ముత్యాలరావు తండ్రి పాపారావు	సీతాఫలం-, మామిడి-3 బొప్పాయి-1 గులాబి-2,మల్లెచెట్టు-1 నేరేడు-1	తాటాకు పాక బ్లూ షీట్‌తో కూడిన బాత్‌రూమ్, తాటాకు షెడ్
88	576/2	86	కొర్సం జయరాజు తండ్రి సహదేవుడు	గులాబి-5 కలబంద-2	ఎసి షీట్ ఇల్లు, ఎసి షీట్ షెడ్, ఫ్లోరింగుతో కూడిన ఎసి షీట్ షెడ్, ఎసి షీట్ బాత్‌రూమ్, ఆర్‌సిసి స్తంభాలు-3
89	576/2	87	కొర్సా వెంకటేశ్వరరావు తండ్రి వెంకప్ప	--	పూర్తికాని తాటాకుఇల్లు
90	576/2	88	కూరం కాంతమ్మ భర్త శ్రీరాములు	సీతాఫలం-4,నేరేడు-1 అరటి-1,మామిడి-2 పనస-1,బొప్పాయి-1 జామ-1,కొబ్బరి-1	బంగాళా పెంకుటిల్లు, ఎసి షీట్ పందిరి, తాటాకుల వంట షెడ్
91	576/2	89	ఐరపా బుల్లెమ్మ భర్త ఊసారావు	టేకు-1,కొబ్బరి-2 మామిడి-1,జామ-2 సీతాఫలం-2 దానిమ్మ-1	తాటాకుల ఇల్లు జిఐ షీట్ బాత్‌రూమ్, గోడలు లేని తాటాకుల ఇల్లు
92	576/2	90	కూరం లక్ష్ముడు తండ్రి బోడియ్య	బత్తాయి-1,మామిడి-2 మునగ-1	ఆర్‌సిసి బిల్డింగ్ ఎసి షీట్ పందిరి, గోడలు లేని ఎసి షీట్ వంట షెడ్
93	576/2	91	కూరం పెంటయ్య తండ్రి పెద్దప్ప	వేప-1,మామిడి-4, జామ-2, కొబ్బరి-2	ఆర్‌సిసి బిల్డింగ్, జిఐ షీట్ బాత్‌రూమ్
94	576/2	92	కూరం ముత్యాలరావు తండ్రి సింగప్ప	బత్తాయి-1,జామ-3, పనస-1,మామిడి-7, నిమ్మ-2,సీతాఫలం-1, కొబ్బరి-2	ఆర్‌సిసి బిల్డింగ్, గోడలు లేని తాటాకు పందిరి
95	576/2	93	కూరం రాజమ్మ భర్త మునియ్య	నిమ్మ-1, కొబ్బరి-1	ఎసి షీట్ ఇల్లు, బాత్‌రూమ్
96	576/2	94	కురసం సంకురు తండ్రి వెంకన్న	నేరేడు-1,సీతాఫలం-1, జామ-1, బొప్పాయి-2, మామిడి-6	ఆర్‌సిసి ఇల్లు, జిఐ షీట్ బాత్‌రూమ్, తాటాకుల ఇల్లు
97	576/2	95	కురసం లక్ష్మణరావు తండ్రి వెంకన్న	నేరేడు-1,సీతాఫలం-12, గానుగ-1,కొబ్బరి-2, మామిడి-3,రామాఫలం-1 జామ-2, బాదం-1	ఎసి షీట్ ఇల్లు, తాటాకుల ఇల్లు, తాటాకు షెడ్
98	576/2	96	సరియం రాజమ్మ తండ్రి లక్ష్ముడు	వేప-6, సీతాఫలం-2, కొబ్బరి-2,	తాటాకుల ఇల్లు, ఎసి షీట్ బాత్‌రూమ్, ఎసి షీట్ షెడ్
99	576/2	97	కూరం పెద బోడియ్య తండ్రి బొర్రయ్య	వేప-1,నేరేడు-1,జామ-1 సీతాఫలం-1,రామాఫలం-1, కొబ్బరి-1, మామిడి-1	తాటాకుల ఇల్లు, బాత్‌రూమ్ (నిర్మాణంలో ఉంది) తాటాకు పందిరి
100	576/2	98	కూరం రమేష్ తండ్రి నాగేశ్వరరావు	--	ఎసి షీట్ షెడ్ ఎసి షీట్ పైకప్పు
101	576/2	99	కూరం నాగేశ్వరరావు తండ్రి ఎర్రయ్య	--	ఆర్‌సిసి ఇల్లు
102	576/2	100	కూరం జయ భర్త వసంతరావు	--	ఆర్‌సిసి ఇల్లు, ఎసి షీట్ బాత్‌రూమ్, సుయ్యి
103	576/2	101	బరగడ కన్నయ్య తండ్రి లక్ష్ముడు	వేప-1,గానుగ-2 కొబ్బరి-2	గోడలు లేని తాటాకుల ఇల్లు, బాత్‌రూమ్
104	576/2	102	కారం గంగమ్మ భర్త కన్నయ్య	జామాయిల్-2,గానుగ-2 చింత-2,నేరేడు-2, తడ-2,అరటి-1, ఖర్జూరం-1,సీతాఫలం-6 మామిడి-8,కొబ్బరి-2, జామ-3,మునగ-1, పనస-1,ఆరెంజ్-2	ఎసి షీట్ ఇల్లు, ఆర్‌సిసి బాత్‌రూమ్, ఎసి షీట్ పందిరి తాటాకు గోడల వంట షెడ్
105	576/2	103	అంగన్‌వాడీ కేంద్రము	--	అంగన్‌వాడీ కేంద్రము
106	576/2	104	కూరం చిన రామారావు తండ్రి బోడయ్య	సీతాఫలం-1	ఆర్‌సిసి బిల్డింగ్, ఆర్‌సిసి బాత్‌రూమ్, తాటాకుల ఇల్లు
107	576/2	105	కూరం శ్రీను తండ్రి నరసింహులు	జామ-2,మామిడి-1	ఎసి షీట్ ఇల్లు, ఎసి షీట్ బాత్‌రూమ్,వంటషెడ్
108	576/2	106	పడకం మహాలక్ష్మి భర్త బుచ్చియ్య	జామ-1,వేప-1	తాటాకుల ఇల్లు, వంటపాక
109	576/2	107	కూరం దుర్గారావు తండ్రి వెంకన్న	బందారు-1,నేరేడు-1, కొబ్బరి-8,పనస-4,సపోట-1 మామిడి-6,ఆరెంజ్-2, బొప్పాయి-3,సీతాఫలం-2	ఆర్‌సిసి బిల్డింగ్, తాటాకుల షెడ్, ఆర్‌సిసి బాత్‌రూమ్, తాటాకుల ఇల్లు
110	576/2	108	మాణికల గనిరాజు తండ్రి రామన్న	రావి-1,సీతాఫలం-4, మామిడి-1, నిమ్మ-1	బంగాళా పెంకుటిల్లు, ఆర్‌సిసి బాత్‌రూమ్, తాటాకు షెడ్
111	576/2	109	కురసం కృష్ణమూర్తి తండ్రి లక్ష్మణరావు	గానుగ-1,వేప-1, కొబ్బరి-2,సీతాఫలం-2 మామిడి-1, నిమ్మ-1	తాటాకు ఇల్లు-2, ఎసి షీట్ బాత్‌రూమ్, తాటాకు షెడ్, బోరు
112	576/2	110	ఐరపా దుర్గారావు దూలప్ప	వేప-1,నేరేడు-1,కొబ్బరి-1 మామిడి-6,జామ-2, సీతాఫలం-2,పనస-2	ఆర్‌సిసి ఇల్లు, తాటాకు షెడ్, తాటాకు ఇల్లు, ఆర్‌సిసి బాత్‌రూమ్, నీళ్ళ తొట్టె
113	576/2	111	మడకం మల్లేశ్వరరావు తండ్రి రాముడు	రేగు-1,నిమ్మ-1, జామ-1	తాటాకు ఇల్లు జిఐ షీట్ బాత్రూమ్
114	576/2	112	మడకం మల్లేశ్వరరావు తండ్రి రాముడు	--	ఎసి షీట్ ఇల్లు, తాటాకు షెడ్, తాటాకు పందిరి
115	576/2	113	కూరం సూర్యారావు తండ్రి వీరప్ప	టేకు-1,వేప-1,దానిమ్మ-2 మామిడి-3,కొబ్బరి-3 సపోట-1,ఆరెంజ్-1, జామ-1, బొప్పాయి-1	ఆర్‌సిసి బిల్డింగ్, తాటాకు పాక, జిఐ షీట్ బాత్రూమ్
116	576/2	114	మాణికల వెంకట దుర్గారావు తండ్రి గనిరాజు	మామిడి-2, సీతాఫలం-2, మునగ-2,నేరేడు-1	తాటాకు ఇల్లు, తాటాకు పాక, తాటాకు పందిరి, జిఐ షీట్ బాత్‌రూమ్
117	576/2	115	మాణికల రామారావు తండ్రి గనిరాజు	మామిడి-6, సీతాఫలం-3, రావి-1, వేప-1	ఆర్‌సిసి బిల్డింగ్, ఎసి షీట్ వరండా, జిఐ షీట్ బాత్‌రూమ్
118	576/2	116	మాణికల సత్యనారాయణ తండ్రి గనిరాజు	సీతాఫలం-5	తాటాకు ఇల్లు, తాటాకు వంట షెడ్, జిఐ షీట్ బాత్‌రూమ్
119	576/2	117	మాణికల వీర్రాజు తండ్రి సుబ్బారావు	జామాయిల్-1,బందారు-2 సీతాఫలం-30, నిమ్మ-2, జామ-3	ఎసి షీట్ షెడ్, తాటాకుల ఇల్లు, తాటాకుల పందిరి జిఐ షీట్ బాత్‌రూమ్
120	576/2	118	కుంజం వెంకమ్మ భర్త వెంకటేశ్వరరావు (లేట్)	జామాయిల్-1,వేప-1 గానుగ-1,మామిడి-4, జామ-1, నిమ్మ-2	తాటాకుల ఇల్లు, తాటాకుల పందిరి, జిఐ షీట్ బాత్‌రూమ్
121	576/2	119	కూరం దుర్గారావు భర్త దుర్గారావు	అరి-1,వేప-1,మామిడి-2 జామ-1,మేడి-1,గులాబి-1 కలబంద-2,మల్లెచెట్టు-2	తాటాకుల ఇల్లు, తాటాకుల పందిరి, జిఐ షీట్ బాత్‌రూమ్
122	576/2	120	కూరం ముత్యాలు తండ్రి పొట్టియ్య	సీతాఫలం-7,కొబ్బరి-2 మామిడి-4,ఖర్జూరం-1 జామ-1,బంతిచెట్టు-1 గులాబి-2	ఆర్‌సిసి బిల్డింగ్, ఎసి షీట్ వరండా, తాటాకుల ఇల్లు, తాటాకుల షెడ్, జిఐ షీట్ బాత్‌రూమ్
123	576/2	121	మాణికల వెంకటలక్ష్మి భర్త దుర్గారావు	వేప-1,గానుగ-2,టేకు-7 బందారు-1,జామూన్-1 సీతాఫలం-8,జామ-3, మామిడి-15,కొబ్బరి-2, నిమ్మ-2, ఆరెంజ్-2	తాటాకుల ఇల్లు, తాటాకుల పందిరి, ఆర్‌సిసి బాత్‌రూమ్
124	576/2	122	మాణికల వెంకటేశ్వరరావు తండ్రి దుర్గారావు	నేరేడు-1,జామ-1, సీతాఫలం-13,జామూన్-1 మామిడి-6,కొబ్బరి-5,నిమ్మ-5	ఎసి షీట్ ఇల్లు
125	576/2	123	పైదా సూర్యలక్ష్మి భర్త కన్నపరాజు	నేరేడు-1,మామిడి-5 జామూన్-2,మునగ-1 సీతాఫలం-1,గులాబి-2	ఆర్‌సిసి బిల్డింగ్, జిఐ షీట్ బాత్‌రూమ్
126	576/2	124	పెంటకూరి శ్యామలరావు (పాస్టు)	--	తాటాకుపాక బడ్డీకొట్టు
127	576/2	125	పూనెం బాబూరావు తండ్రి బొజ్జి	ఎర్రచందనం-1,గానుగ-1 అరటి-5,పనస-1, మామిడి-7,కొబ్బరి-4 మల్లెచెట్టు-1,బొప్పాయి-2 సీతాఫలం-2,గులాబి-2 అనాస-2,జామ-1	ఆర్‌సిసి బిల్డింగ్, తాటాకు పాక, ఆర్‌సిసి బాత్‌రూమ్
128	576/2	126	సోయం దుర్గారావు తండ్రి సింగరాజు	వేప-1,బందారు-1,మామిడి -3,జామ-2,కొబ్బరి-3	ఆర్‌సిసి పైకప్పు
129	576/2	127	సోయం సింగరాజు తండ్రి ఎర్రప్ప	వేప-1,బందారు-1, మామిడి-4,జామ-1, పనస-1,సీతాఫలం-5 సపోట-1,నిమ్మ-1 కొబ్బరి-1,మల్లెచెట్టు-2	ఎసి షీట్ పెద్ద, తాటాకుల ఇల్లు
130	576/2	128	సోయం సింగరాజు తండ్రి ఎర్రప్ప	టమాటా-1, వంగచెట్టు-1	--
131	576/2	129	సోయం గంగాదేవి భర్త ఎర్రయ్య	జామ-3,నిమ్మ-1, అరటి-3,మామిడి-3 గ్రీన్ టీ-1,మల్లెచెట్టు-2 గులాబి-3,కలబంద-2	తాటాకుల ఇల్లు తాటాకుల పందిరి
132	576/2	130	సోయం బజారమ్మ భర్త దుర్గారావు	జామాయిల్-2,మామిడి-2 కొబ్బరి-1, జామ-2	ఆర్‌సిసి ఇల్లు, తాటాకుల ఇల్లు
133	576/2	131	సోయం లక్ష్మణరావు తండ్రి దుర్గారావు	టేకు-6,వేప-1,అరటి-4 కొబ్బరి-3,నిమ్మ-1, సీతాఫలం-4,మల్లెచెట్టు-3 మందారం-1,నందివర్ధనం-3	ఆర్‌సిసి బిల్డింగ్, తాటాకు వంట షెడ్, జిఐ షీట్ బాత్రూమ్
134	576/2	132	వాగు సత్యన్నారాయణ తండ్రి నరసయ్య	వేప-1,జామ-2,నేరేడు-1 మామిడి-2,జామూన్-1,నిమ్మ-1	ఎసి షీట్ షెడ్
135	576/2	133	కురసం బోడమ్మ భర్త రాముడు	గానుగ-2,సీతాఫలం-7 మామిడి-7,జామ-2, కొబ్బరి-1,పనస-1, బొప్పాయి-1,జామూన్-1 మల్లెచెట్టు-2,మందారం-3	ఆర్‌సిసి ఇల్లు, తాటాకు పాక, జిఐ షీట్ బాత్‌రూమ్ ఎసి షీట్ వరండా
136	576/2	134	కూరం శ్రీను తండ్రి రామారావు	నేరేడు-1,కొబ్బరి-2 జామూన్-1	ఎసి షీట్ పైకప్పు
137	576/2	135	మాణికల రామారావు తండ్రి సుబ్బారావు	సీతాఫలం-1,జామ-2 బొప్పాయి-1,నందివర్ధనం-2	తాటాకుల ఇల్లు-1
138	576/2	136	మాణికల సుబ్బారావు తండ్రి రామారావు	సీతాఫలం-3,నిమ్మ-1 మామిడి-1,జామ-1	ఎసి షీట్ ఇల్లు, తాటాకుల పాక, తాటాకు పందిరి జిఐ షీట్ బాత్‌రూమ్
139	576/2	137	కూరం సంకురమ్మ భర్త రాముడు	గానుగ-1,వేప-1, మామిడి-10,కొబ్బరి-2, నిమ్మ-2,మందారం-1 కలబంద-1,సీతాఫలం-1	ఆర్‌సిసి బిల్డింగ్, తాటాకు పాక, జిఐ షీట్ బాత్‌రూమ్
140	576/2	138	బల్లే రవికుమార్ తండ్రి సత్యనారాయణ	సీతాఫలం-1,పనస-1 జామ-2,మునగ-1, మల్లెచెట్టు-1,బాదం-1	ఎసి షీట్ షెడ్, ఎసి షీట్ పైకప్పు
141	576/2	139	ఐరపా దుర్గమ్మ భర్త సత్యనారాయణ	మామిడి-1, జామ-1 సీతాఫలం-1	బంగాళా పెంకుటిల్లు జిఐ షీట్ బాత్‌రూమ్
142	576/2	140	పూరం రజని భర్త జగ్గారావు	సపోట-1	తాటాకు పాక
143	576/2	141	కుంజ పోతురాజు తండ్రి లక్ష్మణుడు	గులాబి-1	ఎసి షీట్ షెడ్
144	576/2	142	పూరం పార్వతి భర్త రాంబాబు	జామాయిల్-8,బంతి చెట్లు-10,నందివర్ధనం-5	తాటాకు ఇల్లు, తాటాకు పందిరి, జిఐ షీట్ బాత్‌రూమ్
145	576/2	143	ఐరపా లక్ష్మణరావు తండ్రి రాముడు	వేప-3,గానుగ-1,ఎర్ర చందన-4,ఐరుగుడువేప-1	ఎసి షీట్ ఇల్లు, నీళ్ళ తొట్టె
146	576/2	144	ఐరపా లక్ష్మణరావు తండ్రి రాముడు	మామిడి-10,జామ-8, సీతాఫలం-4,నిమ్మ-1, ద్రాక్ష-1,కొబ్బరి-1,కనకాం బరం-3,నందివర్ధనం-5	ఆర్‌సిసి బిల్డింగ్, తాటాకు వంటషెడ్, తాటాకు పందిరి జిఐ షీట్ బాత్‌రూమ్
147	576/2	145	పాయం దుర్గారావు తండ్రి కృష్ణమూర్తి	నిమ్మ-1,నందివర్ధనం-4 బంతిచెట్టు-2,జామ-1, సీతాఫలం-1,గులాబి-4 కలబంద-10	తాటాకు ఇల్లు, జిఐ షీట్ బాత్‌రూమ్
148	576/2	146	కూరం శింగరాజు తండ్రి బోడయ్య	కనకాంబరం-2,గులాబి -2,నందివర్ధనం-4	తాటాకు ఇల్లు
149	576/2	147	కూరం సూరమ్మ భర్త బోడియ్య	కనకాంబరం-4,గులాబి -1,నందివర్ధనం-4	తాటాకు ఇల్లు
150	576/2	148	ఐరపా వెంకన్న తండ్రి రాముడు	బంతిచెట్టు-4 కనకాంబరం-2	తాటాకు ఇల్లు
151	576/2	149	చర్చి	--	చర్చి
152	576/2	150	కారం ముత్యాలరావు తండ్రి లక్ష్మణుడు	బొప్పాయి-2, గులాబి-5	ఎసి షీట్ ఇల్లు
153	576/2	151	పూరేటి పెద సోమయ్య తండ్రి చిన సుబ్బయ్య	గులాబి-2	తాటాకు ఇల్లు
154	576/2	152	కూరం నరసింహులు తండ్రి బోడియ్య	మామిడి-1,వేప-1, మల్లెచెట్టు-2,గులాబి-4 కనకాంబరం-4,జామ-2 బంతిచెట్టు-6,కలబంద-6	తాటాకు ఇల్లు, జిఐ షీట్ బాత్‌రూమ్
155	576/2	153	కూరం సోమరాజు తండ్రి రామారావు	వేప-2,సీతాఫలం-5, మామిడి-3,మల్లెచెట్టు-3 జామ-2,లిల్లీ-1,బంతి చెట్టు-5,నందివర్ధనం-5	తాటాకు ఇల్లు, జిఐ షీట్ బాత్‌రూమ్
156	576/2	154	మడకం లక్ష్ముడు తండ్రి రామారావు	బందారు-1,మామిడి-2 జామ-1,సీతాఫలం-2, గులాబి-4,కనకాంబరం-7 బంతిచెట్టు-2,మల్లెచెట్టు-3 నందివర్ధనం-2,అనాస-3	తాటాకు ఇల్లు, జిఐ షీట్ బాత్‌రూమ్
157	576/2	155	ఆర్‌సిఎమ్‌పి స్కూల్	--	ఆర్‌సిఎమ్‌పి స్కూల్
158	576/2	156	ఆర్‌సిఎమ్‌పి స్కూల్	జామ-1	ఆర్‌సిఎమ్‌పి స్కూల్
159	576/2	157	కురసం సంకురు తండ్రి వెంకన్న	నేరేడు-1,వేప-1,మామిడి -1,బొప్పాయి-3,జామ-1	ఎసి షీట్ పైకప్పు బాత్‌రూమ్
160	576/2	158	కురసం బుల్లెమ్మ భర్త లక్ష్మణరావు	బొప్పాయి-1	తాటాకు ఇల్లు
161	576/2	159	కురసం శ్రీరామమూర్తి తండ్రి వెంకన్న	అరి-1,గానుగ-1, సీతాఫలం-1,మల్లెచెట్టు-3 కనకాంబరం-3,రేగు-1 మందారం-1,మామిడి-2	ఆర్‌సిసి బిల్డింగ్, తాటాకు పందిరి, తాటాకు వంట షెడ్, జిఐ షీట్ బాత్‌రూమ్
162	576/2	160	మడకం గోపిరాజు తండ్రి పుల్లారావు	--	ఎసి షీట్ పైకప్పు
163	576/2	161	మడకం పుల్లారావు తండ్రి వెంకట రాముడు	గానుగ-1,నేరేడు-1,టేకు-2 తడ-1,అరి-1,నిమ్మ-2 అరటి-1,జామ-2, మామిడి-3,సీతాఫలం-2 చింత-1,కొబ్బరి-1	బంగాళా పెంకుటిల్లు, తాటాకు పందిరి, తాటాకు షెడ్, బాత్ రూమ్
164	576/2	162	కారం ముత్యాలరావు తండ్రి లక్ష్ముడు	వేప-1,మామిడి-4, సీతాఫలం-10,ఖర్జూరం-1 దామంతి-5,కొబ్బరి-1	బంగాళా పెంకుటిల్లు, తాటాకు వంటపాక, జిఐ షీట్ బాత్‌రూమ్
165	576/2	163	మాణికల సుబ్బారావు తండ్రి రామన్న	వేప-1,సీతాఫలం-10, మామిడి-10,పనస-3, చింత-2, నిమ్మ-2	తాటాకు ఇల్లు, తాటాకు పందిరి
166	576/2	164	కూరం రాఘవులు తండ్రి నరసింహులు	గానుగ-1,వేప-1, నేరేడు-1, జామ-1, మామిడి-4	తాటాకు ఇల్లు, తాటాకు వంట షెడ్, ఆర్‌సిసి బాత్‌రూమ్
167	576/2	165	కొర్సా వెంకటేశ్వరరావు తండ్రి లక్ష్ముడు	--	ఎసి షీట్ పైకప్పు
168	576/2	166	కొర్సా నవీన్‌కుమార్ తండ్రి వెంకటేశ్వరరావు	వేప-3	తాటాకు ఇల్లు, జిఐ షీట్ బాత్‌రూమ్
169	576/2	167	కూరం సింగరాజు తండ్రి నరసింహులు	వేప-1,నిమ్మ-3,అరటి-7 మందారం-1,పనస-2, మునగ-1,జామ-4, సీతాఫలం-3,కొబ్బరి-3 మామిడి-2,గులాబి-3	ఎసి షీట్ పైకప్పు తాటాకు ఇల్లు, తాటాకు పందిరి
170	576/2	168	కూరం ముత్యాలమ్మ భర్త శ్రీరాములు	సింధుగ-1,వేప-1 మామిడి-3, జామ-3	తాటాకు ఇల్లు
171	576/2	169	కురసం చిట్టెమ్మ భర్త రాముడు	గానుగ-1,జామ-2, నిమ్మ-1,బొప్పాయి-1 సీతాఫలం-4,మామిడి-1	తాటాకు ఇల్లు

తరువాయి 7లో

బార్‌కౌన్సిల్ ఎన్నికల్లో ఐలు అభ్యర్థులు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

రాబోయే రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఐలు అభ్యర్థులను నిలపాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రతిపత్తి ఇచ్చే విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని, రాయలసీమ, ఉత్తరాంధ్రలో హైకోర్టు బెంచ్‌లను ఏర్పాటు చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానించింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలను ఆమోదించారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికిచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐలు డిమాండ్ చేసింది. ఐలు రాష్ట్ర నాయకులు రమేష్‌బాబు, వెంకటేశ్వరరావు, మురళి, మాధవరావు, 13 జిల్లాల నాయకులు, హైకోర్టు ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు మాట్లాడారు.

సమావేశం గుంటూరు బ్రాడీపేటలోని యుటిఎఫ్ హాల్లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఐలు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు



ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కార్మికోద్యమం

నేడు విశాఖలో 36 గంటల నిరాహార దీక్షలు ప్రారంభం - సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు

ప్రజాశక్తి- విశాఖపట్నం ప్రతినిధి

విశాఖ పోర్టు, షిప్‌యార్డు, డిసిఐ, ఎన్‌టిపిసి, హెచ్‌పిసిఎల్, స్టీల్‌ప్లాంట్ తదితర సంస్థలను ప్రయివేటీకరించాలని కేంద్రంలోని బిజెపి విధానాలకు వ్యతిరేకంగా కార్మికోద్యమాన్ని ఉధృతం చేస్తామని, దేశవ్యాప్త పోరాటంగా మారుస్తామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు ఉద్ఘాటించారు. శనివారం విశాఖలోని జగదాంబ సిఐటియు కార్యాలయంలో పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌ను 100 శాతం అమ్మేసేందుకు నిర్ణయించిన కేబినెట్, ఆస్తుల విలువను లెక్కకట్టేందుకు కమిటీ వేసిందని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. మూడునెలలుగా డిసిఐ ఉద్యోగులు, కార్మికులు పోరాటం చేస్తున్నారని, పార్లమెంట్ సమావేశాల్లో బిజెపి ఎంపిలు తప్ప మిగతా పార్టీల ఎంపీలంతా ఈ చర్యలను వ్యతిరేకించారని ఆయన గుర్తు చేశారు. సమ్మె జరుగుతున్న సందర్భంగానే డిసిఐ ఉద్యోగి వెంకటేష్ ప్రయివేటీకరణపై భయాందోళనతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జరిగిందని గుర్తు చేశారు. ఈ నెల 18న విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు ప్రభుత్వరంగ సంస్థలకు చెందిన నాయకులతో 36 గంటల నిరాహార దీక్షలు ప్రారంభమవుతాయన్నారు. 20న ఉదయం 10 గంటలకు నగరంలోని పబ్లిక్ లైబ్రరీలో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఏర్పాటైన జాతీయ స్టీరింగ్ కమిటీ నాయకుల సమావేశం, సాయంత్రం ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వైజాగ్ పోర్టు యూనియన్ గౌరవాధ్యక్షులు వివిఎస్.పద్మనాభరాజు , సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పాల్గొన్నారు.

చలో గుంటూరుకు విస్తృత సమావేశాలు

విజయవంతానికి పలువురు వక్తల పిలుపు



తాడేపల్లిలో నిర్వహించిన రౌండ్‌టేబుల్‌లో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.రవి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా విలేకర్లు

దళితులపై దాడులకు వ్యతిరేకంగా గుంటూరులో ఈనెల 23న నిర్వహించ తలపెట్టిన చలో గుంటూరుకు దళిత, ప్రజా సంఘాలు సమాయత్తమవుతున్నాయి. ఈ క్రమంలో మండల, పట్టణ కేంద్రాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు, పలు సంఘాల విస్తృత సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం తాడేపల్లిలో కెవిపిఎస్ రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం కాపు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. దళితులపై దాడులు చేస్తున్నా ప్రజాప్రతినిధులు, మంత్రులు స్పందించరా? అని పలువురు వక్తలు ప్రశ్నించారు. పెదగొట్టిపాడు దాడి ఘటనలో నిందితులైన పెత్తందార్లపై చర్యలకు నేటికీ స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. మరోవైపు దళితతేజం అంటూ, రాజధానిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహమంటూ మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.రవి, డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కాపరౌతు సుందరయ్య తదితరులు మాట్లాడారు. కుంచనపల్లిలో నిర్వహించిన సమావేశంలో సిపిఎం తాడేపల్లి రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. చలో గుంటూరుకు తరలి రావాలని కోరారు. మంగళగిరి సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆ పార్టీ గుంటూరు తూర్పు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెవి.రాఘవులు మాట్లాడారు. టిడిపి అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగాయని చెప్పారు. నిత్యం అంబేద్కర్ గురించి మాట్లాడే సిఎం చంద్రబాబు గరగపర్రులో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడాన్ని పెత్తందారీ సామాజిక తరగతులు వ్యతిరేకిస్తే ఏం చేశారని ప్రశ్నించారు.

పెదగొట్టిపాడు ఘటనలో జాతీయ ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ సభ్యులు సందర్శించినా ఇంకా పట్టించుకోలేదన్నారు. రాజుపాలెంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఐద్వా జిల్లా నాయకులు ఎస్.దుర్గాబాయి మాట్లాడారు. క్రోసూరు మండలం ఎర్రబాలెం, పారుపల్లి, పీసాపాడు తదితర గ్రామాల్లో సిఐటియు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పెదకాకాని సుందరయ్య కాలనీలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజి మాట్లాడారు.



విజయవాడ లెనిన్ సెంటర్‌లో ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యాన ధర్నా చేస్తున్న జర్నలిస్టులు

రైల్వేపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

విజయవాడ రైల్వేస్టేషన్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - గాంధీనగర్ (విజయవాడ)

రైల్వేపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. విజయవాడ రైల్వే స్టేషన్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సిపిఎం సెంట్రల్ సిటీ ఆధ్వర్యంలో విజయవాడ స్టేషన్ క్లాక్ టవర్ వద్ద శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాబూరావు మాట్లాడుతూ.. తాను దేశ భక్తి కలిగి ఉన్నానని చెప్పుకుంటున్న ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వ సంస్థలను బడాబాబులకు కట్టబెట్టడమేనా దేశభక్తంటే అని ప్రశ్నించారు. అందులో భాగంగా 22 ఎకరాల్లో విస్తరించి ఉన్న విజయవాడ రైల్వే స్టేషన్‌ను 99 సంవత్సరాలపాటు ప్రైవేటు వ్యక్తులకు లీజు కిచ్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. రైల్వే సేవలను బడాబాబులకు దారాదత్తం చేయడం ద్వారా ప్రయాణికులపై అదనపు భారం పడుతుందన్నారు. స్టేషన్‌లో అడుగు పెడితే ప్రతిదానికీ రుసుము చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే స్టేషన్లో పలు సేవలను ప్రైవేటు పరం చేసి ప్రయాణికులపై భారాలు మోపుతున్నారన్నారు. ఈ నెల ఒకటిన ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్‌లో విజయవాడ డివిజన్‌కు నిధులు కేటాయించకుండా మోడీ అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో రైల్వేకు సుమారు రూ.1.48 లక్షల కోట్లు కేటాయించగా విజయవాడ డివిజన్‌కు రావాల్సిన నిధులను కేటాయించకపోవడం విచారకరమన్నారు. అరకొర నిధులను కంటి తుడుపుగా ప్రకటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.కాశీనాథ్, డి.విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

ఎస్‌సి కులధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన వెంకటాయపాలెం శిరోముండనం బాధితులకు ఎస్‌సి కులధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని కోరుతూ మాలమహానాడు, ప్రజాసంఘాల ఆధ్వర్యాన తూర్పుగోదావరి జిల్లా కాకినాడ కలెక్టరేట్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. అంతకుముందు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ధర్నానుద్దేశించి ఆంధ్ర మాలమహానాడు అధ్యక్షులు సిద్ధాంతుల కొండబాబు మాట్లాడారు.

ప్రజ్ఞ

జవాబులు

1.వినోద్‌కుమార్ జైన్
2. దుబాయ్
3. సిరిల్ రమ్‌ఫోసా
4. ఖడ్గ ప్రసాద్ శర్మ ఓలి
5. వైన్‌గంగా

ప్రత్యేక హోదా వచ్చే వరకూ పోరాటం

- వామపక్షాల బంద్‌కు స్పందన వల్లే పాలక, ప్రధాన ప్రతిపక్షం డెడ్‌లైన్లు
- నేటి వామపక్ష సమావేశంలో ఉద్యమ కార్యాచరణ
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు


మైలవరంలో జరిగిన సభలో మాట్లాడుతున్న పి.మధు

ప్రజాశక్తి - మైలవరం (కృష్ణా)

రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చే వరకూ సిపిఎం పోరాడుతూనే ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు స్పష్టం చేశారు. శనివారం ఆయన.. కృష్ణాజిల్లా మైలవరంలో సూరానేని విజయసారథి కాంస్య విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మధు మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా, విభజన హామీలపై వామపక్షాలు మినహా ఇతర పార్టీలు దోబూచులాడాయని అన్నారు. వామ పక్షాలు బంద్‌కు పిలుపు ఇచ్చిన తరువాత, ప్రజల్లో వచ్చిన స్పందన చూశాక ఆ పార్టీల్లో రాజకీయ కాక పెరిగిందని అన్నారు. టిడిపి, వైసిపిలు తమ ఎంపిలు రాజీనామాలు చేస్తాయని డెడ్‌లైన్ ప్రకటించాయని గుర్తు చేశారు. ఆదివారం విజయవాడలో జరిగే సమావేశంలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. విభజన చట్టంలో కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని, విశాఖకు రైల్వేజోన్ తీసుకొస్తామని, భారీ పరిశ్రమలు నెలకొల్పుతామని, యూనివర్శిటీలు, పెద్ద వైద్య కేంద్రాలు ఏర్పాటు చేస్తామనే హామీలతోపాటు ప్రత్యేక హోదా కూడా ఇస్తామని చెప్పారన్నారు. నాలుగేళ్ల నుంచి ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కేవలం ప్రత్యేక హోదాతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు చంద్రబాబునాయుడు, వెంకయ్యనాయుడు ప్రత్యేక హోదా కంటే ప్రత్యేక ప్యాకేజీ వైపే అడుగులు వేశారని, కేవలం వీరిద్దరి అసమర్థత వల్లే ఇప్పటివరకు ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేక హోదాకు నోచుకోలేకపోయిందన్నారు.

ప్రత్యేక హోదా వచ్చేవరకూ తమ పోరాటం ఆగదన్నారు. సభకు సిపిఎం పశ్చిమ కృష్ణా కమిటీ కార్యదర్శివర్గసభ్యులు పగడాల ఆంజనేయులు అధ్యక్షత వహించారు. సభలో సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ బి.ఆర్.తులసీరావు, పశ్చిమ కృష్ణా కమిటీ కార్యదర్శి డి.వి.కృష్ణ, చలువాది మల్లికార్జునరావు, రైతు సంఘం నాయకులు వై.కేశవరావు తదితరులు పాల్గొన్నారు.



ఏలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న జర్నలిస్టులు

విలేకరిపై దాడికి నిరసనగా జర్నలిస్టుల ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ ప్రతినిధి/ఏలూరు అర్బన్

పశ్చిమగోదావరి జిల్లా పోలవరం ప్రజాశక్తి విలేకరి ఆదిశేషుపై విశ్వహిందూ పరిషత్ నేతలు దాడిచేసి సెల్‌ఫోన్ లాక్కోవడాన్ని నిరసిస్తూ శనివారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఆధ్వర్యాన విజయవాడలో ధర్నా నిర్వహించారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ నగర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ లెనిన్ సెంటర్‌లో జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ఎజె) జాతీయ ఉపాధ్యక్షులు కోటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జర్నలిస్టులపై దాడులు పెరిగిపోయాయని, ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదన్నారు. ఎన్ఎజె జాతీయ సంయుక్త కార్యదర్శి ఒ.శాంతిశ్రీ మాట్లాడుతూ.. జర్నలిస్టులపై దాడులను నివారించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. విలేకరిపై విహెచ్‌పి నేతల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండించారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ధర్నాకు మద్దతుగా పాల్గొన్న సిఐటియు పశ్చిమకృష్ణా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ.. జర్నలిస్టులపై దాడులు దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు టి.శ్రీరామ్మూర్తి, షేక్ ఖాజావలి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంబి.నాథన్ తదితరులు పాల్గొన్నారు. ఏలూరులోనూ ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యాన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అదనపు జాయింట్ కలెక్టర్ షరీఫ్‌కు, అదనపు ఎస్‌పి వి.రత్నకు, సమాచారశాఖ ఎడి భాస్కర నరసింహంకు వినతిపత్రాలు అందజేశారు. డిపిఆర్ఒ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఫైర్‌స్టేషన్ సెంటర్, ఇండోర్ స్టేడియం మీదుగా ఎస్‌పి కార్యాలయం వరకూ సాగింది. ఈ సందర్భంగా అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు బిఎం ఆనంద్, ప్రధాన కార్యదర్శి బాలశౌరి, ఉపాధ్యక్షులు పి.గంగరాజు, పలువురు విలేకరులు పాల్గొన్నారు.

ఉత్తరమఠం భూముల రికార్డుల తారుమారు

- తొండంగి తహశీల్దార్ కార్యాలయం ముట్టడి
- రైతులకు సిపిఎం, రైతు, ప్రజాసంఘాల సంఘీభావం

ప్రజాశక్తి - తొండంగి (తూర్పుగోదావరి)

ఉత్తరమఠం భూముల రికార్డులు తారుమారు చేసి 46 ఎకరాలు రికార్డులను ఆన్‌లైన్‌లో మార్పు చేయడాన్ని నిరసిస్తూ తూర్పుగోదావరి జిల్లా తొండంగి తహశీల్దార్ కార్యాలయం వద్ద వందలాది మంది రైతులు శనివారం ధర్నా చేశారు. మండలంలోని పి.అగ్రహారంలో ఉత్తరమఠానికి సంబంధించిన సుమారు 400 ఎకరాల్లో తరతరాలుగా సాగు చేసుకుంటున్న పేదల భూమిని కాజేసేందుకు కొందరు పెత్తందారులు, రెవెన్యూ సిబ్బంది పథకం పన్నారు. ఆ భూముల రికార్డులు రెండు మూడు నెలల క్రితం తారుమారు చేశారు. 46 ఎకరాలను 1బి ఆన్‌లైన్‌లో కొంతమంది పెత్తందార్ల పేరుతో నమోదు చేయించారు. వాటి రికార్డులతో బ్యాంకుల్లో అప్పులు తీసుకునేందుకు శ్రీకారం చుట్టారు. ఈ విషయం తెలుసుకున్న పి.అగ్రహారం రైతులు సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యాన శనివారం తహసీల్దార్ కార్యాలయాన్నీ, పి.అగ్రహారంలోని తొండంగి కెనరాబ్యాంకును ముట్టడించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ట్రాక్టర్లు, వాహనాలలో వచ్చి తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. సిపిఎం తూర్పుగోదావరి జిల్లా (కాకినాడ) కమిటీ కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు కె.సింహాచలం, కరణం విశ్వనాథం రైతులకు మద్దతుగా నిలిచారు. కెఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ తొండంగి మండలం అరాచకాలకు, కుంభకోణాలకు నిలయంగా మారిందన్నారు. పేదలకు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీనిపై తహశీల్దార్ అప్పారావు మాట్లాడుతూ భూముల విషయంలో అవకతవకలు జరిగిన మాట వాస్తవమేనన్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కేంద్ర నిధుల లెక్కలు తేలుస్తాం

6 నుంచి ఢిల్లీలో నిరవధిక ధర్నా - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చొరవతో ఏర్పడిన జెఎఫ్‌సి ఆధ్వర్యాన త్వరలో పోలవరం ప్రాజెక్టుకు, రాష్ట్రానికి ఇచ్చిన నిధుల లెక్కలు తేలుస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. కేంద్రం ఇచ్చామని చెబుతున్న నిధుల లెక్కలు తేలాక బిజెపి, టిడిపి అసలు గుట్టు రట్టవుతుందని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆనం రోటరీ హాలులో జరుగుతున్న సిపిఐ 24వ జిల్లా మహాసభలకు హాజరైన ఆయన శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

విజయవాడలో జెఎఫ్‌సి ఆధ్వర్యాన ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక హోదా కోసం జెఎఫ్‌సి ఆధ్వర్యాన ఢిల్లీలో మార్చి 6 నుంచి నిరవధిక ధర్నా నిర్వహిస్తామని చెప్పారు. చంద్రబాబు, వెంకయ్యనాయుడు కలిసి రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. టిడిపి, బిజెపి ప్రత్యేక హోదా విషయంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నాయన్నారు. దేశ రాజకీయాల్లో కీలకపాత్ర నిర్వహించేందుకు సిపిఎం, సిపిఐ ప్రత్యామ్నాయ పీపుల్స్ అజెండా రూపొందిస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక శక్తులతో కలిసి ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం కృషి చేస్తున్నాయన్నారు. సమావేశంలో సిపిఐ నాయకులు బి.ఓబులేసు, రావుల వెంకయ్య, టి.మధు పాల్గొన్నారు.

6వ పేజీ తరువాయి

172	576/2	170	జరపా బుల్లెమ్మ భర్త సత్యనారాయణ	సీతాఫలం-3 మామిడి-2	ఎసి షీట్ షెడ్, తాటాకు పందిరి, జిఐ షీట్ బాత్‌రూమ్
173	576/2	171	సున్నం శ్రీను తండ్రి రాజు	మామిడి-8,జామ-3, సీతాఫలం-3,బొప్పాయి-1 నిమ్మ-1,కలబంద-1, రామంతి-4,కనకాంబరం -4, కొబ్బరి-1	ఆర్‌సిసి బిల్డింగ్, తాటాకు పాక, తాటాకు పందిరి, జిఐ షీట్ బాత్‌రూమ్
174	576/2	172	కట్టం వీర్రాజు తండ్రి బొడియ్య	వేప-1,మామిడి-7 జామ-4,సీతాఫలం-5 కొబ్బరి-1,బొప్పాయి-2 కరివేపాకు-1	ఎసి షీట్ షైకప్పు వంటపాక
175	576/2	173	కూరం సూర్యచంద్రరావు తండ్రి రాముడు	వేప-2,మామిడి-3, సీతాఫలం-4,జామ-3 నిమ్మ-1, కొబ్బరి-1	ఎసి షీట్ షెడ్, జిఐ షీట్ బాత్‌రూమ్, తాటాకు షెడ్, తాటాకు పందిరి
176	576/2	174	కారం సీతారాముడు తండ్రి గంగులు	వేప-1,మామిడి-2, జామ-1,సీతాఫలం-1	ఆర్‌సిసి బిల్డింగ్, జిఐ షీట్ బాత్‌రూమ్, తాటాకు షెడ్
177	576/2	175	కూరం లక్ష్మణరావు తండ్రి రాముడు	సీతాఫలం-2, బొప్పాయి-2, అరటి-3	ఆర్‌సిసి బిల్డింగ్, జిఐ షీట్ బాత్‌రూమ్, తాటాకు పందిరి
178	576/2	176	కూరం చిరంజీవి తండ్రి సుబ్బారావు	సీతాఫలం-5	ఆర్‌సిసి బిల్డింగ్, ఓపెన్ ఎసి షీట్ షెడ్
179	576/2	177	సోయం గంగరాజు తండ్రి రాముడు	--	ఎసి షీట్ షైకప్పు
180	576/2	178	పూనెం ఆదిలక్ష్మి భర్త సత్యనారాయణ	మామిడి-1,కొబ్బరి-2 మునగ-1	ఆర్‌సిసి బిల్డింగ్, తాటాకు షెడ్, ఎసి షీట్ షైకప్పు జిఐ షీట్ బాత్‌రూమ్
181	576/2	181	కుంజ పోతురాజు తండ్రి లక్ష్మణుడు	--	తాటాకు షైకప్పు

సం/- సిహెచ్.భానుప్రసాద్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం


ఒంగోలు నగరంలో పాదయాత్ర నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

పోర్టు నిర్మాణం కోసం పాదయాత్ర

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

రామాయపట్నంలో పోర్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్రానికి లేఖ పంపాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఒంగోలులో పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ప్రారంభమై కర్నూల్ రోడ్డు, అద్దంకి బస్టాండ్, మస్తాన్‌దర్గా సెంటర్, ట్రంకురోడ్డు, చర్చిసెంటర్ మీదగా కలెక్టరేట్ వరకు జరిగింది. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడుతూ.. రామాయపట్నంలో పోర్టు ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వివక్షను ప్రదర్శిస్తోందని విమర్శించారు. దుగరాజుపట్నంలో పోర్టు ఏర్పాటుకు అనుకూలం కాదని నిపుణుల కమిటీ చెప్పినా ముఖ్యమంత్రి దుగరాజుపట్నంలోనే పోర్టు ఏర్పాటు చేయాలని కోరడం దారుణమైన విషయమన్నారు. జిల్లా అభివృద్ధికి రామాయపట్నం పోర్టు కీలకమని సిపిఎం తూర్పు ప్రకాశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి తెలిపారు. రామాయపట్నం పోర్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యంయల్ నారాయణ మాట్లాడుతూ రామాయపట్నం పోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుతగలడం సమంజసంగా లేదని విమర్శించారు. సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు లలితకుమారి మాట్లాడుతూ రామాయపట్నం పోర్టుకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉందన్నారు.


పాతపద్ధతిలోనే రైల్వే పోస్టుల్ని భర్తీ చేయాలి

నోటిఫికేషన్‌ను సవరించాలి
డివైఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైల్వే శాఖ విడుదల చేసిన గ్రూపు సి,డి పోస్టుల్ని పాత పద్ధతిలోనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి రామన్న, ఎం సూర్యారావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రూపు సి,డి పోస్టులకు ఇప్పటి వరకు పదో తరగతి, ఐటిఐ అభ్యర్థులు అన్ని పోస్టులకూ అర్హులుగా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో నాలుగు పోస్టులకు మినహా మిగతా అన్ని పోస్టులకు ఐటిఐ అభ్యర్థులు మాత్రమే అర్హులుగా ప్రకటించిందని పేర్కొన్నారు.

దీనివల్ల దేశ మొత్తమ్మీద కోట్ల మంది నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్‌ను సవరించి పదో తరగతి అర్హతతో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తానన్న మోడీ, ఈ నాలుగేళ్లలో ఇచ్చిన ఏకైక నోటిఫికేషన్ ఇది అని తెలిపారు.రైల్వేలో 2014 నాటికి 7.21లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. కేవలం 88వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇచ్చిందని వివరించారు. వయోపరిమితి కూడా కుదించిందని, గతంలో 30,33 ఏళ్లు ఉంటే ఇప్పుడు 28,31 ఏళ్లకు కుదించిందని తెలిపారు. దీనివల్ల నిరుద్యోగులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. అభ్యర్థుల మనోవేదనను గుర్తించి వెంటనే నోటిఫికేషన్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.


బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు, ఖాతాదారులు

ఎఫ్‌ఆర్‌డిఐ బిల్లును రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-యలమంచిలి(పశ్చిమగోదావరి)

ఎఫ్‌ఆర్‌డిఐ బిల్లును కేంద్రప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం ఏనుగువానిలంక ఎస్‌బిఐ బ్రాంచి వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. బడాబాబుల నుంచి బకాయిలు వసూలు చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దేవ సుధాకర్ మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన ఎఫ్‌ఆర్‌డిఐ బిల్లుపై ఆందోళనతో ఖాతాదారులు డిపాజిట్ చేసిన సొమ్మును వెనక్కి తీసుకుంటున్నారని తెలిపారు. అన్ని బ్యాంకుల్లోనూ నగదు నిల్వలు భారీగా తగ్గాయని, ఎటిఎంల్లో నగదు లేక ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇప్పటికైనా కేంద్రం ఎఫ్‌ఆర్‌డిఐ బిల్లును రద్దు చేసి, బకాయిలు చెల్లించని బడాబాబులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం బ్యాంకు మేనేజర్ పి.వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. వైసిపి మండల నాయకులు నారిన వెంకటేశ్వరరావు, ఏనుగువానిలంక ఎంపిటిసి సభ్యులు పాలపర్తి ఇమ్మానియేలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాసవరపు సుబ్బారావు, పలువురు బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

బోగీలపై రిజర్వేషన్ చార్టులకు చెల్లు

న్యూఢిల్లీ : రైలు బోగీలపై ఇకనుంచి రిజర్వేషన్ల చార్టులను అంటించకూడదని భారత రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. పైలట్ ప్రాజెక్టుగా ఆరు నెలల పాటు ఈ విధానాన్ని అమలు చేయనున్నట్టు శనివారం వెల్లడించింది. ఏ1, ఏ, బీ స్టేషన్ల పరిధిలోని రైళ్ల బోగీలన్నింటిపై మార్చి 1 నుంచి రిజర్వేషన్ చార్టులను అంటించబోమని స్పష్టం చేసింది. ఎలాగు రైల్వేస్టేషన్లలో ప్లాస్మా తెరలపై రిజర్వేషన్ చార్టులను ప్రదర్శిస్తున్నందున బోగీలపై ప్రత్యేకంగా పేపర్ చార్టులను అంటించాల్సిన అవసరం లేదని రైల్వే శాఖ భావిస్తున్నది. ఆదాయాన్ని ఆధారంగా చేసుకొని రైల్వేస్టేషన్లను ఏ1, ఏ, బీ, సీ, డీ, ఈ, ఎఫ్ కేటగిరీలుగా వర్గీకరించారు. తెలంగాణ, ఏపీలో ఏ1, ఏ, బీ కేటగిరీ కింద 34 రైల్వే స్టేషన్లు ఉన్నాయి.

అధినేతల భేటీ

న్యూఢిల్లీలోని శనివారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో సమావేశమైన ఇరాన్ అధ్యక్షులు హస్సన్ రౌహాని



భారత్-ఇరాన్‌ల మధ్య 9 ఒప్పందాలు

న్యూఢిల్లీ : భారత్-ఇరాన్‌ల మధ్య శుక్రవారం 9 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్-ఇరాన్‌ల మధ్య సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఇరాన్ అధ్యక్షుడు హస్సన్ రౌహానిల మధ్య విస్తృత చర్చలు జరిగిన తరువాత ఒప్పందాలపై ఇరు పక్షాలు సంతకాలు చేశాయి. భద్రత, వాణిజ్యం, ఇంధన రంగాలలో ఒప్పందాలు జరిగాయి. ప్రాంతీయ అభివృద్ధి కూడా ఇరువురు నేతల మధ్య చర్చకు వచ్చింది. రౌహాని శుక్రవారం సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. అంతకు ముందు హైదరాబాద్ సందర్శించి అక్కడ కుతుబ్ షాహి మసీదు వద్ద ప్రార్థనలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లు శనివారం రాష్ట్రపతి భవన్ వద్ద రౌహానికి స్వాగతం పలికారు. ఇరువురు నేతల మధ్య చర్చలు ముగిసిన తరువాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రౌహాని మాట్లాడుతూ చీటికి, మాటికి తలెత్తుతున్న ప్రాంతీయ ఘర్షణలను దౌత్య, రాజకీయ చొరవతో పరిష్కరించుకోవాలని రౌహాని చెప్పారు. వ్యూహాత్మకంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన చాబ్‌హర్‌పోర్టును అభివృద్ధి చేయడంలో రౌహాని కృషిని మోడీ ప్రశంసించారు. ఉగ్రవాదం, తీవ్రవాదాలపై పోరాడాలన్న కృతనిశ్చయంతో ఉన్నట్లు రౌహాని చెప్పారు. రెండు దేశాల మధ్య జరిగిన ద్వైపాక్షిక ఒప్పందాలకు సంబంధించిన వివరాలను ప్రధాని మోడీ ఈ సందర్భంగా వివరించారు. అనుసంధానంతో సహా కీలక రంగాలలో రెండు దేశాలు సహకారాన్ని ఎలా కోరుకుంటున్నాయన్న విషయాన్ని రౌహాని పర్యటన వెల్లడించిందని ఆయన చెప్పారు. ఉగ్రవాదం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ఇతర సమస్యలపై నేతలిద్దరి మధ్య చర్చ జరిగింది.



ఎన్నికల సామాగ్రి తీసుకువెళ్ళుతున్న సిబ్బంది

అది అసాధారణ చర్య

పరిశీలకుని నియామకంపై ఇసికి సిపిఎం మెమోరాండం

న్యూఢిల్లీ : బిజెపితో సత్సంబంధాలు కలిగియున్న వ్యక్తిని త్రిపురలో ప్రత్యేక పరిశీలకుడిని నియమించడంపై సిపిఎం ఆందోళన వ్యక్తం చేసింది. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎస్.రామ చంద్రన్ పిళ్ళై, బృందాకరత్‌తో కూడిన సిపిఎం ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్ ఓపి రావత్‌ను కలిసి దీనిపై మెమోరాండం సమర్పించింది. ఐటిబిపి డైరెక్టర్ జనరల్ ఆర్.కె.పంచానందను ఈ నెల 18న జరగనున్న త్రిపుర అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడిగా నియమించడాన్ని అసాధారణ చర్యగా సిపిఎం పేర్కొంది. పైగా పంచానంద ప్రధాన ఎన్నికల కమిషనర్ చాంబర్‌లోనే రాష్ట్ర బిజెపి అధ్యక్షుడితో రహస్యంగా సమావేశం కావడాన్ని త్రిపుర స్థానిక టివి చానెళ్ళు ప్రసారం చేశాయని, ఇది త్రిపుర ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించిందని ఆ మెమోరాండంలో పేర్కొన్నారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకుని, ప్రజలకు వివరణ ఇవ్వాలని సిపిఎం కోరింది. దీనిపై ప్రధాన ఎన్నికల కమిషనర్ స్పందిస్తూ, కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించిన విధంగా ప్రత్యేక పరిశీలకుని నియామకం, ఆయన కార్యకలాపాల పరిధి గురించి తెలియచేస్తూ అన్ని రాజకీయ పార్టీలకు రాతపూర్వకంగా సమాచారం అందిస్తామని ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

మోడీ ఒత్తిడితోనే ఎఐఎడిఎంకె విలీనం

తమిళనాడు ఉప ముఖ్యమంత్రి పన్నీరుసెల్వం

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ ఒత్తిడి తెచ్చిన కారణంగానే ఎఐఎడిఎంకెలోని వర్గాల మధ్య విలీనం జరిగిందని తమిళనాడు ఉప ముఖ్యమంత్రి పన్నీరు సెల్వం వెల్లడించారు. మోడీ వత్తిడి మేరకే పళనిస్వామి వర్గంతో తాను విలీనానికి అంగీకరించినట్లు శనివారం ఆయన తెలిపారు. 'ఎఐఎడిఎంకెలోని వర్గాలు విలీనమై పార్టీని రక్షించుకోవాలని మోడీ సూచించారు. దీనికి అంగీకరించాను, అయితే మంత్రి పదవి చేపట్టడానికి ఇష్టపడలేదు. పార్టీ , పదవికే పరిమితం కావాలని, రాజకీయాల్లో కీలకంగా కొనసాగాలని చెప్పారు' అని తేని జిల్లా కేంద్రంలో జరిగిన ఎఐఎడిఎంకె పార్టీ సమావేశంలో పన్నీరు సెల్వం తెలిపారు. అలాగే జయలలిత మృతి తరువాత తాను అనేక వేధింపులు ఎదుర్కొన్నట్లు పన్నీరు సెల్వం తెలిపారు. 'జయలలిత మృతి తరువాత నేను అనేక సమస్యలు, వేధింపులు ఎదుర్కొన్నాను. నా స్థానంలో మరొకరు ఉంటే ఆ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకునేవారు. 'అమ్మ' కారణంగానే నేను వేధింపులు భరించాను' అని ఆయన తెలిపారు. గత ఏడాది ఫిబ్రవరిలో తిరుగుబాటు చేసిన పన్నీరు సెల్వం, ఎఐఎడిఎంకెను చీల్చడానికి కూడా ప్రయత్నించారు. సుమారు ఆరు నెలల పాటు పోటీ శిబిరం నడిపిన అనంతరం పళని వర్గంతో విలీనానికి అంగీకరించారు. దీంతో పళినిస్వామి ముఖ్యమంత్రి కాగా, పన్నీరు సెల్వం ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాగా, ఎఐఎడిఎంకె ప్రత్యర్థి వర్గాల విలీనానికి బిజెపి ఆశీస్సులు ఉన్నాయని, అప్పట్లోనే వార్తలు వెలువడ్డాయి. . తాజాగా పన్నీరు వ్యాఖ్యలతో అవి వాస్తమని రుజువయ్యాయి.

కాంగ్రెస్ గూటికి అరవింద్ సింగ్ లవ్లీ



న్యూఢిల్లీ : అరవింద్ సింగ్ లవ్లీ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారని శనివారం ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ చీఫ్ అజయ్ మాకెన్ తెలిపారు. ఏప్రిల్ 2017లో ఆయన కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరారు. శనివారం తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. లవ్లీ కుటుంబం కూడా తొలి నుండి కాంగ్రెస్‌తోనే ఉంది. 20 నియోజకవర్గాలను లవ్లీ ప్రభావితం చేయగలరని తెలిపారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో లవ్లీ తిరిగి కాంగ్రెస్‌లో చేరడం వల్ల కాంగ్రెస్ బలోపేతం అవుతుందనే ఆశాభావాన్ని అజయ్‌మాకెన్ వ్యక్తం చేశారు. దీనిపై లవ్లీ స్పందిస్తూ తాను బిజెపిలో చేరే సమయంలో సరైన నిర్ణయం తీసుకోలేదని, మాకెన్‌తో చర్చించిన అనంతరం కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. దీనిపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ మాట్లాడుతూ లవ్లీ తిరిగి కాంగ్రెస్‌లో చేరడం మంచి పరిణామం అన్నారు. గతేడాది ఏప్రిల్‌లో బిజెపిలో చేరిన లవ్లీ కార్పొరేషన్‌లో టికెట్ల పంపిణీలో అవినీతి ఆరోపణలకు పాల్పడ్డారని విమర్శలు ఎదుర్కొనడంతో అప్పట్లో కాంగ్రెస్ అతన్ని బహిష్కరించింది.

మానవ మృగానికి నాలుగు మరణశిక్షలు

- పాక్‌లోని లాహోర్ న్యాయస్థానం తీర్పు

లాహోర్: ఏడేండ్ల చిన్నారిని అపహరించి అత్యంత దారుణంగా ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టి కిరాతకంగా హత్య చేసిన ఓ దుర్మార్గుడికి పాకిస్థాన్‌లోని లాహోర్ న్యాయస్థానం నాలుగు మరణశిక్షలు విధించింది. పాక్‌లో సంచలనం సృష్టించిన చిన్నారి జైనాబ్(7) లైంగికదాడి కేసును విచారించిన యాంటీ టెర్రరిజం కోర్టు(ఏటీసీ) శనివారం సంచలన తీర్పును ఇచ్చింది. పాపపై అత్యాచారానికి ఒడిగట్టిన 23ఏండ్ల ఇమ్రాన్ అలీకి నాలుగు మరణశిక్షలు విధిస్తున్నట్టు ప్రకటించింది. అపహరణ, హత్య, అత్యాచారం, ఉగ్రవాద చర్యల కింద నాలుగు మరణశిక్షలు విధించింది. వీటితో పాటు చిన్నపిల్లతో అత్యంత దారుణంగా ప్రవర్తించినందుకు గాను మరో జీవిత ఖైదును విధించింది. అంతేకాదు.. చిన్నారి మృతదేహాన్ని చెత్తలో పడేసినందుకు అదనంగా మరో ఏడేండ్ల జైలు శిక్షను విధిస్తున్నట్టు ఏటీసీ ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. ఇంకా అతడు రూ.32లక్షలు జరిమానా కూడా కట్టాల్సిందిగా న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. తీర్పును సవాలు చేస్తూ ఎగువ కోర్టుకు వెళ్లేందుకు దోషి అలీకి న్యాయస్థానం 15రోజుల గడువు ఇచ్చింది. కసూర్ ప్రాంతానికి చెందిన జైనాబ్ జనవరి 4న అపహరణకు గురైంది. ఐదు రోజుల తర్వాత ఆమె ఇంటికి సమీపంలోని డంపింగ్ యార్డులో అత్యంత విషాద పరిస్థితిలో విగతజీవిగా పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. ఈ కేసు పాక్‌లో సంచలనం సృష్టించింది. జైనాబ్ కేసును పాక్ నిర్భయగా కూడా అభివర్ణించారు. జైనాబ్ ఘటనను నిరసిస్తూ పాక్‌కు చెందిన ఓ ప్రముఖ టెలివిజన్ వ్యాఖ్యాత తన రెండేళ్ల కూతురుని ఒడిలో కూర్చొబెట్టుకొని వార్తలు చదివిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారాయి. ఈ ఘాతుకానికి పాల్పడిన వ్యక్తిని ఉరితీయాలంటూ కసూర్ గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అక్కడ పోలీస్ స్టేషన్‌పై ఆందోళనకారులు దాడి చేయడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల ఘటనలో ముగ్గురు ప్రాణాలు కూడా కోల్పోయారు. జైనాబ్‌పై అత్యంత క్రూరంగా హత్యాచారానికి పాల్పడిన నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ఎట్టకేలకు పాపపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని ఇమ్రాన్ అలీగా గుర్తించారు. జనవరి 23న అతడ్ని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి దాదాపు 52 మంది సాక్షులను కోర్టు విచారించింది.

తెరపైకి కాంగ్రెస్ నేతల పేర్లు

అభిషేక్ సింఘ్వి భార్య, కుమారుల ప్రమేయముందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపణ

- యుపిఎ పాలనలోనే అండర్ టేకింగ్ లెటర్ జారీ
- పరువునష్టం దావా వేస్తా : హెచ్చరించిన అభిషేక్ సింఘ్వి



న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వ హయాంలోనే పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) స్కామ్ చోటు చేసుకున్నదని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ఆరోపించారు. పిఎన్‌బి స్కామ్ ప్రధాన నింది తుడైన నిరవ్ మోడీతో కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి కుటుంబ సభ్యులు వ్యాపార లావాదేవీలు కలిగి ఉన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ 2013లో జరిగిన నిరవ్ మోడీ కంపెనీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారని బిజెపి చేసిన ఆరోపణలనే ఆమె చేశారు. నిరవ్ మోడీ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాదాపు ఆరు నెలలు వ్యాపారం చేయలేదన్న వాస్తవాన్ని మరిచిపోయి రాహుల్ గాంధీ దాని ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.

"ఫైర్ స్టార్ డైమండ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ నిరవ్ మోడీ కంపెనీలలో ఒకటి. అద్వైత హోల్డింగ్స్ నుంచి వారు దానిని తీసుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి భార్య అనితా సింఘ్వి 2002 నుంచి అందులో వాటాదారుగా ఉన్నారు." అని సీతారామన్ ఆరోపించారు. అనితా సింఘ్వి, అవిష్కర్ సింఘ్వి డైరెక్టర్లుగా ఉన్న అద్వైత హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ముంబయిలోని నీరవ్ మోడికి చెందిన నగల కంపెనీకి అద్దెకిచ్చారని ఆమె తెలిపారు. రెండు కంపెనీలు కూడా రుణ లావాదేవీలు జరిపాయన్నారు. వారితో స్పష్టమైన సంబంధాలున్నాయన్న విషయాన్ని మరిచిపోయి కాంగ్రెస్ పార్టీ బిజెపివైపు వేలెత్తి చూపుతున్నదన్నారు. కాంగ్రెస్ పాపానికి ఒడిగట్టిందన్నారు. 2011 నుంచి స్కామ్‌కు పాల్పడిందని ఆరోపించారు. అవినీతిని అనుమతించేది లేదంటూ ప్రధాన మంత్రి మోడీ చెప్పినవిషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తుకు తెచ్చారు. తప్పుడు పనులు చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు మోడీ ప్రభుత్వం వెనుకాడదన్నారు.

యుపిఎ ప్రభుత్వ హయాంలోని అవినీతి అధికారులు నిరవ్ మోడీ కంపెనీకి అండర్ టేకింగ్ లెటర్ జారీ చేశారని ఆమె అన్నారు. వాస్తవానికి అండర్‌టేకింగ్ లెటర్ 90 రోజులు మాత్రమే విలువ కలిగి ఉంటుందని, అయితే దాని గడువును పొడిగిస్తూ పదేపదే రుణాలు మంజూరు చేశారని ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారం అధికారికంగా సాగే బ్యాంకింగ్ వ్యవస్థలోకి రాని కారణంగా ఈ మోసాన్ని వెంటనే గుర్తించలేక పోయారన్నారు. మోసాన్ని గుర్తించిన వెంటనే ప్రభుత్వం తగిన చర్య తీసుకున్నదన్నారు. ఈ సందర్భంగా ఆమె తన పార్టీ చేసిన అభియోగాలనే పునరుద్ఘాటించారు. యుపిఎ హయాంలో నిరవ్ మోడీ కంపెనీకి ఇచ్చిన రుణాలను మళ్ళీ ఇవ్వాలన్న ప్రతిపాదనలపై అలహాబాద్ బ్యాంక్‌కు ప్రభుత్వం నియమించిన డైరెక్టర్ అభ్యంతరం తెలిపారని ఆమె అన్నారు.



పరువు నష్టం దావా వేస్తా : అభిషేక్ సింఘ్వి

కేంద్ర మంత్రి సీతారామన్ చేసిన ఆరోపణలను సింఘ్వి తోసిపుచ్చారు. నిరవ్ మోడీకి చెందిన కంపెనీలతో తనకు గాని, తన కుటుంబ సభ్యులకు గాని ఎటువంటి సంబంధం లేదన్నారు. ఆ కంపెనీల నుంచి తామెటువంటి ప్రయోజనం పొందలేదన్నారు. అద్వైత హోల్డింగ్స్ యాజమాన్యంలో ఉన్న కమల మిల్స్‌కు నిరవ్ మోడి కంపెనీ అద్దె కంపెనీ అని, అద్వైత హోల్డింగ్స్‌కు తన భార్య, కుమారులుడైరెక్టర్లుగా ఉన్నారని సింఘ్వి ట్వీట్ చేశారు. పరేల్ వద్ద అద్వైత హోల్డింగ్స్‌కు వాణిజ్య పరమైన ఆస్తి ఉందన్నారు. చాలా సంవత్సరా లక్రితం ఫైర్‌స్టోన్ కంపెనీ దీనికి అద్దె చెల్లించిందన్నారు. అద్దె ఒప్పందం డిసెంబరు 2017తో ముగిసిందని ఆయన చెప్పారు. బిజెపి చౌకబారు రాజకీయాలకు పాల్పడుతున్నదన్నారు. చాలా పేలవమైన తప్పుడు ఆరోపణలు చేసిన నిర్మలా సీతారామన్, ఆమె సహచరులపై పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు.

మధురైలో ఘాతుకం

చెన్నై : పెళ్లికి అంగీకరించలేదన్న కారణంలో బాలికపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన శుక్రవారం సాయంత్రం మధురైకు సమీపం లోని తిరుమంగళమ్ అనే ప్రాంతంలో చోటు చేసుకుంది. గాయపడిన బాలికను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం 22ఏళ్ల బాలమురుగన్ 14 ఏళ్ల బాలికను కొంతకాలంగా వేధిస్తున్నట్లు తెలిపారు. కొన్ని రోజుల కిందట ఆమె ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడని, దీంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అతనిపై లైంగిక వేధింపుల చట్టం 2012 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి, అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. అయితే బాల మురుగన్ బెయిల్‌పై తిరిగివచ్చాడని, శుక్రవారం సాయంత్రం స్కూలు నుంచి తిరిగి వస్తున్న బాలికను ఆపి ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు అధికారులు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నాడని, అతనిని గాలించడం కోసం ప్రత్యేక బృందాలను పంపినట్లు తెలిపారు.

ఢిల్లీ విద్యార్థులపై ఎఫ్ఐఆర్

న్యూఢిల్లీ : జవహర్‌లాల్ యూనివర్శిటీలో శనివారం పరిపాలనా బ్లాకు ముందు నిరసన వ్యక్తం చేసిన వారిపై వసంత్‌కుంజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. స్కాలర్‌షిప్పులు, ఫెలోషిప్పులు పొందటానికి 75 శాతం హాజరు తప్పనిసరి నిబంధనను వెనక్కు తీసుకోవాలని విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. దీనిపై వైస్ చాన్సలర్ ఎం జగదీష్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. అయితే తాము విసితో మాట్లాడేందుకు మాత్రమే వెళ్లామని, ఎవరినీ అడ్డుకోలేదని విద్యార్థి సంఘం నేత గీత తెలిపారు. అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఎవరిపాపం ఎంత?

న్యూఢిల్లీ : బ్యాంకింగ్ చరిత్రలోనే అతి పెద్ద స్కాంగా పేర్కొంటున్న నీరవ్‌మోడీ కుంభకోణం రాజకీయంగానూ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ స్కాంకు మీరు కారణమంటే మీరే కారణమని కాంగ్రెస్, బిజెపిలు ఆరోపణలకలు దిగుతున్నాయి. నీరవ్‌మోడీ సమీపబంధువైన మెహుల్ చోక్షికి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఉన్న సన్నిహిత సంబంధాలను కాంగ్రెస్ పార్టీ ప్రస్తావించింది. ఆ సంబంధాల కారణంగానే సకుటుంబంగా నీరవ్ విదేశాలకు పారిపోగలిగారని ఆ పార్టీ ఆరోపించింది. సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదుచేయడానికి ఒక్కరోజు ముందు నీరవ్‌మోడీ ప్రధానిని కలిశారని ఆ పార్టీ ఆరోపించింది. మరోవైపు ఈ మొత్తం కుంభకోణానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని బిజెపి ఆరోపించింది. 'నీరవ్‌మోడీ విదేశాలకు వెళ్లిపోయి ఉండవచ్చు. కానీ దోషులను శిక్షించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది' అని అన్నారు. ఈ ఆరోపణలు ఎలా ఉన్నప్పటికీ ఇప్పటివరకు లభ్యమైన ఆధారాలు ఏమి చెబుతున్నాయి?

కాంగ్రెస్ హయంలో ప్రారంభం... బిజెపి పాలనలో విస్తృతి

అలహాబాద్ బ్యాంకు మాజీ డైరక్టర్ దినేష్ దూబె చెబుతున్న సమాచారం ప్రకారం కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వ హయంలో ప్రారంభమైన ఈ కుంభకోణం నరేంద్రమోడీ సర్కారు హయంలో పతాకస్థాయికి చేరుకుంది. ఈ కుంభకోణంలోని ఒక భాగాన్ని ప్రశ్నించినందుకు దినేష్‌దూబె తన ఉద్యోగాన్ని 2013లో వదులుకోవాల్సివచ్చింది. అప్పట్లో నీరవ్‌మోడీ సమీప బంధువు మెహుల్ చోక్షికి గీతాంజలికి పెద్దమొత్తంలో రుణాలు ఇవ్వడాన్ని దినేష్‌దూబె తప్పుపట్టారు. తాజాగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 'యుపిఎ ప్రభుత్వంలో జరిగినదానికి పదింతలు ఎక్కువగా మోడీ హయంలో జరిగింది' అని చెప్పారు.

2016లో ప్రధాని కార్యాలయానికి లేఖ

బెంగళూరుకు చెందిన హరిప్రసాద్ అనే వ్యాపారవేత్త పంజాబ్ నేషనల్ బ్యాంకుకు పొంచి ఉన్న ప్రమాదాన్ని, దానిలో నీరవ్‌మోడీ పాత్రను వివరిస్తూ ప్రధాని కార్యాలయానికి సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో కింగ్‌ఫిషర్ అధినేత విజయ్‌మాల్యా దేశం విడిచి పారిపోయిన తీరును ప్రస్తావించిన హరి ప్రసాద్ అదే విధంగా నీరవ్‌మోడీ కూడా పరారయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. 'నీరవ్‌మోడీ, మెహుల్ చోక్షిలు కలిసి 9872 కోట్లకుపైగా రుణాలు తీసుకున్నారు. కానీ వారి ఆస్తుల కన్నా ఇది చాలా ఎక్కువ. వీరు దేశం విడిచివెడితే బ్యాంకింగ్ రంగంపై తీవ్ర ప్రభావం పడుతుంది' అని ఆయన హెచ్చరించారు. దీనికి సంబంధించిన ఆధారాలను కూడా ఆయన పిఎంఒకు అందచేశారు. అయినా, ప్రభుత్వంలో చలనం కనిపించలేదు. ఫలితంగా నీరవ్‌మోడీ దేశం నుండి పరారుకాగలిగారు. 2016లో కేంద్రంలో ఉన్నది నరేంద్రమోడీ ప్రభుత్వమే!

2017లో అత్యధిక ఎల్ఓయులు : సిబిఐ

సిబిఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం 11వేల కోట్లకు పైగా ఉన్న ఈ కుంభకోణంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు అత్యధిక అవగాహన పత్రాలు (లెటర్ ఆఫ్ అండర్ స్టాడింగ్-ఎల్ఓసి) 2017లో జారీ అయ్యాయి. ఈ మొత్తం వ్యవహారంలో 151 ఎల్ఓసిలు పంజాబ్ నేషనల్ బ్యాంకుకు, నీరవ్‌మోడీకి మధ్య కుదరగా వాటిలో 148 ఎల్ఓసిలు 2017లో చేసుకున్నారని సిబిఐ పేర్కొంది. 2017లో అధికారంలో ఎవరున్నారో తెలిసిందే కదా.

వివాహ వేడుకలో అపశృతి

- గ్యాస్ సిలిండర్ పేలి ఆరుగురు మృతి
- కుప్పకూలిన భవనం
- శిథిలాల కింద 13 మంది !



జైపూర్: రాజస్తాన్‌లోని అజ్మీర్ జిల్లాలో ఓ హోటల్లో గ్యాస్ సిలిండర్ పేలడంతో తొమ్మిది మంది మృతిచెందారు. మరో ఐదుగురు గాయపడ్డారు. సిలిండర్ పేలుడు ధాటికి హోటల్ భవనం కుప్పకూలిపోయింది. శిథిలాల కింద 13 మంది ఉండొచ్చని అజ్మీర్ కలెక్టర్ గౌరవ్ గోయల్ తెలిపారు. మృతి చెందిన వారిలో ఇద్దరు మహిళలు, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం అజ్మీర్ జిల్లా బేవర్‌లోని ఓ హోటల్‌లో వివాహ వేడుకకు ఏర్పాట్లు చేసుకున్నారు. శనివారం తెల్లవారుజామున వంట వండుతతుండగా గ్యాల్ లీకై మంటలు చెలరేగాయి. దీంతో సిలిండర్లు పేలాయి. ఈ ప్రమాదంలో భవనం కూలిపోయింది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

భూ కేటాయింపుల్లో జాప్యంతో దళిత కార్యకర్త ఆత్మహత్య

గాంధీనగర్ : గుజరాత్ ప్రభుత్వం భూ కేటాయింపుల్లో జాప్యం చేయడాన్ని నిరసిస్తూ పఠాన్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దళిత కార్యకర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ దళిత కార్యకర్త, రిటైర్డ్ రెవిన్యూ క్లర్క్ వెంకర్ శుక్రవారం మృతి చెందాడు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వెంకర్ అనే దళిత కార్యకర్తను అపోలో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. తీవ్రమైన కాలిన గాయాలతో శుక్రవారం రాత్రి 10:00 గంటలకు వెంకర్ మృతి చెందినట్లు ఆసుపత్రి అధికారి సందీప్ జోషి తెలిపారు.

మూడు సంవత్సరాల క్రితం ఒక ప్రభుత్వం పథకంలో భాగంగా భూమి కేటాయించాలని డిమాండ్ చేస్తూ పఠాన్ జిల్లాలోని దుధ్కా గ్రామానికి చెందిన దళితులు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించారు. వీరు ప్రభుత్వానికి కొంత నగదును కూడా చెల్లించారు. వీరిలో ఒక కార్యకర్త ఆత్మహత్య ప్రయత్నం చేశారు. భూ కేటాయింపుపై గ్రామస్తులు జనవరి 17న ముఖ్యమంత్రి విజయ్ రూపానీకి వినతి పత్రం కూడా ఇచ్చారు. ఈ సమయంలో ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. అయితే ప్రభుత్వం ఏ మాత్రం స్పందించలేకపోవడంతో జిల్లా కార్యాలయం ముందు వెంకర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

కాగా, అతని మృతిపై న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేస్తే అహ్మదాబాద్- మెహ్సానా జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని రాష్ట్రీయ దళిత్ అధికార్ మంచ్ (ఆర్‌డిఎంఎ) హెచ్చరించింది. దీనిపై ప్రత్యేక బృందంతో విచారణ జరిపించాలని ఆర్‌డిఎఎం కన్వీనర్, ఎమ్మెల్యే జిగ్నేష్ మేవాని డిమాండ్ చేశారు. 'మా హక్కు ప్రకారం మా భూమిని కోరుతున్నాం. దీనిని ఒక నిజమైన సమస్యగా ప్రభుత్వం గుర్తించాలి' అని జిగ్నేష్ అన్నారు.

లింగ వివక్ష

లింగ నిష్పత్తిలో పెరుగుతున్న అసమానతలు

- గుజరాత్‌లో దయనీయ పరిస్థితులు
- నిటి ఆయోగ్ రిపోర్టులో వెల్లడి



న్యూఢిల్లీ: దేశంలోని 17 పెద్ద రాష్ట్రాల్లో జనన లింగ నిష్పత్తిలో అసమానతలు అధికమవుతున్నట్టు నిటి ఆయోగ్ రిపోర్టు వెల్లడించింది. గుజరాత్‌లో ఈ అసమానత అధికంగా ఉన్నట్టు తెలిపింది. పిండనిర్ధారిత అబార్షన్‌ల నియంత్రణను సమీక్షించుకోవాల్సిన అవసరమున్నదని ఈ నివేదిక నొక్కి చెప్పింది. రిపోర్టు ప్రకారం..గుజరాత్‌లో 1000మంది బాలుర జననాలకు గాను 854 బాలికల జననాలు 2013-15 ఏడాదిలో నమోద య్యాయి. అయితే బేస్ ఇయర్ 2012-14 ఏడా దిలో బాలికల జననాలు 907గా ఉండేవి. దీంతో అత్యధికంగా 53 పాయింట్లకు దిగజారి లింగ నిష్పత్తి సమానత్వంలో గుజరాత్ అధమస్థానంలో ఉన్నది. ఈ అసమానతల్లో తర్వాతి స్థానాల్లో 35 పాయింట్లతో హర్యానా, 32 పాయింట్లతో రాజస్థాన్, 27 పాయింట్ల ఉత్తరాఖండ్, 18పాయింట్లతో మహారాష్ట్ర ఉన్నాయి. పిండ నిర్ధారణ, అబార్షన్‌లను నియంత్రించే పీసీపీఎన్‌డీటీ యాక్ట్ 1994 చట్టాన్ని రాష్ట్రాలు పటిష్ఠంగా అమలు చేయాలని రిపోర్టులో సూచించింది. అలాగే ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలిపేందుకు తగిన కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నది. జనన లింగ నిష్పత్తిలో అసమానత అబార్షన్‌ల పెరుగుదలను సూచిస్తుందని వివరించింది. నీతి అయోగ్ "హెల్దీ పాయింట్స్, ప్రోగ్రెసివ్ ఇండియా' పేరుతో విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం.. గుజరాత్‌లో లింగ నిష్పత్తి సమానత్వంలో 2012-2014 (బేస్ ఇయర్) నుంచి 2012-2015లో (రిఫరెన్స్ ఇయర్) 53 పాయింట్లకు క్షీణించిందని నివేదిక తెలిపింది. ఆ తరువాత స్థానాల్లో వరుసగా హర్యానా (35 పాయింట్లు), రాజస్థాన్ (32 పాయింట్లు), ఉత్తరాఖండ్ (27 పాయింట్లు) మహారాష్ట్ర (18 పాయింట్లు) హిమాచల్ ప్రదేశ్ (14 పాయింట్లు), చత్తీస్‌గఢ్ (12) పాయింట్లు, కర్నాటక (11 పాయింట్లు) క్షీణించింది.

సంక్షిప్తం

అవినీతి అధికారికి మేనకా గాంధీ చీవాట్లు

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని ఒక అవినీతి అధికారికి చీవాట్లు పెడుతూ కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి మేనకా గాంధీ కెమెరాకు చిక్కారు. ఆ అధికారి లావుగా ఉండటంపై కూడా హాస్యమాడారు. ఆ అధికారి అవినీతికి పాల్పడుతున్నాడని కొంతమంది చేసిన ఫిర్యాదు మేరకు ఆమె స్పందించారు. ఈ సంఘటన అక్కడి వారిని దిగ్భ్రాంతికి గురిచేసింది.

చేపల మార్కెట్లో ఆత్మాహుతి దాడి 20మంది మృతి

మైదుగురి (నైజీరియా) : ఉత్తర నైజీరియాలో రద్దీగా వున్న చేపల మార్కెట్లో ముగ్గురు ఆత్మాహుతి బాంబర్లు తమని తాము పేల్చుకోవడంతో 20మంది మరణించారని, పలువురు గాయపడ్డారని పోలీసులు శనివారం తెలిపారు. బాంబర్లు అందరూ కూడా మహిళలుగా భావిస్తున్నారు. రాజధాని మైదుగురికి వెలుపల కొండుగ చేపల మార్కెట్‌లో రాత్రి పూట ఈ దుర్ఘటన సంభవించిందని బార్నో రాష్ట్ర పోలీసు ప్రతినిధి తెలిపారు.

బీహార్‌లో మళ్లీ మాస్ కాపీయింగ్

పాట్నా : రాష్ట్ర వ్యాప్తంగా 12వ తరగతి పరీక్షలలో సుమారు వెయ్యిమంది విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడటంతో పరీక్షల నుండి డీబార్ చేసినట్లు అధికారులు వివరించారు. ఫిబ్రవరి ఆరు నుండి మొదలైన 12వ తరగతి పరీక్షలు శుక్రవారంతో ముగిసాయని బీహార్‌లోని పాఠశాల పరీక్షల నిర్వహణ బోర్డు (బిఎస్ఇబి) అధికారి ఆనంద్ కిషోర్ తెలిపారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,384 పరీక్షా కేంద్రాలలో 1,12,07,986మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. అలాగే 25మంది నకిలీ విద్యార్థులను కూడా గుర్తించామని, పరీక్షలలో వారికి సహకరించిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు చైర్మన్ పేర్కొన్నారు.

దక్షిణ మెక్సికోలో తీవ్ర భూకంపం

మెక్సికో సిటీ : దక్షిణ మెక్సికోలోని ఓయాక్సా రాష్ట్రంలో తీవ్ర భూకంపం సంభవించింది. స్థానిక కాలమాన ప్రకారం శుక్రవారం సాయంత్రం 5.30 గంటల సమయంలో సంభవించిన భూకంప తీవ్రత రిచ్‌టర్ స్కేలుపై 7.2గా నమోదైంది. వాయవ్య ఓయాక్సా రాష్ట్రంలోని పినొటెపా పట్టణ తీరప్రాంతానికి 11 కిమీ దూరంలో భూకంప కేంద్రం నమోదైంది. మెక్సికో సిటీతో సహా పలు రాష్ట్రాల్లో దీని ప్రభావం కనిపించిందని జాతీయ పౌర రక్షణ విభాగం సమన్వయకర్త లూయిస్ తెలిపారు. భూకంపం కారణంగా సునామీ వచ్చే అవకాశం వుందన్న భయంతో తీరప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. గతేడాది సెప్టెంబరులో సంభవించిన రెండు తీవ్ర భూకంపాల కారణంగా 471 మంది మరణించారు.

ఎంత కష్టం

మెక్సికోలోని భూకంప ప్రభావిత ప్రాంతమైన వెరాక్రజ్‌లోని ఒక ఆసుపత్రి వద్ద రోగులను సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా బెడ్స్‌పైనే వేచిచూస్తున్న రోగులు .



ఇయుతో కొత్త భద్రతా ఒప్పందం : బ్రిటన్

మ్యునిచ్ : యురోపియన్ యూనియన్‌తో కొత్త భద్రతా ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నట్లు బ్రిటన్ ప్రధాని థెరిస్సా మే పేర్కొన్నారు. ఇయు నుండి బ్రిటన్ వైదొలగిన తర్వాత సైన్యం, నిఘా, తీవ్రవాదంపై పోరు వంటి రంగాల్లో ఇయు సహకారాన్ని బ్రిటన్ కోరుకుంటోందని చెప్పారు. ఇయు, బ్రిటన్ మధ్య వుండే భవిష్యత్ భాగస్వామ్యంలోని ఈ కీలకాంశాలు 2019 నుండి అమల్లోకి వస్తాయని థెరిస్సా తెలిపారు. మ్యూనిచ్ భద్రతా సమావేశంలో ఇయు, అమెరికా నేతలను ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, పరస్పర ప్రయోజనాల కోసం ఇయు, బ్రిటన్‌లు కలిసి కృషి చేయాల్సి వుందని, ఆ మేరకు అటువంటి భాగస్వామ్యం కుదుర్చుకోవాల్సిన ఆవశ్యకత వుందని అన్నారు. ఇయు నుండి వైదొలగిన తర్వాత ఇయు సభ్య దేశాలతో బ్రిటన్ కుదుర్చుకునే వ్యవస్థాగత సంబంధాలపై సంకోచాలు నెలకొంటే దాని వల్ల భద్రతా అంశాల్లో సహకారం దెబ్బతింటుందని అప్పుడు తీవ్ర పర్యవసానాలు నెలకొనగలవని ఆమె హెచ్చరించారు. సమిష్టి భద్రతకు హామీ కల్పించేలా ఆచరణాత్మక రీతిలో వ్యవహరించాల్సి వుందని కోరారు.

భాగస్వాముల మధ్య పోటీని అనుమతించేందుకు ఇది సమ యం కాదని అన్నారు. అలాగే ఎలాంటి వెసులుబాటు లేని సంస్థాగతమైన ఆంక్షలు, నియంత్రణలు వుండకూడదని, సిద్ధాంత వైరుధ్యాలు మన సహకారాన్ని దెబ్బతీయరాదని, మన పౌరుల భద్రతను అయోమయంలోకి నెట్టరాదని థెరిస్సా మే కోరారు. ఇయు నుండి బ్రిటన్ బయటకు వచ్చేస్తోందంటే దానర్ధం ఇయు కోర్టుల పరిధిలోకి బ్రిటన్ రాదని అన్నారు.

ట్రంప్‌తో సంబంధముంది
ప్లేబోయ్ మాజీ మోడల్ వెల్లడి

న్యూయార్క్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో తనకు 2006లోనే సంబంధం వుందని ప్లేబోయ్ మాజీ మోడల్ వెల్లడించిందని న్యూయార్కర్ అనే మేగజైన్ పేర్కొంది. 2006 జూన్‌లో కరేన్ మెక్‌డొగల్‌ను ట్రంప్ కలుసుకున్నారని తెలిపింది. ప్లేబోయ్ యజమాని హగ్ హెఫ్నర్ ఒక పార్టీ ఏర్పాటు చేశారని, ఆ సమయంలో ట్రంప్ తనను చూశారని, వెంటనే ఇష్టపడ్డారని, తనతో మాట్లాడేందుకు ప్రయత్నించారని కరేనా తెలిపింది. ఈ మేరకు రాతపూర్వకమైన ఎనిమిది పేజీల పత్రం న్యూయార్కర్‌కు అందింది. అయితే దానిపై వైట్‌హౌస్ స్పందిస్తూ ఆ వార్తలను బూటకపు వార్తలుగా కొట్టిపారేసింది. ఇప్పటివరకు పుంఖానుపుంఖా లుగా వస్తున్న బూటకపు వార్తల్లో ఇదొకటి. అధ్యక్షుడికి కరేనా మెక్‌డొగల్‌తో ఎలాంటి సంబంధం లేదని వైట్‌హౌస్ ప్రతినిధి స్పష్టం చేశారు.

ఇథియోపియాలో ఎమర్జెన్సీ

అడిస్ అబాబా : ఇథియోపియా ప్రధాని రాజీనామా చేసిన మరుసటి రోజునే దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. ఆరు నెలల పాటు ఎమర్జన్సీ అమల్లో వుంటుందని రక్షణ మంత్రి శనివారం తెలిపారు. రెండు వారాల్లోగా ఎమర్జన్సీని పార్లమెంట్ ధృవీకరించాల్సి వుంటుంది. కాగా అసమ్మతిని రెచ్చగొట్టే చర్యలు, సమాచార వ్యాప్తి, నిరసనలపై ప్రభుత్వం నిషేధం విధించిందని మంత్రి సిరాజ్ ఫెగెసా విలేకర్లకు తెలిపారు. మరోవైపు పలు ప్రాంతాల్లో హింసాకాండ కొనసాగుతూనే వుంది. సంస్కరణలు చేపట్టడానికి మార్గాన్ని సుగమం చేస్తూ తాను పదవి నుండి వైదొలగుతున్నానని ప్రకటించి ప్రధాని హెలెమరియం గురువారం తన పదవికి రాజీనామా చేశారు. సిట్టింగ్ ప్రధాని ఇలా రాజీనామా చేయడం ఆధునిక దేశ చరిత్రలో ఇదే మొదటిసారి.

అవినీతి జడ్జిలపై దర్యాప్తుకు విదేశీ సాయం

- ప్రతిపక్షాల ఆందోళనను అడ్డుకున్న పోలీసులు
- పలువురికి గాయాలు

జెనీవా : మాల్దీవులను రాజకీయ సంక్షోభంలోకి నెట్టేందుకు లంచాలు తీసుకుంటూ, సుప్రీం కోర్టును హైజాక్ చేస్తున్న అవినీతి న్యాయమూర్తులపై దర్యాప్తు జరిపేందుకు విదేశాల సహాయాన్ని కోరనున్నట్లు సీనియర్ దౌత్యాధికారి ప్రముఖ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. చిన్న చిన్న దీవుల సముదాయంగా ఉండి లగ్జరీ హోటళ్ళకు, డైవ్ రిసార్ట్‌లకు పెట్టింది పేరుగా ఉన్న మాల్దీవుల్లో ఈ నెల 5 నుంచి 15 రోజుల పాటు ఎమర్జెన్సీని ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతి పక్షానికి చెందిన 9 మంది ప్రముఖ నేతలను విడుదల చేస్తూ కోర్టు ఇచ్చిన రూలింగ్‌ను వ్యతిరేకిస్తూ, ఎమర్జెన్సీని ప్రకటించింది. దీంతో దేశం మొత్తం స్తంభించిందని మాల్దీ వుల్లో యూరోపియన్‌యూనియన్ దౌత్యాధికారి అహ్మద్ షియాన్ తెలిపారు. మాల్దీవుల్లో ప్రధాన ప్రతిపక్షమైన మాల్దీవీస్ డెమోక్రటిక్ పార్టీ (ఎండిపి) ప్రధాన కార్యాలయం సమీపంలో ఆందోళన



చేస్తున్న మద్దతుదారులను పోలీ సులు అడ్డుకున్నట్లు షియాన్ తెలిపారు. మాజీ అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్ నుంచి లంచాలు తీసుకున్నా రన్న అనుమానంపై సుప్రీం కోర్టు న్యాయమూర్తులను అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అబ్దుల్ గయూమ్‌కు అనుకూలంగా కొన్ని తీర్పులు వెలువరించినందుకు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలువచ్చాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో గయూమ్ స్వయంగా తానే అరెస్టయ్యాడు..

గయూమ్ రాజీనామాకై డిమాండ్

మాల్దీవుల అధ్యక్షుడు గయూమ్ రాజీనామా చేయాలని, ఆయన రాజకీయ ప్రత్యర్థులను జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన ప్రతిపక్ష మద్దతుదారులను పోలీసులు అరెస్టు చేశారు. మరికొందరిపై తమ ప్రతాపంచూపడంతో వారికి గాయాలయ్యాయి. మాల్దీవుల్లోని వేలాది మంది ఆందోళనలో పాల్గొన్నారు. మాల్దీవుల్లో ఎమర్జెన్సీ విధించినప్పటికీ వారు ఆందోళనలో పాల్గొనడం విశేషం. ఆందోళన చేస్తున్న పలువురికి గాయాలు కాగా, పలువురిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరి సంఖ్యను వెల్లడించ డానికి పోలీసు అధికారులు నిరాకరించారు. సమ్మె చేసే హక్కును నిషేధించినట్లు అధికారులు ప్రకటించినప్పటికీ ఆందోళన కారులు ఆ హెచ్చరికలను నిర్లక్ష్యం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మాల్దీవుల్లో ఈ నెల 1 నుంచి రాజకీయ సంక్షోభం కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

అమెరికా ఎన్నికల్లో జోక్యం...
13 మంది రష్యన్లు, మూడు సంస్థలపై అభిశంసన

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకు న్నారన్న అభియోగాలపై 13మంది రష్యన్ జాతీయులను, మూడు రష్యన్ సంస్థలను ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ అభిశం సించిందని ప్రత్యేక న్యాయవాది రాబర్ట్ ముల్లార్ కార్యాల యం శుక్రవారం ప్రకటించింది. అమెరికాను మోసం చేసేం దుకు కుట్ర పన్నడం, సాంకేతిక సమాచార పరిజ్ఞానంతో మోసగించడం, బ్యాంక్ మోసాలకు కుట్ర వంటి అభియోగాలను వారిపై మోపారు. 37 పేజీలతో కూడిన అభిశంసనా పత్రాన్ని రూపొందించారు. 2016లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యం వుందన్న ఆరోపణలు వెల్లువెత్తడంతో అప్పటి అధ్యక్ష అభ్యర్ధి డొనాల్డ్ ట్రంప్‌కు మాస్కోతో గల సంబంధాలపై దర్యాప్తు నిర్వహించాల్సిందిగా న్యాయ మంత్రిత్వ శాఖ రాబర్ట్ ముల్లార్‌ను ప్రత్యేక న్యాయవాదిగా నియమించింది. ఇంటర్‌నెట్ రీసెర్చ్ ఏజెన్సీ ఎల్‌ఎల్‌సి, మరో రెండు కంపెనీలు కలిసి సోషల్ మీడి యాతో సహా ఇతర చానెళ్ళ ద్వారా అధ్యక్ష ఎన్నిలను ప్రభా వితం చేసేందుకు ఇంటర్‌నెట్ ప్రచారాన్ని నిర్వహించా యని ఆ అభిశంసన పత్రం పేర్కొంది. డెమోక్రాట్ అభ్యర్ధి హిల్లరీ క్లింటన్ విజయావకాశాలను దెబ్బతీస్తూ, రిపబ్లికన్ అభ్యర్ధి డొనాల్డ్ ట్రంప్‌కు సాయపడేలా సోషల్ మీడియా ప్రచారాన్ని నిర్వహించారని, తద్వారా రష్యన్ జాతీయులు, సంస్థలు ఈ ఎన్నికల్లో జోక్యం చేసుకున్నారని పేర్కొంది. ఈ అభిశంసనా పత్రంపై అధ్యక్షుడు ట్రంప్ సమీక్షించారని వైట్ హౌస్ కార్యదర్శి సారా శాండర్స్ తెలిపారు.

చైనా ఉక్కు ఉత్పత్తులపై ఆంక్షలు

ట్రంప్‌కు సిఫార్సు చేసిన అమెరికా వాణిజ్య శాఖ
మా ప్రయోజనాలు దెబ్బతింటే సహించం : చైనా

వాషింగ్టన్ : చైనాతో పాటు ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తుల దిగుమతులపై ఆంక్షలు విధించాలని అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్‌కు అమెరికా వాణిజ్య శాఖ సిఫార్సు చేసింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక టారిఫ్ విధించాలని కోరింది. సంబంధిత ప్రతిపాదనలను అమెరికా వాణిజ్య శాఖ శుక్రవారం విడుదల చేసింది. దీనిపై చైనా వాణిజ్య శాఖ స్పందిస్తూ అమెరికా వాణిజ్య శాఖ ఇచ్చిన నివేదిక నిరాధారమైనదని పేర్కొంది. వాస్తవాలకు అనుగుణంగా లేదని తెలిపింది. అమెరికా తీసుకునే తుది నిర్ణయం తమ ప్రయోజనాలపై ప్రభావం చూపితే అవసరమైన చర్యలు తీసుకుంటామని చైనా తెలి పింది. రెండు పరిశ్రమలకు సంబంధించిన అంతర్జా తీయ టారిఫ్‌ల మేరకు అన్ని దేశాల నుండి వస్తున్న ఉక్కు ఉత్పత్తులపై 24 శాతం, అల్యూమినియం ఉత్ప త్తులపై 7.7 శాతం టారిఫ్ విధించాలని వాణిజ్య శాఖ ప్రతి పాదించింది. 1962 నాటి వాణిజ్య చట్టం మేరకు ప్రతిపాద నలను అమలు చేసే అధికారం ట్రంప్‌కు ఉంది. అయితే ఈ చట్టాన్ని 2001 వరకు ఎన్నడూ అమలు చేయలేదు. ఉక్కు ఉత్పత్తులపై ఆంక్షలు విధించడానికి సంబంధించి నిర్ణయం తీసుకునేందుకు ఏప్రిల్ 11 వరకు, అల్యూమినియం ఉత్ప త్తులపై నిర్ణయం తీసుకునేందుకు ఏప్రిల్ 20 వరకు ట్రంప్‌కు సమయమున్నది. ఈ ప్రతిపా దనలను సవరించేందుకు గాని, దీనికి పూర్తిగా భిన్నమైన విధానాన్ని అవలంబించేందుకు గాని ట్రంప్‌కు విచక్షణా ధికారం వున్నదని వాణిజ్య శాఖ మంత్రి వల్బర్ రాస్ తెలిపారు.



బహుళ పాక్షిక వాణిజ్య నిబంధనలను గౌరవిస్తూ వాణిజ్య రక్షణ పరికరాలను ఉపయో గించడం లో నిగ్రహం పాటించాలని చైనా వాణిజ్య శాఖ అమెరికాను కోరింది. అంతర్జా తీయ ఆర్థిక వాణిజ్య క్రమంలో సానుకూల సహకారాన్ని ఇవ్వాలని తెలిపింది. "అమెరికా తీసుకునే తుది నిర్ణయం తమదేశ ప్రయోజనాలపై ప్రభావం చూపితే, సహేతుకమైన ప్రయోజనాల పరి రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం" అని చైనా వాణిజ్య శాఖ స్పష్టంచేసింది.

ఔను..తప్పు చేశాం!

- ఫ్లోరిడా కాల్పులపై ముందస్తు సమాచారమున్న స్పందించలేకపోయాం : ఎఫ్‌బిఐ

వాషింగ్టన్ : ఫ్లోరిడా స్కూల్లో విచక్షణారహితంగా కాల్పులు జరిపి 17 మంది విద్యార్థులను పొట్టనబెట్టుకున్న మాజీ విద్యార్థి నికొలస్ క్రజ్‌కు సంబంధించి కొన్ని నెలల క్రితమే సోషల్ మీడియాలో సమాచారం అందినా దానిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టకపోవడం తప్పేనని ఎఫ్‌బిఐ అంగీకరించింది. జనవరిలో తమకు ఈ కాల్పులకు సంబంధించి సమాచారం అందిందని, అయితే తాము సీరియస్‌గా తీసుకోలేదని ఎఫ్‌బిఐ పేర్కొంది. అయితే తప్పిదాన్ని అంగీకరించినందున తక్షణమే ఎఫ్‌బిఐ డైరెక్టర్ రాజీనామా చేయాలని ఫ్లోరిడా గవర్నర్ రిక్ స్కాట్ డిమాండ్ చేశారు. ఎఫ్‌బిఐ పై ఈ విషయంలో చర్యలు తీసుకోకపోవడం ఎంత మాత్రమూ ఆమోదయోగ్యమైన చర్య కాదని పేర్కొన్నారు. 17 మంది అమాయకులైన విద్యార్థులు మరణించినపుడు కేవలం తప్పు అంగీకరిస్తే సరిపోదని వ్యాఖ్యానించారు. 'క్రజ్ వద్ద తుపాకీ వుంది. ప్రజలను చంపాలనేది అతని ఆలోచనగా వుంది. అతని ప్రవర్తన కూడా అనుమానాస్పదంగా వుంది. స్కూల్లో కాల్పులు జరుపుతాననేలా సోషల్ మీడియాలో పోస్టులు కూడా అలాగే వున్నాయి." అని క్రజ్‌కు సన్నిహితుడైన వ్యక్తి ఒకరు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. అయితే ఆ సమాచారంపై తదుపరి దర్యాప్తు నిర్వహించలేదని ఎఫ్‌బిఐ తెలిపింది.

మొదటి పేజీ తరువాయి

చట్టసభల్లోనే చెప్తాం

ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని, విభజన చట్టంలోని అంశాలను, రాజ్యసభలో ఇచ్చిన హామీలను కేంద్రమే నెరవేర్చాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందనే ఆవేదనలోనూ, ఆవేశంలోనూ ప్రజలున్నారని, ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాడతామని, మద్దతివ్వాలని కోరారు. దక్షిణ భారతదేశంలోని పొరుగు రాష్ట్రాల మాదిరిగా ఏపీ కూడా గాడిలో పడేవరకూ కేంద్రం ఆర్థిక చేయూత నివ్వాలని, రాష్ట్రానికి న్యాయం చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సాగర్‌లో నీరు లేకున్నా సమస్య రానివ్వలేదని, త్వరలో కుడి కాల్వను పోలవరంతో అనుసంధానం చేస్తామని ప్రకటించారు. ఈ ఏడాదిలోనే నీటిని పలనాడు ప్రాంతానికి తరలించాలని ప్రయత్నిస్తున్నామన్న సిఎం కోటప్పకొండ ప్రాంతం త్వరలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందన్నారు. అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ.. కోటప్పకొండ అభివృద్ధికి సిఎం ఆపన్న హస్తాన్ని అందించారని చెప్పారు. విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులంతా బెంబీలపైనే పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. దేశంలోని ప్రముఖ యూనివర్సిటీలు రాజధానికి రానున్నాయని, రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15 శాతం కేటాయిస్తున్నామని చెప్పారు. కార్యక్రమాల్లో మంత్రులు పత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, పి.మాణిక్యాలరావు, శిద్దా రాఘవరావు, జెడ్‌పి ఛైర్‌పర్సన్ జానీమూన్, ఎంపి రాయపాటి సాంబశివరావు పాల్గొన్నారు.

రామ్‌గోపాల్ వర్మ ల్యాప్‌టాప్ సీజ్

వర్మ సమయాన్ని కోరారు. జీఎస్‌టీ చిత్రంపై ఓ టీవీ ఛానల్‌లో జరిగిన చర్చలో తనను దూషించారంటూ సామాజిక కార్యకర్త దేవి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు వర్మను ప్రశ్నించారు. దీనికి ఆయన సమాధానమిస్తూ..వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేయలేదని టివిలో చర్చ సందర్భంగా మాట్లాడానని వివరణ ఇచ్చారు. వర్మ కేసు విచారణ నేపథ్యంలో సిసిఎస్ పోలీస్‌స్టేషన్ వద్ద పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు.

వర్మ విదేశీ పర్యటనపై విచారణ చేస్తున్నాం: అడిషినల్ డిసిపి రఘువీర్

విచారణ అనంతరం అడిషినల్ డిసిపి రఘువీర్ మీడియాతో మాట్లాడారు. రామ్‌గోపాల్ వర్మ ల్యాప్‌టాప్ సీజ్ చేసి ఎఫ్‌ఎస్‌ఎల్‌కు పంపించామన్నారు. వర్మ పోలాండ్, యూకే వెళ్లడంపై విచారణ చేస్తున్నామన్నారు. వచ్చే శుక్రవారం మళ్లీ విచారణకు రావాలని ఆదేశించామన్నారు. విచారణ అనంతరం వర్మ ఓ టివి చానల్‌లో మాట్లాడుతూ దేవిపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పారు. ఉద్దేశ్యపూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని, నిజంగా తన వ్యాఖ్యలకు ఆమె మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు కోరుతున్నానని వర్మ చెప్పారు.

కేంద్రం నిధులు ఏం చేశారు?

రాజధానికి ఇచ్చిన నిధులకు సంబంధించి ఇప్పటి వరకూ డిపిఆర్ నివేదికలను కేంద్రానికి ప్రభుత్వం పంపించలేదని చెప్పారు. గతంలోనూ చంద్రబాబు హైదరాబాద్ అభివృద్ధిపై దృష్టిసారించి, మిగిలిన ప్రాంతాలను గాలికొదిలేశారని, ఇప్పుడు అమరావతి విషయంలోనూ అదే తప్పటడుగులు వేస్తున్నారని అన్నారు. టిడిపి నాయకులు ఇసుక, ఎర్రచందనాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. సిఎం సొంత జిల్లాలోనే సుమారు రూ.పది కోట్ల అవినీతి జరిగిందని, చనిపోయిన వారి పేరుతో మరుగుదొడ్ల బిల్లులు చెల్లించారని ఆరోపించారు.

విశాఖ రైల్వేజోన్‌ను అప్పట్లో ఎర్రన్నాయుడు అడ్డుకున్నారు : ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్

అప్పట్లో విశాఖ రైల్వేజోన్ రాకుండా కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు అడ్డుకున్నారని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ విమర్శించారు. రాష్ట్రానికి అన్ని అవసరాలనూ నెరవేరుస్తున్న కేంద్రంపై అవాస్తవ ఆరోపణలు చేయడం మానుకోవాలని టిడిపి నాయకులకు సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రవీంద్రరాజు, రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం, జిల్లా అధ్యక్షులు కోటగిరి నారాయణరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పూడి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధి ఉంటే అవిశ్వాసం పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానంగా దృష్టి పెట్టింది. విభజన హామీల అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలు, వాస్తవంగా విడుదలైన నిధుల లెక్కలపైనే సుదీర్ఘంగా చర్చించారు. శనివారం జరిగిన సమావేశంలో 11 అంశాలు చర్చకు వచ్చాయి. రెవిన్యూ లోటు, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, పన్నుల రాయితీలు, పోర్టులు, మెట్రో ఏర్పాటు, వివిధ సంస్థల ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పన, రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు, కేటాయింపులు, విడుదలైన నిధులు తదితర అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. కేంద్ర హోం శాఖ మాజీ కార్యదర్శి పద్మనాభయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, మాజీ ఐఎఎస్ అధికారి తోట చంద్రశేఖర్, సామాజిక కార్యకర్త అరుణ, అవుట్‌లుక్ మాజీ సంపాదకులు మహేశ్వర్ పేరి, ప్రముఖ ఆర్థిక నిపుణులు అమీర్ ఖాన్, ప్రముఖ న్యాయవాది ప్రమోద్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఎంపీలే కారణం: పవన్ కల్యాణ్

ప్రత్యేక హోదా రాకపోవడానికి ఎంపీలే కారణమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఎంపీలు సరిగా పని చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందన్నారు. నాలుగేళ్లుగా హోదా ఇస్తామని మభ్యపెడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. హోదా అనేది వ్యక్తిగత సమస్య కాదని, కేంద్రాన్ని చూసి ఎంపీలు ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. యూపీఏ హయంలో ఎంపీలు ఏ విధంగా వ్యవహరించారో, అదే తరహాలో ఎన్డీయేలోని ఎంపీలు కూడా స్పందించడం లేదన్నారు. వ్యక్తిగత సమస్యలు, అవకాశాలు దక్కవేమోనన్న భయంతో ఎంపీలు కేంద్రాన్ని ఎదిరించే ధైర్యం చేయలేకపోతున్నారన్నారు. ఇచ్చిన వాగ్దానాల్ని అమలు చేయకపోవడంతో రాష్ట్ర విభజనకు కారణమయ్యిందన్నారు. విభజన హామీలను అమలు చేయకుండా మభ్యపెడితే ప్రజల్లో విసుగుపుట్టి చివరకు జాతీయ సమగ్రత దెబ్బతినే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. నాయకులు చేసిన తప్పుల కారణంగా గతంలో ఏర్పడిన ఇబ్బందులు, సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకే హోదా, విభజన హామీల అమలు విషయంలో జనసేన గట్టిగా పోరాటం చేస్తోందన్నారు. మొదటి ప్రయత్నంగా జెఎఫ్‌సిని ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు ఇస్తామన్న హామీలు చాలావరకు వచ్చేశాయని, కొన్ని హామీలు మాత్రం మిగిలిపోయాయన్నారు. అయితే ఏపీ విషయంలో మాత్రం పరిస్థితి పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. విస్తృతంగా చూడాల్సిన అంశాలు చాలా ఉన్నాయని, త్వరలోనే స్పష్టత వస్తుందని భావిస్తున్నామన్నారు.

జెఎఫ్‌సి విజయవంతమవుతుంది : మాజీ ఎంపి ఉండవల్లి

విభజన హామీలపై ఏర్పాటైన జెఎఫ్‌సి విజయవంతమవుతుందన్న నమ్మకం కలుగుతోందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు. జేఎఫ్‌సీలో నిజాలు మాత్రమే బయటికొస్తాయని, రెండు, మూడు రోజుల్లోనే స్పష్టత వస్తుందని చెప్పారు. జేఎఫ్‌సీకి వివరాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసిందన్నారు. ప్రభుత్వ అధికారులే స్వయంగా రానుందున జెఎఫ్‌సి నివేదికకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. జీఎస్టీ అమల్లోకి రావడం వల్ల ప్రత్యేక హోదాకు ప్రాధాన్యం ఉండదని, హోదా అమలులో ఉన్న ఈశాన్య రాష్ట్రాల్లో అభివృద్ధి అంతగా జరగలేదనే విషయాన్ని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారని తెలిపారు. హోదా అనేది ప్రస్తుతం ప్రజల్లో బలంగా నాటుకుపోయిందని, ముందు హోదా ఇస్తే...తరువాత పరిణామాలు ఎలా వుంటాయో తెలుస్తుందన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు : పవన్

ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో విజయవాడలో ఆదివారం నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశానికి జనసేన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్ల మంది ప్రజల గొంతుక ప్రతిధ్వనించాలని జనసేన భావిస్తోందని, ఈ సమావేశానికి జనసేన తరఫున తమ ప్రతినిధి కూడా పాల్గొంటారని తెలిపారు.

త్రిపురలో నేడే పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

మొత్తం 60 స్థానాలకుగాను
59 స్థానాల్లో పోలింగ్
మార్చి 3న ఓట్ల లెక్కింపు
మార్చి 12న మరో స్థానానికి పోలింగ్
మొత్తం ఓటర్లు 25,73,413 మంది
పురుషులు:13,05,375,
మహిళలు: 12,68,027
3,214 పోలింగ్ స్టేషన్లు

చేస్తుండగా.. మిగతా మూడు స్థానాల్లో వామపక్ష కూటమి సభ్యులుగా వున్న సిపిఐ, ఆర్‌ఎస్పీ, ఫార్వర్డ్ బ్లాక్ ఒక్కో స్థానంలో బరిలోకి దిగుతున్నాయి. ఇక ప్రతిపక్ష బిజెపి 51 స్థానాల్లో పోటీ చేస్తుండగా.. ఆ పార్టీతో పొత్తు పొత్తు పెట్టుకున్న ఇండిజీనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర(ఐపిఎఫ్టీ) అనే విచ్ఛిన్న గ్రూపు తొమ్మిది స్థానాల్లో పోటీ చేస్తోంది. మరోవంక కాంగ్రెస్ ఒంటరిగానే 59 స్థానాల్లో బరిలోకి దిగుతోంది. తృణమూల్ కాంగ్రెస్ 27 స్థానాల్లోనూ, అమర్ బెంగాలీ 23, ఐఎన్‌పిటి 15, ఇతరులు 35 స్థానాల్లోనూ పోటీ చేస్తున్నారు. మొత్తం 309 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 25,73,413 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో పురుష ఓటర్లు 13,05,375 మంది కాగా.. 12,68,027 మంది మహిళా ఓటర్లు, 11 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. ఈసారి దాదాపు 47,803 మంది కొత్త ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమై.. సాయంత్రం 4గంటలకు ముగియనుంది. మొత్తం 3,214 పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ ప్రక్రియ జరగనుంది.. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు భద్రత నిమిత్తం 300 కంపెనీల కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి. వీరితో పాటు రాష్ట్రంలోని పోలీసులు భద్రతా విధుల్లో పాల్గొంటారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. త్రిపురలో 1993 నుండి సిపిఎం నేతృత్వంలోని వామపక్ష ప్రభుత్వం అధికారంలో కొనసాగుతోంది. దేశంలో ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు చిన్న రాష్ట్రమైన త్రిపుర..దక్షిణాది, ఉత్తరాది బిజెపి పాలిత పెద్ద రాష్ట్రాల కంటే అభివృద్ధిలోనూ, విద్యా, వైద్య, మౌలిక రంగాల్లోనూ అగ్రభాగాన పయనిస్తోంది. దేశంలో తొలిసారి త్రిపురలోనే సిపిఎం నేతృత్వంలోని వామపక్ష కూటమి, బిజెపి తలపడనున్నాయి. దీంతో త్రిపుర ఎన్నికలపై దేశంలోని ప్రధాన మీడియా ఆసక్తి ప్రదర్శిస్తోంది. బిజెపి అనుకూల మీడియా, వెబ్‌సైట్లు, సోషల్ మీడియా అవాస్తవాలను, వాస్తవాలను వక్రీకరించి పెద్దపెద్ద కథనాలు రాశాయి. అంతేకాదు ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, వివాదాస్పద ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, మరో 25 మంది బిజెపి నేతలు, 100 మంది ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఆర్‌ఎస్‌ఎస్ నేతలు సునీల్ దేవధర్, రామ్ మాధవ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, కేరళ, రాజస్థాన్‌లతో సహా వివిధ రాష్ట్రాల నుంచి ఆర్‌ఎస్సెస్ కార్యకర్తలు బిజెపి తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

వివాదాస్పద అస్సాం మంత్రి హేమంత్ బిశ్వాస్ శర్మను త్రిపుర ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా బిజెపి నియమించింది. చిన్న రాష్ట్రం కోసం ఎన్ని కుట్రలు చేయాలో..అన్నీ చేశారు. చివరికి విభజన వాదులతోనూ పొత్తు పెట్టుకొని స్వచ్ఛమైన త్రిపుర రాజకీయాలను మలినం చేశారు. బిజెపి ఎన్ని కుయుక్తులు పన్నినా విజయంపై వామపక్ష కూటమి ధీమా వ్యక్తం చేస్తోంది. బిజెపి ఎన్ని అవాస్తవాలు చెప్పినా త్రిపుర ప్రజలు నమ్మరని, ఐదోసారి వామపక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి మానిక్ సర్కార్ పేర్కొన్నారు.

విద్వేష, మతోన్మాద రాజకీయాలను ప్రతిఘటించండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రకాష్‌రాజ్ వ్యాఖ్యానించారు. ఇక్కడ భారత విద్యార్థి సమాఖ్య (ఎస్‌ఎఫ్‌ఐ) నిర్వహించిన మతోన్మాదంపై జాతీయ సదస్సును ఆయన ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సామరస్యతా ప్రకటన పేరుతో ఎస్‌ఎఫ్‌ఐ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ సదస్సును నిర్వహించారు. సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి గోపాల్ గౌడ కీలకోపన్యాసం చేస్తూ, దేశంలో రాజ్యాంగ నిబంధనలు ఎలా దాడికి గురవుతున్నాయో వివరించారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు మార్క్సిజం మాత్రమే సరైన పరిష్కార మార్గమని ఆయన ఉద్ఘాటించారు. సదస్సుకు ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ అధ్యక్షుడు వి.పి.సానూ అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి విక్రమ్‌సింగ్ మతోన్మాదంపై తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఎస్‌ఎఫ్‌ఐ కేంద్ర కార్యవర్గ సభ్యులు నితీష్ నారాయణన్, రేణుకా కహర్, మంజుశ్రీ, అంబరీష్, గురురాజ్‌లు కూడా సదస్సులో ప్రసంగించారు. దక్షిణ భారతదేశ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాల ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు.

ఎందుకీ పరీక్ష

(మొదటిపేజీ తరువాయి)

కేటాయింపుల్లోనూ ఇష్టారాజ్యంగా వ్యవహరించిన విద్యాశాఖ, లేని కేంద్రాల్ని అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో చూపించింది. హాల్ టికెట్లలో ఉన్న అడ్రస్‌కు వెళ్లిన అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు షాక్‌కు గురవుతున్నారు. ఈ నెల 21 నుంచి మార్చి 3 వరకు జరగనున్న టెట్‌కు రాష్ట్రవ్యాప్తంగా 4,46,833 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సారిగా పరీక్షను విద్యాశాఖ ఆన్‌లైన్‌లో నిర్వహిస్తోంది. మొత్తం 183 కేంద్రాల్ని ఏర్పాటు చేసింది. వీటిల్లో 159 కేంద్రాల్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయగా, 24 కేంద్రాల్ని ఇతర రాష్ట్రాల్లో కేటాయించింది. మొదట్నించీ టెట్ నిర్వహణ సక్రమంగా లేదనే ఆరోపణలొస్తున్నాయి. వాయిదాలపై వాయిదాలు పడ్డ పరీక్షకు చివరకు ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. దరఖాస్తుల స్వీకరణ జనవరి 22తో ముగిసింది. ఈ నెల 10 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని ప్రకటించింది. సర్వర్ సమస్యతో అనుకున్న సమయానికి హాల్ టిక్కెట్లను వైబ్‌సైట్‌లో పొందుపరచలేకపోయింది. రెండు రోజులు ఆలస్యంగా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్న అభ్యర్థులకు విద్యాశాఖ షాక్‌కు గురిచేసింది. అభ్యర్థులు కోరిన పరీక్షా కేంద్రాల్ని కాకుండా ఇతర రాష్ట్రాల్లో కేటాయించింది. ఒక జిల్లా అభ్యర్థిని మారు మూల జిల్లాకు, రాష్ట్రానికి చెందిన అభ్యర్థుల్ని పక్క రాష్ట్రాల్లోనూ పరీక్షా కేంద్రాల్ని కేటాయించింది. చివరకు హాల్ టికెట్లలోనూ తప్పులు ముద్రించింది. దీనిపై విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు స్పందించడంతో కేంద్రాల మార్పునకు విద్యాశాఖ అవకాశం ఇచ్చింది. కొన్ని తక్కువ పరీక్షా కేంద్రాలు, తక్కువ ఆన్‌లైన్ కంప్యూటర్ సీటింగ్ కెపాసిటీ ఉండటం వల్లే ఇలా జరిగిందని అధికారులు చెబుతున్నారు. పరీక్షా కేంద్రాల్ని చూసుకునేందుకు వెళ్లిన అభ్యర్థులకు అక్కడ కూడా సమస్యలు ఎదురవుతున్నాయి. హాల్ టికెట్లలో కేటాయించిన పరీక్షా కేంద్రం వద్దకు వెళ్లి విచారించగా ఇక్కడ అలాంటి కేంద్రమేదీ లేదని అభ్యర్థులకు సమాధానం రావడంతో వారు బిక్కమొహం వేస్తున్నారు. కర్నూలు, ప్రకాశం, కృష్ణా జిల్లాలకు చెందిన పలువురు అభ్యర్థులకు కృష్ణచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో పరీక్షా కేంద్రాన్ని కేటాయించారు. ఇది చిలకలూరిపేట రోడ్డు, కేశానుపల్లి పోస్టు, నరసరావుపేట, గుంటూరు జిల్లాలో ఉన్నట్లు హాల్ టికెట్‌లో పేర్కొన్నారు. వాస్తవంగా ఈ కళాశాల ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో ఉంది. దీనిపై విద్యాశాఖ దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. పరీక్షకు ముందే ఇన్ని తిప్పలు పెడితే పరీక్ష సమయంలో ఇంకా ఎన్ని తిప్పలు పడాలోనని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రశ్నార్థకం ?

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో 2017 నాటికి ప్రభుత్వ కార్యాలయాలన్నీ పూర్తవుతాయని ప్రకటించారు. 2018 నుండి పరిపాలన అక్కడ నుండే చేస్తామని తెలిపారు. అయినా ఇంతవరకు ఒక్కపనీ పూర్తికాలేదు. ఇంకా ప్రారంభదశలోనే ఉన్నాయి. అదే సమయంలో ఆకృతులు, నిర్మాణాలు, ప్రమోషన్, ప్రమాణాలు, శిక్షణ, విదేశాల్లో బసల పేరుతో ప్రచారానికే దాదాపు రూ.800 కోట్ల వరకూ ఖర్చు చేశారని చెబుతున్నారు. తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీకి రూ.1000 కోట్లు వెచ్చించారు. ఒకవైపు నిధులు లేవంటూనే మరోవైపు దుబారా చేశారు. ఈ ఏడాది ఆర్థికంగా ఎన్ని నిధులొస్తాయో స్పష్టత లేదు. రాష్ట్ర బడ్జెట్లోనూ ఎంత కేటాయిస్తారో స్పష్టత రావడం లేదు. కేటాయించినా వాటిని అప్పు రూపంలో చూపించాల్సిందే. అలాగే కేంద్రం కేటాయించిన నిధులకు ఇప్పటి వరకూ యుసిలు ఇవ్వలేదని బిజెపి నేతలు చెబుతున్నారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ఖండించడం లేదు. దీంతో రాజధాని నిర్మాణం ప్రశ్నార్థకంగా మారింది.



చిత్ర సమీక్ష

కొరియోగ్రాఫర్, నటుడు విద్యాసాగర్ రాజు హీరోగా నటిస్తూనే దర్శకత్వం వహించిన చిత్రం 'రచయిత'. సీనియర్ నటుడు జగపతిబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రమోట్ చేశారు. ఇప్పుడొస్తున్న చిత్రాలకు విభిన్నంగా ఉంటుందని సినిమా చూశాక ఆ మాట మీరే అంటారని ప్రేక్షకులనుద్దేశించి చెప్పిందీ చిత్రబృందం. ఈ చిత్రం శుక్రవారమే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆడియెన్స్‌ను మెప్పించిందో? లేదో? చూద్దాం.

'రచయిత' కొత్త ప్రయోగం

కథ : స్వాతంత్ర్యానికి ముందు కథను దర్శకుడు తీసుకున్నాడు. ప్రముఖ రచయిత ఆదిత్య వర్మ (విద్యాసాగర్ రాజు) చిన్నతనంలో ప్రేమించిన అమ్మాయి పద్మావతి (సంచిత పదుకొనే)ని పెళ్లి చేసుకోవడానికి ఇంటికి వెళ్లి ఆమె తండ్రిని అడుగుతాడు. అప్పటికే బాధాకరమైన గతంతో ఉన్న పద్మావతికి నచ్చజెప్పి పెళ్ళికి ఒప్పించాలని ప్రయత్నిస్తుంటారు ఆమె తల్లిదండ్రులు. అదే సమయంలో ఆదిత్య వర్మ కొత్త కథ రాయడానికి ప్రశాంతత కోసం దూర ప్రాంతంలో ఉన్న తన ఇంటికి వెళుతూ పద్మావతిని కూడా తీసుకెళతాడు. అక్కడ కూడా పద్మావతికి గతం వెంటాడుతుంటుంది. పైగా ఆదిత్యవర్మ రాసే కథ కూడా తన గతమే. ఆ గతమేమిటి? ముగింపు ఏ విధంగా ఉందనేది సినిమా.

విశ్లేషణ : సినిమాలోని ప్రధాన ప్లస్ పాయింట్ కథా నాయకుడు విద్యాసాగర్ రాజు పోషించిన రచయిత పాత్ర. కొన్ని దశాబ్దాల క్రితం రచయితలు ఎలా ఉండేవారు? వారి విలువలు ఎలా ఉంటాయి? అనే అంశాలను వేషధారణ, బాడీ లాంగ్వేజ్, మాటలతో బాగా చూపించారు విద్యాసాగర్ రాజు. అంతేగాక ఆ పాత్రలో ఆయన నటన కూడా బాగుంది. బరువైన, అర్థవంతమైన సంభాషణలు పలుకుతూ పొందికైన నటనను కనబర్చారు. హీరోయిన్ సంచిత పదుకొనే కూడ పద్మావతిగా చక్కటి నటన కనబర్చింది. ద్వితీయార్థంలో ఆదిత్య వర్మ పాత్రపై వచ్చే కొన్ని ఎమోషనల్ సీన్స్ ఆకట్టుకున్నాయి. ప్రీ క్లైమాక్‌లో రివీల్ అయ్యే పద్మావతి గతం కూడ కొంత ఆసక్తికరంగా అనిపించింది. అక్కడ ఆమెకు పగకు రగిలిపోయితున్న ఆత్మలో ప్రవేశించినప్పుడు తను చేసిన నటన ఆకట్టుకుంటుంది. అడవి శేషు చేసిన పైశాచిక పాత్ర కొత్తగా అనిపిస్తుంది. కొన్ని చోట్ల నేపథ్య సంగీతం, సినిమా మొత్తంలో

నటీనటులు : విద్యాసాగర్ రాజు, సంచిత పదుకొనే, అడవి శేషు తదితరులు. **సంగీతం** : జేబీ, షాన్ రెహమాన్, **సినిమాటోగ్రాఫర్** : సాయి శ్రీరామ్, **నిర్మాత** : కల్యాణ్ ధూళిపాళ్ల, **ఎడిటర్** : ప్రవీణ్ పూడి, **దర్శకత్వం** : విద్యాసాగర్ రాజు.

వినిపించే ఒక రొమాంటిక్ సాంగ్ ఆకట్టుకున్నాయి. రచయితకు హద్దులుండవు. ఆకాశమే హద్దు. అలాంటి రచయిత అల్లుకున్న కథ.. లోకంలో ఎవరికో ఒకరికి కనెక్ట్ అవుతుంది. 'ఎ ఫిలిం బై అరవింద్' కూడా ఇంచుమించు అటువంటిదే. జరిగిన కథను జరగబోయేది ఎలా ఉంటుందనేది కూడా అందులో చూపించాడు. ఇందులో కూడా హీరోయిన్‌ను వెంటాడే ఆత్మ ఎవరు? దాన్నెలా చంపాలి? అనేది కూడా రచయిత ముందుగానే ఊహించి రాసేస్తాడు. ఇది రచయిత జీవితానికీ సంబంధించిన కథ కూడా కావడంతో ముగింపు ఎలా ఉంటుందనే ఆసక్తి నెలకొంటుంది. ఇక రచయితకు మాటలు ఎక్కువ. అది అడుగడుగునా కన్పిస్తుంది. ప్రతి సన్నివేశంలో సూక్తులు చెబుతున్నట్లుండే సంభాషణలు చాలా ఉన్నాయి. ఒక్కోసారి ఎక్కువయినట్లుగా అనిపిస్తాయి. ఇక కథానాయికను వెంటాడే గతం నుండి ఆమెను బయటకు తీసుకొచ్చే కథానాయకుడి ప్రయత్నం ఈ సినిమా చాలా చోట్ల వేరే వేరే అంశాల మీదికి వెళుతుంది.

అసలు విషయం ఏమిటో ప్రేక్షకుడు మరచిపోతాడు. తనకు భయంగా ఉందని నాయిక అన్నా.. ఇంకొన్ని రోజులపాటు ఆమెను ఊరికి దూరంగా ఉండే ఇంటిలో పెట్టడం వంటి కొన్ని బలవంతపు సన్నివేశాలు చికాకు పెట్టిస్తాయి.

సెకండాఫ్ కామెడీ కోసం అన్నట్టు ప్రవేశపెట్టిన శిష్యుడి పాత్ర ఒకటి అప్పటి వరకు ఉన్న కాస్త సీరియస్‌నెస్‌ను కూడా చంపేసింది. ఆ పాత్ర చేసిన నటుడు వేషధారణ, మాటలు, హావభావాలు అతిగా అనిపిస్తాయి. దర్శకుడు విద్యాసాగర్ రాజు తను పోషించిన రచయిత పాత్రను బాగానే రాసుకుని, స్క్రీన్ మీద కూడా అంతే బాగా పండించినా కథలో బలం, కథనంలో ఆసక్తి కలిగించే అంశాలను చేర్చుకోలేకపోయారు. దీంతో చిత్రం చాలా వరకు బోర్ కొట్టేసింది. జేబీ, షాన్ రెహమాన్‌ల సంగీతం ఫర్వాలేదన్న స్థాయిలో మాత్రమే ఉంది. రొటీన్ కథలకు భిన్నంగా ఉండే ఈ చిత్రం కొత్త ప్రయోగం అని చెప్పొచ్చు.

భోస్లేకు యశ్ చోప్రా అవార్డు ప్రదానం

ప్రముఖ గాయని ఆశాభోస్లేకి అత్యంత ప్రతిష్టాత్మకమైన యశ్ చోప్రా మెమోరియల్ జాతీయ అవార్డు 2018ని ప్రదానం చేశారు. టి.సుబ్బరామిరెడ్డి ఫౌండేషన్ ముంబాయిలోని ఓ హోటల్‌లో ఈ అవార్డును ప్రదానం చేసింది. ఈ అవార్డ్‌తో పాటు 10 లక్షలు నగదును కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో టి.సుబ్బిరామిరెడ్డి, మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ రావు, బాలీవుడ్ నటి రేఖ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేఖ ఆశా భోస్లేకి తమ అభినందనలు తెలియచేస్తూ...పాదాభివందనం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు.

ఆశా భోస్లే మాట్లాడుతూ 'యశ్ చోప్రా నాకు తమ్ముడు లాంటివాడు. దురదృష్టవశాత్తు ఆయన మనతో లేకుండా పోయారు. 50 ఏళ్ల పాటు ఆయనతో నేను కలసి పనిచేశాను. నాకు వివాహం అయినా తర్వాత కూడా ఆయన సినిమాలకు నేను పాడాను. ఆయన పాటలు ఎంపిక చేసుకుని విధానం, అందులోనూ మధుర గీతాలను ఎంపికచేసుకోవడాన్ని నేను ప్రశంసిస్తే... ఆ రోజు ఆయన నాతో ఓ మాట చెప్పారు. 'నువ్వు ఎవరితోనూ చెప్పనంటే ఈ పాటల రహస్యం నీకు చెబుతాను. ఈ పాటలన్నీ ఎంపిక చేసేది నేను కాదు మా ఆవిడ పమ్(పమేలా చోప్రా). ఈ అద్భుతంగా గురించి చెప్పడానికి మాటలు రాలేదు. అది నాకొక భావోద్వేగ సందర్భం' అని అన్నారు. ఈ కార్యక్రమానికి పమ్ చోప్రా, అల్కా యగ్నిక్, జాకీ ష్రాఫ్, పరిణితి చోప్రా, పూనమ్ దిలాన్, జయప్రద తదితర బాలీవుడ్ సినీ ప్రముఖులు హాజరయ్యారు.





ఆశాభోస్లేకు అవార్డు అందిస్తున్న రేఖ, విద్యాసాగర్, సుబ్బరామిరెడ్డి (కింద) భోస్లేకు పాదాభివందనం చేస్తున్న రేఖ

ఆ నాలుగు రోజుల్లో ఏమైంది?



కాలేజీ నేపథ్యంలో కథలు అల్లుకుని యువతను ఆకట్టుకున్న చిత్రాలు చాలానే ఉన్నాయి. ఆ తరహాలో రూపొందిన మలయాళ చిత్రమే 'ఆనందం'. రూ.4కోట్ల వ్యయంతో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.20 కోట్లు వసూలు చేసింది. ఆహ్లాదకరమైన కథతో, భారీ విజయంతో యువ హృదయాలను కొల్లగొట్టిన ఈ చిత్రం అదే పేరుతో ఇప్పుడు తెలుగులో విడుదల కానుంది. అంతా కొత్తవారైన అరుణ్ కురియన్, థామస్ మాథ్యూ, రోషన్ మాథ్యూ, విశాక్ నాయర్, సిద్ధి మహాజనకట్టి, అన్ను ఆంటోని, అనార్కళి మరికర్, నివిన్ పాల్, రెంజి ఫణిక్కర్ తదితరులు నటించారు. 'ప్రేమమ్' ఫేమ్ నివిన్ పాల్ ఇందులో గెస్ట్ రోల్ చేశారు. సుఖీభవ మూవీస్ పతాకంపై నిర్మాత ఎత్తరి గురురాజ్ తెలుగులో అనువదిస్తున్నారు. గణేశ్ రాజ్ దర్శకత్వం వహించారు. వీర వెంకటేశ్వర రావు (పెదబాబు), వీఆర్‌బీ రాజు, రవి వర్మ చిలువూరి ఈ చిత్రానికి సహ నిర్మాతలు . సీనియర్ నిర్మాత ఆర్.సీతారామరాజు ఈ చిత్రానికి సమర్పకులు. ఈ సినిమాలో కాలేజీ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ టూర్ నాలుగు రోజుల్లో ఏం జరిగింది? అనేది ఆసక్తికరమని నిర్మాతలు తెలిపారు. సచిన్ వారియర్ అందించిన పాటలను మార్చి మొదటి వారంలో విడుదల చేస్తారు. అదే నెల16న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని నిర్మాతలు చెప్పారు.

ఐతే 2.0

ఇంద్రనీల్ సేన్‌గుప్తా, జారా షా, అభిషేక్, కర్తవ్య శర్మ, నీరజ్, మృణాల్, మదాంజలి కీలక పాత్రధారులుగా రూపొందుతోన్న చిత్రం 'ఐతే 2.0'. రాజ్ మాదిరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఫర్మ్ 9 పతాకంపై కె.విజయరామారాజు, హేమంత్ వల్లపురెడ్డి నిర్మిస్తున్నారు. శనివారం ప్రసాద్ ప్రివ్యూ థియేటర్‌లో ఈ చిత్రం మోషన్ పోస్టర్, టీజర్‌ను నిర్మాత రాజ్ కందుకూరి, దర్శకురాలు నందినీరెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు. దర్శకుడు రాజ్ మాదిరాజు మాట్లాడుతూ "ఇంజనీరింగ్ పూర్తి చేసి నిరుద్యోగంతో ఉన్న నలుగురు యువకులు ఆకలికీ, ఆశకి లొంగక ఆక్రోశానికి బలై క్రిమినల్స్‌గా ఎలా మారారు? అన్న పాయింట్‌కు నేటి టెక్నాలజీ, సోషల్ మీడియా, హ్యాకింగ్ వంటి అంశాలను కీలకంగా తీసుకుని తెరకెక్కించిన చిత్రమిది.



ఇంద్రనీల్ సేన్ గుప్తా, జారా షా

'నేనైతే అవార్డ్స్ కోసం చేసిన సినిమా కాదిది. కానీ వస్తాయనుకుంటున్నా. నాకు రాకపోయినా ఆర్ట్ డిపార్ట్‌మెంట్, కెమెరామెన్.. టెక్నీషియన్స్‌కి రావాలని కోరుకుంటున్నానని' 'అ!' చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మ అన్నారు. హీరో నాని నిర్మించిన ఈ సినిమా శుక్రవారమే విడుదలైంది. ఈ సందర్భంగా శనివారం దర్శకుడు ఈ చిత్రం గురించి మాట్లాడారు.



'అ'వార్డు కోసం తీయలేదు

ప్రశాంత్ వర్మ

- ఏదైనా చిన్న సినిమా చేద్దామని కథ రాయడం ప్రారంభించా. మనిషిలో భయం, ఆందోళన, ఒత్తిళ్లపై ఇప్పటి వరకూ సినిమా రాలేదు కదా. తెలుగులో ట్రై చేద్దామనిపించి ఇలా రాసుకున్నాను. దీనికోసం స్ఫూర్తి అంటూ ఏమీ లేదు.
- విభిన్నమైన కథ కాబట్టి నిర్మాతలు దొరకడం కష్టమనిపించి నేనే ఎలాగోలా నిర్మాణం చేసుకుందామనుకున్నా. నానిని వాయిస్ ఓవర్ కోసం అప్రోచ్ అయ్యాను. కానీ ఆయన స్టోరీ విన్నాక సినిమా నిర్మించే ధైర్యం చేశారు.
- నాని నిర్మిస్తానని చెప్పేసరికి ఓ పక్క చాలా సంతోషం అనిపించినా, మరోవైపు భయమేసింది. ఈ సినిమా ఒకవేళ సక్సెస్ కాకపోతే నాని క్రెడిబిలిటీ పోతుంది. ఆ విషయం ఆయనతో కూడా చెప్పాను. కానీ ఆయన సినిమాని నా కన్నా ఎక్కువగా నమ్మారు.
- కథ రాసుకున్నప్పుడు నాని, రవితేజ అని అసలనుకోలేదు కానీ స్నేహితులకు ఈ కథ చెప్తున్నప్పుడు, నేను చెప్పే యాసని బట్టి వాళ్ళకే రవితేజ, నాని మాడ్యులేషన్ బాగుంటాయన్నారు. అలా నాని వాయిస్ ఓవర్‌కు కారణమైంది.

 సినిమాలో ఏదో ఒక మెసేజ్ ఇవ్వడం బాధ్యత అనిపించింది. అదే పనిగా మెసేజ్ కోసమే సినిమా కాకుండా, ఎంటర్ టైన్‌మెంట్‌తో పాటు మెసేజ్ కూడా పెడితే బావుంటుందనిపించింది.

- సినిమా చూశాక చాలామంది ఇంత మంచి సినిమా చేసినందుకు బావుంది... ఎంజాయ్ చేశాం.. లాంటి మాటలు కాకుండా 'థాంక్స్' అని చెప్తున్నారు. అంతకన్నా ఫిల్మ్ మేకర్‌కి బెస్ట్ కాంప్లిమెంట్ ఏముంటుంది.
- సినిమాలో కాస్టింగ్ దగ్గరి నుండి గెటప్స్ వరకు ప్రతిదీ సరిగ్గా సింక్ అయ్యాయి. చాలా కేర్ తీసుకున్నాం. దాని కోసం చాలా డబ్బులు వెచ్చించాం. రెజీనా ట్యాటూ కోసం ముంబై నుండి 'జో' అనే ఆర్టిస్ట్‌ని పిలిపించాం. ఆయన ఇండియాలోనే నంబర్ 1 ట్యాటూ ఆర్టిస్ట్. ఆ ట్యాటూ వేయడానికి 12 గంటలు పట్టేది.
- రెజీనా ప్రతి షెడ్యూల్‌లో స్నానం చేయడం మానేయాల్సి వచ్చింది. ట్యాటూ పోతుందని. సరిగ్గా పడుకున్నా పోతుంది. కాబట్టి ఒకవైపే పడుకునే వారు. జుట్టు కూడా ప్రతి షెడ్యూల్‌కి ట్రిమ్ చేసుకోవాల్సి వచ్చింది.
- డిప్రెషన్ అనేది ప్రస్తుతం ఇండియాలో చాలా బర్నింగ్ ప్రాబ్లమ్. ఒక్కోసారి డిప్రెషన్ ఉన్న వాళ్లకు, వాళ్ళు డిప్రెషన్‌లో ఉన్నాం అన్న విషయం కూడా తెలీదు. ఈ విషయంలో అవగాహన రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సినిమా కొంతలో కొంత సాయపడుతుందని అనుకుంటున్నా.
- 'అ!' అనేది షాకింగ్ ఎక్స్‌ప్రెషన్. సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక షాకింగ్ ఎలిమెంట్ ఉంటుంది కాబట్టి ఈ టైటిల్ బావుంటుందనుకున్నాం. నానికి చెప్పినప్పుడు కూడా, ఇద్దరికీ తొలి మూవీ కాబట్టి అ లెటర్ పర్‌ఫెక్ట్ అనుకున్నాం.
- నేను ఇంజనీరింగ్ చేశాను. ఆ తరవాత షార్ట్ ఫిలిమ్స్, వెబ్ సిరీస్ చేశాను. చాలా యాడ్ ఫిలిమ్స్ చేశాను. ఇది నా ఫస్ట్ ఫీచర్ ఫిల్మ్.
- సినిమాకి స్టాండింగ్ ఒవేషన్ దక్కడం అనేది గ్రేట్ అచీవ్‌మెంట్. ఇక్కడ ప్రసాద్స్‌లో, చెన్నై బెంగళూరులో కూడా చాలా థియేటర్స్‌లో స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు.

కథలకు రామానాయుడు ఎంత విలువిస్తారో అప్పుడర్థమైంది

తనికెళ్ల భరణి



శివాజీ రాజా, వెంకటేష్, తనికెళ్ల భరణి, సీనియర్ నరేష్, శ్రీకాంత్, పరుచూరి తదితరులు

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) రజతోత్సవ వేడుకల్లో భాగంగా మూడు రోజులు పాటు నిర్వహించదలచిన నాటకోత్సవాలు శుక్రవారం రాత్రి నుంచి ప్రారంభించారు. హైదరాబాద్ ఫిల్మ్ నగర్ హౌసింగ్ సొసైటీ కాంప్లెక్స్‌లో మొదలయ్యాయి. ముందుగా పరుచూరి వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణ జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డి.రామానాయుడు 3వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. ఆయన పేరుమీదే నాటకాలు నిర్వహిస్తున్నట్టు 'మా' తెలిపింది. నాటకోత్సవాల్లో తొలి రోజు జనశ్రేణి విజయవాడ వారు 'గుర్తు తెలియని శవం' (నాటిక)ను పదర్శించారు. అనంతరం నటులు, రచయిత, దర్శకులు తనికెళ్ళ భరణిని 'మా' ఘనంగా సన్మానించింది.

తనికెళ్ల భరణి మాట్లాడుతూ 'రామానాయుడికి, నాటకానికి అవినాభావ సంబంధం ఉంది. ఆయన నా కెప్పుడు సూటుకేసుతో కనిపించేవారు. అది చూసి అందులో అంతా డబ్బే ఉంది అనుకునేవాడిని. అది గ్రహించిన నాయుడు అందులో డబ్బు కాదు ఉండేది స్క్రిప్టులు అనేవారు. అప్పుడే అర్థమైంది ఆయన కథలకు ఎంత విలువిస్తారో. వాళ్ల బ్యానర్లో ఎన్నో సినిమాలు చేశాను. అలాగే నాటకాలను నిరంతరం కొనసాగిస్తే బాగుంటుంది' అని అన్నారు.



పూజా గాంధీ

25న 'దండుపాళ్యం' ప్రీ రిలీజ్

'దండుపాళ్యం' సిరీస్‌లో మూడో భాగం ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. 'దండుపాళ్యం-3' పేరుతో మార్చి రెండో తేదీన విడుదల చేయబోతున్నారు. బొమ్మాళి రవిశంకర్, పూజాగాంధీ, మకరంద్ దేశ్‌పాండే, రవికాలే ఇందులో ప్రధాన పాత్రలు పోషించారు. శ్రీనివాస రాజు దర్శకత్వంలో రూపొందింది. వాడపల్లి వెంకటేశ్వర క్రియేషన్స్ తెలుగు రైట్స్ దక్కించుకుంది. శ్రీనివాస్ మీసాల, రజని తాళ్లూరి సంయుక్తంగా తెలుగు ప్రేక్షకులకు ఈ చిత్రాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుకను ఈనెల 25వ తేదీన నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నిర్మాతలు మాట్లాడుతూ 'ఈ దండుపాళ్యం సిరీస్‌కి ఇదే చివరి పార్టు కావడంతో అసలు క్లైమాక్స్ ఎలా ఉండబోతుందో? అనే ఆసక్తి అందరిలోనూ ఉంది. అందుకే ట్రేడ్‌లో విపరీతమైన క్రేజ్ వచ్చింది' అని అన్నారు.

'ఎందుకో ఏమో' బాగుంటుంది!

నందు, నోయల్, పునర్నవి హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న సినిమా 'ఎందుకో ఏమో'. కోటి వద్దినేని దర్శకత్వం. మాలతి వద్దినేని నిర్మిస్తున్నారు. మహేశ్వర క్రియేషన్స్ పతాకంపై రూపొందుతోన్న ఈ చిత్రంలోని తొలి పాటను దర్శకుడు బోయపాటి శ్రీను హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'టైటిల్ క్యాచీగా ఉంది. నేను విడుదల చేసిన మొదటి పాట వినడానికే కాదు, చూడటానికి కూడా చాలా బావుంది. దీన్ని బట్టి సినిమా కూడా బావుంటుందని అర్థమవుతోంది' అన్నారు.



కోటి, బోయపాటి శ్రీను, నందు

థాయ్‌లాండ్‌లో పోరాటం

జాక్విలిన్ ఫెర్నాండేజ్, సల్మాన్ ఖాన్ కలసి చేస్తున్న చిత్రం 'రేస్ 3'. ఈ చిత్రం తాజా షెడ్యూల్‌ను థాయ్‌లాండ్‌లో ఏర్పాటు చేశారు. అక్కడే పది రోజులు పాటు చిత్రీకరించనున్నారు. భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు ఇక్కడే రూపొందించబోతున్నట్టు చిత్రబృందం వెల్లడించింది. దీనికి ముందు బ్యాంకాక్‌లో రెండు పాటలను చిత్రీకరించారు. ఇప్పుడు థాయ్‌లాండ్‌లో చేయనున్న షెడ్యూల్‌తో ఈ చిత్రం షూటింగ్ పూర్తవుతుందని దర్శకుడు రెమో డిసౌజ్ తెలిపారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ కోసమే ప్రత్యేకంగా సల్మాన్ ఖాన్, జాక్విల్ ఫెర్నాండేజ్ నాలుగు నెలలు పాటు శిక్షణ తీసుకున్నారు. ఈ పోరాట సన్నివేశాలను స్టంట్‌మేన్‌అనల్ అరసు ఆధ్వర్యంలో చేయబోతున్నారు.



జాక్విలిన్ ఫెర్నాండేజ్

జోష్



అంతా నిశ్శబ్దంగా ఉన్నప్పుడు ఒక చప్పుడవుతుంది. అయి తీరాలి కూడా. ఆ చప్పుడే నిద్రపోతున్న కాలాన్ని రేపటిలోకి మేల్కొలుపుతుంది. కోట్లమంది నిద్రాణమై ఉంటే మేల్కొలిపేందుకు కొందరుండాలి. కాలమే వారిని తయారుచేసుకుంటుంది. కాలమే వారిని నిర్మించుకుంటుంది. వారిచేత బిగ్గరగా మాట్లాడిస్తుంది. అలా మాట్లాడేందుకు యువత ఇంకొంచెం ముందుగానే గొంతు సవరించుకుంటుంది. ఈ కృష్ణాజిల్లా కొండపల్లి కుర్రాడూ అందుకే వచ్చాడు. కవిత్వాకశంలో ఎనిమదో రంగై మెరుస్తున్నాడు. కవిత్వమే తనకున్న బలమైన ఆయుధమంటూ, సాహితీలోకంలో బలమైన యువగొంతై వినిపిస్తున్నాడు. నేను అనిల్ డ్యానీని అంటూ మనతో కొంత మాట్లాడుతున్నాడు. యువకవులకు అతడేం చెబుతున్నాడో.. ఈ వారం జోష్‌లో తెలుసుకుందాం పదండి.

కవిత్వాకాశంలో కొండపల్లి కుర్రాడు

కవిత్వమే ఎంచుకోడానికి కారణం?

చెప్పదలుచుకున్న విషయాన్ని సూటిగా స్పష్టంగా తక్కువ స్పేస్‌లో చెప్పడానికి కవిత్వం ఒక మార్గమనిపించింది. పాటలు, కథలు, నవలల కంటే కవిత్వమే ఎక్కువగా సమాజానికి చేరువవుతందని అనిపిస్తుంది. ఇప్పటికీ అనేక పత్రికల్లోనూ, ప్రసంగాల్లోనూ శ్రీశ్రీ, అలిశెట్టిల పదాలను వాడుతూనే ఉన్నారు కదా!

మొదటి కవిత రాయడానికి ముందు?

లోపల భావాలను ఒక క్రమంలో చేర్చి, బయట పెట్టాలన్న తపన ఉండేది. కానీ దానికంటూ సరైన నిర్మాణం చిక్కేది కాదు. పైగా కవిత్వమంటే పండితుల భాష అనేది ఎప్పటినుంచో ఉన్న అభిప్రాయమే. ఇలాంటి అపోహల, ప్రతికూలతల మధ్య అసలుసిసలు కవిత్వాన్ని రుచి చూడటానికి కష్టపడాల్సి వచ్చింది. అందులోనూ ఓ చిన్నగ్రామంలోని దిగువ మధ్యతరగతి దళిత కుటుంబంలోని యువకుడికి ఇది మరీ కష్టమైన పని. కవిత్వాన్ని వెతుక్కుంటూ ఊరి గ్రంథాలయంలోనే తచ్చాడేవాడిని. అలా ఆబగా వెతుక్కుని, వెతుక్కుని చదువుకున్న అక్షరాలే తొలిఅడుగులు వేయించాయి. ఇప్పటికీ నడిపిస్తూనే ఉన్నాయి.



మొదటి కవిత నుంచి ఎనిమిదో రంగు వరకు...

తొలి కవితను 2012లో (దేశభక్తి) రాశాను. అప్పట్లో... ప్రాస ప్రధానంగా, లయబద్ధంగా పదాలను కూర్చడం మాత్రమే కవిత్వం అనుకునేవాడిని. అవసరం లేకున్నా ఆంగ్లపదాలను ఇరికించాలనుకునే భ్రమా ఉండేది. సామాజిక మాధ్యమంలో కవిత్వం కొత్తమలుపు తీసుకుంటున్న సమయమది.. సరిగ్గా అప్పుడే కవిసంగమం అనే ఫేస్‌బుక్ గ్రూప్‌లోకి చేరాను. అప్పటికే కవితాకాశంలో మెరుస్తోన్న ఎన్నో నక్షత్రాలు అక్కడ పరిచయమయ్యాయి. వాళ్ల కవిత్వాన్నీ మరింత దగ్గరగా చూసే అవకాశమూ లభించింది. 'కవిసంగమం' నాలుగో సిరీస్‌లో విప్లవకవి వరవరరావుతో కలిసి ఒకే వేదికపై జూనియర్ కవిగా కవితా పఠనం చేశాను. జ్ఞాపకాలను నెమరేసుకున్నప్పుడల్లా లామాకాన్‌లోని ఆ శనివారం సాయంత్రం నాలో కవిత్వపు ఊటై ఊరుతూనే ఉంటుంది.

ఎంతోమంది సీనియర్ కవుల కవిత్వం చూసి, ఇంకా రాయాల్సిందేదో ఉందనీ, రాస్తున్నదంతా కవిత్వం కాదనీ అర్థమైంది. కవిత్వానికి మరింత దగ్గర అవడానికి యాకుబ్ నెలకొల్పిన 'కవిసంగమం' ఫేస్‌బుక్ గ్రూప్ ఉపయోగపడింది. అలా నడుస్తూ, నడస్తూ, కొంతప్రయాణం చేసి ఇప్పటికి "ఎనిమిదో రంగు"ను తీసుకొచ్చాను. తొలి కవితకు, ఎనిమిదో రంగుకు మధ్య మరోచిన్న మజిలీ పూర్తిచేశాను. మరో ముగ్గురు కవులతో కలిసి "తీరందాటిన నాలుగు కెరటాలు" పేరుతో కవితా సంకలనమై వచ్చాను.

ప్రభావితం చేసిన కవులూ, కవిత్వం?

ఎంతోమందికి లాగానే, నామీదనూ శ్రీశ్రీదే మొదటి ప్రభావం. ఆ తర్వాత తిలక్ రాసిన 'పోస్ట్‌మెన్' కవిత కొత్త ఆలోచనలకు దారిచూపింది. కాలక్రమంలో శివారెడ్డి, శివసాగర్, సీతారాం, కౌముది, ఇస్మాయిల్‌ల కవిత్వం చదువుతూ పునాదులు మరింత పటిష్ఠం చేసుకున్నాను. ఆ సమయంలో వేగుంట మోహన్‌ప్రసాద్ కవిత్వం పరిచయమైంది. అప్పటి నుంచి ఆలోచనల్లో విపరీతమైన మార్పొచ్చింది. వస్తువు ఏదైనా, మనం చెప్పడంలోనే దాని అందం దాగుంటుందని అర్థమైంది. చాలామందికి సంక్లిష్టంగా ఉన్నా, నన్నెందుకో ఆ కవిత్వం బాగా ఆకట్టుకుంది.

ఎలాంటి కవిత్వం రాయడం ఇష్టం?


ఇలాంటి కవిత్వమే రాయాలని నియమాలేమీ పెట్టుకోలేదు. ఎక్కువగా అభ్యుదయ కవిత్వానికే కట్టుబడి ఉన్నాను. వచనం పాళ్లు తక్కువ ఉండాలి. కవిత్వం కవిత్వంలానే ఉండాలి. కానీ స్టేట్‌మెంట్‌లా ఉండకూడదనుకుంటాను. చెప్పదలుచుకున్న వస్తువు గాఢత చివరి వరకూ తగ్గకూడదనుకుంటాను. రాస్తున్న ప్రతిసారీ వీటిని మనసులో ఉంచుకుంటాను. వీలైనంత వరకూ సంక్లిష్టతను దరిచేరనీయకుండా చేసుకుంటాను.

యువత కవిత్వం వైపు రావాలని ఎందుకు అనుకుంటున్నారు?

ముందు చెప్పుకున్నట్టే, కవిత్వం ఒక బలమైన సాహిత్యరూపం. ప్రస్తుతం మనచుట్టూ ఉన్న పరిస్థితుల్లో కచ్చితంగా మన అభిప్రాయాన్ని చెప్పగలిగే ఒకరూపం వైపు ఎక్కువమంది రాగలిగితే, బలమైన వాదనలు ముందుకొస్తాయి. యువత ఎక్కువగా ఉన్న ఇండియా వంటి దేశాల్లో ఈ పరిణామం తప్పక అవసరం.

కవిత్వం సామాన్య పాఠకుడికి చేరుతుందా ?

నిజానికి ఇది చాలా సంక్లిష్టమైన ప్రశ్న. ఒక ఉదాహరణ చెప్పగలను. ఇప్పుడో రిక్షా కార్మికుడు మీద కవిత్వం రాసాననుకోండి. అది నేరుగా అతనికి చేరకపోవచ్చు. అది చదివిన కొద్దిమంది ద్వారా అయినా అతనివరకూ చేరే అవకాశం లేకపోలేదు. ఒకవేళ చేరితే మాత్రం అది అతనికి ధైర్యాన్నిస్తుంది. అయితే ఇదంతా ఎంతవరకూ జరుగుతందనేది మాత్రం కాలమే నిర్ణయిస్తుంది.



ఎనిమిదో రంగులో ఏముంది?

(నవ్వుతూ...) ఎనిమిదో రంగులో నా చుట్టూతా ఉండే ప్రపంచమే ఉంది. మనముండే ఈ కాలమంతా ఒక అభద్రతా భావాన్ని సృష్టిస్తుంది. అందుకు గల కారణాలను అన్వేషిస్తూ సాగిన ప్రయాణమే ఎనిమిదో రంగు.

వస్తువు, శిల్పం... కవిత్వానికి ఏది ముఖ్యం?

వస్తువూ, శిల్పమూ రెండూ ముఖ్యమే. నా అభిప్రాయం ప్రకారం, వస్తువే శిల్పాన్ని సృష్టించుకుంటుంది. బలమైన వస్తువులేని శిల్పప్రధాన కవిత్వం అప్పటికప్పుడు తాత్కాలికమైన భావోద్వేగాన్ని సృష్టించగలదు. కానీ, కాల ప్రవాహంలో నిలబడలేదు. కాలానికి ఎదురొడ్డి నిలబడగలిగే కవిత్వమే కావాలి.

ఈ దశాబ్దంలో విప్లవాత్మకమైన మార్పులొచ్చాయా?

చాలానే మార్పులొచ్చాయి. ఈతరం యువకవులు విప్లవాత్మకమైన కవిత్వాన్నే రాస్తూ ఉన్నారు. వస్తువైవిధ్యం, సంఘటనా కవిత్వం బాగా కనబడుతుంది. అసలు ఇంతమంది యువకులు కవిత్వం వైపు మళ్లడమే విప్లవాత్మకమైన మార్పు.

ఇంటర్వ్యూ : సిద్ధార్థ కట్టా



మీలా మరొకరు!



సమాజంపై సోషల్ మీడియా విపరీత ప్రభావం చూపుతున్న కాలం. ఈ కాలంలో కళలతో కుర్రకారు పెంచుకుంటున్న సంబంధం మరింత బలపడుతోంది. వారిలోని సృజనాత్మకత, నైపుణ్యాలనే కాకుండా కళలపై వారికున్న ఇష్టానికి ప్రచారం కల్పించుకోవడానికి సోషల్ మీడియా మంచి వేదికగా నిలుస్తోంది. ప్రపంచంలో తమలాంటి ముఖ కవళికలతో మరెవరైనా ఉంటే అలాంటి పిక్చర్‌ను పోస్ట్ చేయడంలో యువత ముందున్నారు. అలాంటి యాప్‌ల్లో ప్రత్యేకమైనదీ, ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రికార్డు స్థాయిలో ఎందరో డౌన్‌లోడ్ చేసుకున్నదీ, ఒక క్రేజ్ సంపాదించుకున్నది 'గూగుల్ ఆర్ట్ అండ్ కల్చర్ యాప్'. ఇందులో ఉన్న అంత ప్రత్యేక విషయాలేంటో తెలుసుకుందాం.

మోనాలిసా బొమ్మ గురించి అందరికీ తెలుసుకదా! లోకంలో అంత పాపులారిటీ సంపాదించిన ఈ చిత్రలేఖనంలో మోనాలిసా వంటి ముఖ కవళికలు ఉంటే వారికీ బహుశా అంతే పాపులారిటీ వస్తుందనడంలో సందేహమేలేదు. అలా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పేరొందిన మ్యూజియాల్లో ప్రఖ్యాతిగాంచిన ఊహాచిత్రాలే కాకుండా అంతకుమించి పేరుప్రఖ్యాతులున్న చారిత్రక వ్యక్తులూ ఉన్నారు. వారి పెయింటింగ్‌లు వివిధ మ్యూజియాల్లో ఉంటాయి. అయితే వారిలో చాలామంది వ్యక్తులు మనలో చాలామందికి తెలియకపోవచ్చు కానీ అంత ప్రఖ్యాత వ్యక్తుల్లో మనలా ఉండేవారు ఉంటే..? ఎలా ఉంటుందో ఊహించండి. అదొక అద్భుతమే కదూ! అవును. అందుకే గూగుల్ ఆర్ట్ అండ్ కల్చర్ యాప్ ద్వారా, మీ స్మార్ట్ ఫోన్‌లో, మీకులా ఉండే ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తి దర్శనమిస్తారు. అచ్చు గుద్దినట్లు వారిలాగానే మీరు ఉండటం ఆశ్చర్యం కల్గించే విషయమే అవుతుంది. టెక్నాలజీని ఉపయోగించుకుని, ఆర్ట్ హిస్టరీని ఎంజాయ్ చేయడం ఇప్పుడు యువతకు యమ సరదాగా అనిపిస్తోంది మరి.

స్టోన్ విగ్రహాల నుంచి రినైసాన్స్ పెయింటింగ్‌ల వరకూ ఈ యాప్‌లో పొందుపరచి ఉంటాయి. 2016లో వచ్చిన ఈ యాప్ ఇప్పుడు సరికొత్త ఫీచర్స్‌తో ముందుకొచ్చింది. అది మీ సెల్ఫీ పిక్చర్‌ని ఆర్ట్‌తో సరిపోల్చుతుంది. ఈ యాప్‌ని సులువుగానే వాడుకోవచ్చు. ఒకసారి డౌన్‌లోడ్ చేసిన తర్వాత సెల్ఫీ తీసుకోమని అది మిమ్మల్ని అడుగుతుంది. అంతే వెంటనే మీ పిక్చర్ వివిధ పెయింటింగ్‌లతో సరిపోల్చి, మీలా ఉండే ఒక ప్రఖ్యాత వ్యక్తిని మీ ముందే ఉంచుతుంది. మీ చూపుల్నీ, ముఖ ఆకారాన్ని బట్టి వచ్చే ఈ పిక్చర్లు ఫన్నీఫన్నీగా సోషల్ మీడియాలో షేర్ చేసుకోవచ్చు. మనసారా నవ్వుల్ని స్నేహితులతోనూ పంచుకోవచ్చు. ఇదేకాకుండా ఇందులో ఇంకొన్ని ఫీచర్లూ ఉన్నాయి. ఇందులోని జూమ్ వ్యూవ్స్ ద్వారా ప్రపంచంలోని గొప్ప కళానిధి మీ దగ్గర ఉన్నట్లే. వర్చువల్ రియాల్టీలో మిమ్మల్ని మీరు చూసుకున్న అనుభూతి. రంగు, కాలన్ని బట్టీ ఆర్ట్‌వర్క్‌ని తెలుసుకోవచ్చు. గొప్పగొప్ప మ్యూజియాలను తెలుసుకోవడమే కాకుండా వాటిలోని కళాఖండాలనూ మీ చేతిలోనే చూసుకునే అవకాశం ఉంటుంది. అంతేకాదు మీకు నచ్చిన కళాఖండాలను షేర్ చేసుకోవచ్చు, సేవ్ చేసుకోవచ్చు. అంతకుమించి మీ సమీపంలో ఉన్న మ్యూజియం గురించిన సమాచారమూ తెలుస్తుంది. ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఏమంటే ఈ యాప్ ఎప్పుడు ఓపెన్ చేస్తే అప్పుడు మీరు ఒక కొత్త సమాచారం తెలుసుకోవచ్చు. అందుకే ఈ యాప్ మీ దగ్గరుంటే ఆహ్లాదానికి ఆహ్లాదం, విజ్ఞానానికి విజ్ఞానం. ★



వ్యవస్థలో మార్పు రావాలి అనే ఆశయంతో యువత నుంచి వచ్చే అభిప్రాయాలను ప్రజల వద్దకు చేర్చే ప్రత్యేక కాలమ్ రైజ్ యువ(ర్) వాయిస్. మీ వాయిస్ పంపవలసినది : జోష్, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం: 27-30-4, ఆకులవారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-2 లేదా joshprajasakti@gmail.com కు మెయిల్ పంపగలరు.



చిన్నారి



పొడుపు కథ

నీళ్ళల్లో ఉంటాను..
బయట బతకలేను.
వలకు చిక్కుతాను..
కొందరికి ఆహారం నేను?


జవాబు : చేప

జోక్ :

తల్లి : ఒరేయ్ గోపీ! చెల్లి ఎందుకో ఏడుస్తుంది చూడు?

గోపి : ఉండమ్మా! చెల్లి చాక్లెట్లు నాకు దొరికాయి. అవి తిన్నాక చూస్తాను!

నీడ కనుక్కోండి!



పిల్లలూ..! పక్కనున్న చిత్రంలో ఎలుగుబంటి, దాని నీడలు ఉన్నాయి. వాటిలో ఎలుగుబంటి నీడను కనిపెట్టండి!

సంగీత వాయిద్యాలివే!



పిల్లలూ..! మీకు సంగీత వాయిద్యాల గురించి తెలుసా? సంగీత వాయిద్యాలను ఐదు రకాలుగా విభజించవచ్చు. అందులో శ్వాసతో పలికించే పిల్లనగ్రోవి, సన్నాయి, నాదస్వరం, పికోలో, శాక్సోఫోన్‌లాంటివి ఉన్నాయి. వీటికి రంధ్రాలు ఉంటాయి. నోటిద్వారా గాలిని లోపలికి ఊది, రంధ్రాలు మూసి వదలడం ద్వారా స్వరాలను పలికించవచ్చు. రెండోది ఇత్తడి ఉపకరణాలు. హార్న్, కార్నెట్, సాక్స్‌హార్న్, ఇఫోనియమ్ మొదలైనవి ఇందులోకి వస్తాయి. వీటిని పెదాలపై ఒత్తిడిని బట్టి ధ్వనులను పుట్టించవచ్చు. మూడో రకం మోగించేవి. తబలా, మృదంగం, భేరి, డ్రమ్ము, కంజరి, తాళం మొదలైనవన్నీ ఈ వర్గానికి చెందినవి. వీటిని చేతితో కొట్టడంవల్ల ధ్వని పుడుతుంది. నాలుగో రకం తీగలు గలవి. వీణ, సితార, ఫిడేలు, మాండలిన్, గిటార్ మొదలైనవి. తీగలను వేలితో కదపడం ద్వారా సంగీతం పుడుతుంది. తీగల పటుత్వం, పొడవు మొదలైన వాటిపై ధ్వని, శృతి ఆధారపడి ఉంటుంది. ఐదో రకం కీ-బోర్డ్‌గల విద్యుత్ పరికరాలు. సెలెస్టా, పైప్ ఆర్గాన్, ఎకార్డియన్, పియానో, హార్మోనియమ్ మొదలైనవి. వీటిలో అమరి ఉన్న మీట, గొట్టం, తీగ దేనిని నొక్కినా ధ్వని పుడుతుంది. ఈ పరికరాల్లో ధ్వని గాలివల్ల పుడుతుంది. అయితే నోటితో ఊదవలసిన పని లేదు. ★





నేను గీసిన బొమ్మ





పి. చైతన్య వర్మ,
8వ తరగతి,
వెంకటేశ్వర టాలెంట్ స్కూల్,
వాత్సవాయి

పిల్లల్లారా.. రారండి!!

కథలు, కవితలు, మీరు గీసిన బొమ్మలు, చూసిన ప్రదేశాలు, కనిపెట్టిన సైన్సు సంగతుల గురించి రాసి మీపేరు, ఫొటోతో పంపవలసిన మాచిరునామా

చిన్నారి, జీవన, ప్రజాశక్తి తెలుగు దినపత్రిక,
హౌస్ నెం : 27-30-4, ఆకులవారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.
ఇ మెయిల్ - jeevanapageps@gmail.com

గిరిజన యువతకు

ప్రోత్సాహమేది?

- అరకొర వసతులతో విదార్థులు సతమతం
- నిధులున్నా నిర్లక్ష్యం
- వేధిస్తున్న కోచ్‌ల కొరత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రపంచ స్థాయి మేటి ఆటగాళ్లుగా ఎదగాలన్న గిరిజన విద్యార్థుల లక్ష్యాన్ని ప్రభుత్వం నీరుగారుస్తోంది. విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల్ని కల్పించడంలో విఫలమవుతోంది. ఆయా క్రీడాంశాలలో మెలకువల్ని నేర్పేందుకు అనుభవం ఉన్న కోచ్‌లను నియమించడంలో వెనకడుగు వేస్తోంది. విద్యార్థుల్ని విజయపథంలో నడిపించే ఉపాధ్యాయుల్ని, ఇతర సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమించడంలో మీనమేషాలు లెక్కిస్తోంది. వెరసి గిరిజన సంక్షేమ క్రీడల పాఠశాల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది.

రాష్ట్రంలోని గిరిజన విద్యార్థుల్ని విద్యతో పాటు క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఒక స్పోర్ట్స్ స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నట్టు 2015లో ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో తరగతిలో 30 మందికి చొప్పున ఐదు నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించింది. ఇందులో వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, హాకీ, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, ఆర్చరీ, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్ వంటి పలు క్రీడాంశాలలో చిన్న వయసు నుంచే శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ శిక్షణ కోసం ఆయా అంశాలలో నిపుణులైన కోచ్‌లతో పాటు, విద్యార్థులకు పాఠ్యాంశాల్ని బోధించేందుకు అవసరమైన ఉపాధ్యాయులు, ఇతర నాన్‌టీంచింగ్ స్టాఫ్‌ను శాశ్వత ప్రాతిపదిక నియమించాలని నిర్ణయించారు. అయితే అప్పటి వరకు ఈ పాఠశాల కోసం ఒక ప్రత్యేక భవనమంటూ ఏదీ లేదు. విశాఖపట్నం జిల్లా అరకు వ్యాలీలో ఉన్న గిరిజన యువత శిక్షణా కేంద్రం (వైటిసి)లో స్పోర్ట్స్ స్కూల్‌ను ప్రారంభించాలని నిర్ణయించారు. ఆ తర్వాత ప్రత్యేక భవనాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. దీని కోసం గిరిజన ఉపప్రణాళిక నుంచి రూ. 1.42 కోట్లు కూడా మంజూరు చేయడమే కాకుండా 26 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2016లో దీన్ని ప్రారంభించినప్పటికీ ఇంత వరకూ కోచ్‌లు, శాస్వత ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందిని నియమించలేదు. పాఠశాల కోసం 22 టీచింగ్, 12 నాన్ టీచింగ్ సిబ్బందితో కలిపి మొత్తం 34 రెగ్యులర్ పోస్టుల్ని మంజూరు చేశారు. ఈ 34 మందికి గాను 31 మందిని గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకొచ్చారు. వీరిలో 8 మంది టీచర్లు, ముగ్గురు నాన్‌టీచింగ్ సిబ్బంది శాశ్వత ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నారు. 11 క్రీడా విభాగాల్లో ఒక్కో క్రీడాంశానికి ఇద్దరు చొప్పున కోచ్‌లను నియమించాల్సి ఉన్నా, ఇంత వరకు ఒకరిని కూడా నియమించకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్టుగా విద్యార్థుల పరిస్థితి తయారయ్యింది. వేల కోట్ల రూపాయలు సబ్‌ప్లాన్ నిధులున్నా భవన నిర్మాణం చేపట్టడంలోనూ, శాశ్వత ప్రాతిపదికన సిబ్బందిని నియమించడం లోనూ, కోచ్‌లను నియమించడంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని గిరిజన సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. స్పోర్ట్స్ పాఠశాల కోసం ప్రత్యేక భవనాన్ని నిర్మించి ఆ తర్వాత ప్రారంభించాల్సి ఉన్నా, హడావిడిగా వైటిసిలో ప్రారంభించేశారు. విద్యార్థులకు సరిపడా మౌలిక సదుపాయాలేవీ లేవు. బాత్ రూములు, మరుగుదొడ్లు, డార్మిటరీలు సరిగా లేకపోవడంతో విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ప్రారంభం



పోటీలను క్రికెట్ ఆడి ప్రారంభిస్తున్న షూటర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు

ప్రజాశక్తి-ఎఎన్‌యు (గుంటూరు)

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఎఎన్‌యు)లో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన క్రికెట్, ఖోఖో పోటీలు శనివారం ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. పోటీలను ప్రముఖ అంతర్జాతీయ షూటర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రికెట్‌లో 32 జట్లు, ఖోఖోలో 8 జట్లు నమోదు చేసుకున్నాయి. పోటీలను ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోజ్, వి.భగవాన్‌దాస్, వర్సిటీ నాయకులు ఎం.కిరణ్, కె.సురేఖ పర్యవేక్షిస్తున్నారు.

36 ఏళ్ల వయస్సులో

టాప్ ర్యాంక్



రోజర్ ఫెదరర్

ప్రజాశక్తి-స్పోర్ట్స్ డెస్క్

టెన్నిస్ దిగ్గజం, స్విట్జర్లాండ్‌కు చెందిన రోజర్ ఫెదరర్ చరిత్ర సృష్టించాడు. శనివారం అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం చేజిక్కించుకొన్నాడు. 36 ఏళ్ళ వయసులో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ పొందిన తొలి టెన్నిస్ క్రీడాకారుడుగా ఫెదరర్ రికార్డ్ సృష్టించాడు. ప్రపంచ టెన్నిస్ చరిత్ర సింగిల్స్ విభాగంలో 36 ఏళ్ల వయస్సులో ఓ ఆటగాడు ప్రపంచ నంబర్‌వన్‌గా నిలవడం ఇదే తొలిసారి. అది కూడా తాజా ర్యాంకింగ్స్‌లో పురుషుల సింగిల్స్‌లో స్విస్ క్రీడాకారుడు రోజర్ ఫెదరర్ తిరిగి నంబర్‌వన్ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. అంతర్జాతీయ టెన్నిస్‌లో ఇప్పటి వరకు 36 ఏళ్ల వయస్సులో ఏ ఆటగాడు నంబర్‌వన్ ర్యాంకులో నిలవలేదు. గతంలో అమెరికా క్రీడాకారుడు అండ్రూ అగస్సీ 33 సంవత్సరాల వయస్సులో నంబర్‌వన్ ర్యాంకును దక్కించుకున్నాడు. అగస్సీ రికార్డును ఫెదరర్ అధిగమించాడు. 2012 నవంబరు తర్వాత ఫెదరర్ నంబర్‌వన్ ర్యాంకును దక్కించుకో వడం ఇదే తొలిసారి. ఇప్పటి వరకు ఫెదరర్ 20 గ్రాండ్ స్లామ్ టైటిళు (సింగిల్స్‌లో) సాధించాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటివరకు నెంబర్ వన్ ర్యాంక్‌లో కొనసాగిన రఫెల్ నాదల్‌ను వెనక్కు నెట్టి తొలిర్యాంక్‌ను చేజిక్కించుకున్నాడు. ఇన్ని గ్రాండ్ శ్లామ్‌లు సాధించిన తొలి టెన్నిస్ ఆటగాడు అయినప్పటికీ ఒక్కసారి కూడా గోల్డెన్ గ్రాండ్‌శ్లామ్ సాధించలేకపోయాడు. ఫెదరర్ ప్రస్తుతం రోటర్ డ్యాం ఓపెన్‌లో ఆడుతున్నాడు. ఈ టోర్నీలో ఇప్పటికే సెమీఫైనల్ చేరుకున్నాడు. నంబర్‌వన్ ర్యాంకు కైవసం చేసుకోవడంపై ఫెదరర్ మాట్లాడుతూ..'ఇది నాకెంతో ప్రత్యేకమైనది. చాలా సంతోషంగా ఉంది. తిరిగి నంబర్‌వన్ ర్యాంకు దక్కించుకుంటానని అనుకోలేదు. నా కెరీర్‌లో ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ప్రతి ఆటగాడు నంబర్‌వన్‌గా నిలవాలని ఎంతో కష్టపడతాడు. యువ ఆటగాళ్లపై విజయం సాధించి అగ్రస్థానంలో నిలవాలంటే చాలా కష్టపడాలి. నా కల నెరవేరింది' అని ఫెదరర్ అన్నాడు.

ఫిగర్ స్కేటింగ్‌లో ఒలింపిక్ రికార్డ్



మహిళల 1500 మీటర్ల షార్ట్‌ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ సెమీఫైనల్లో పట్టుతప్పి క్రిందపడి గాయాలపాలైన బ్రిటన్‌కు చెందిన ఎలిన్ క్రిస్టీ

ప్యాంగ్‌చాంగ్ (దక్షిణ కొరియా) : దక్షిణ కొరియాలో జరుగుతున్న వింటర్ ఒలింపిక్స్ లో అమెరికాకు చెందిన నాథన్ చెన్ ఒలింపిక్ రికార్డ్ సృష్టించాడు. శనివారం జరిగిన పురుషుల ఫిగర్‌స్కేటింగ్ (ఫ్రీ స్కేట్) విభాగంలో ఈ ఫీట్ సాధించాడు. ఫిగర్ స్కేటింగ్‌లో గాల్లో ఎగిరే క్రమంలో నాలుగుసార్లు భ్రవణాన్ని తిరిగి మొదటిస్థానం లో నిలిచాడు. గత ఏడాది ఐదురౌండ్ల భ్రమణాన్ని అధిగ మించి ఒలింపిక్ రికార్డ్ సృష్టించాడు. చెన్ 215.08 పాయింట్లతో ఈ ఈవెంట్‌లో మొదటి స్థానంలో నిలిచాడు. జపాన్‌కు చెందిన యూజురు హన్యూకు రజిత, స్పెయిన్‌కు చెందిన జేవియర్ ఫెర్నాండెజ్‌కు కాంస్య పతకాలు లభించాయి. పోటీల అనంతరం బాంబు పేలుడు కలకలం సృష్టిం చడంతో కొంతసేపు పతకాల ప్రధానం నిలిచిపోయింది. తర్వాత గెలుపొందిన అథ్లెట్లకు పతకాల ప్రధానం చేశారు.

వింటర్ ఒలింపిక్స్ పతకాల పట్టిక

	బం	ర	కాం	మొ
1. నార్వే	7	8	7	22
2. జర్మనీ	9	4	4	17
3. కెనడ	5	5	5	15
4. నెదర్లాండ్స్	6	5	2	13
5. అమెరికా	5	2	2	9
6. ఆస్ట్రియా	3	2	4	9
8. జపాన్	1	5	3	9
9. ఒలింపిక్ అథ్లేట్ ఫ్రం రష్యా	0	2	7	9
10. స్వీడన్	4	3	0	7
11. ఫ్రాన్స్	3	2	2	7
12. ఇటలీ	2	1	3	6
13. కొరియా	3	0	2	5
14. చెక్ రిపబ్లిక్	1	2	2	5
15. చైనా	0	4	1	5
16. ఇంగ్లండ్	1	0	3	4
17. స్లొవేకియా	1	2	0	3
18. ఆస్ట్రేలియా	0	2	1	3
19. ఫిన్లాండ్	0	0	3	3
20. బెలారస్	1	1	0	2



మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్‌తో విరాట్ కోహ్లీ

సఫారీ గడ్డపై వన్డే సిరీస్‌ను 5-1తో గెలిచి ప్రపంచ క్రికెట్‌ను శాసించే సత్తా టీమిండియాకు ఉందని నిరూపించింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌ల్లో జట్టు సభ్యులంతా సమిష్టిగా రాణించారు. బ్యాటింగ్‌లో కోహ్లీ, రోహిత్ శర్మ, శిఖర్ ధావన్‌లు ప్రధానపాత్ర పోషించగా... బౌలింగ్‌లో మాత్రం కుల్దీప్, చాహల్, శార్దూల్ ఠాకూర్‌లు సఫారీలను కుప్పకూల్చారు. టెస్ట్ సిరీస్‌ను కోల్పోయినా, వన్డే సిరీస్‌ను గెలిచి ఊపుమీదున్న టీమిండియా... మూడు టీ20 సిరీస్‌లలో భాగంగా తొలి మ్యాచ్ నేడు సఫారీలతో తలపడనుంది.

కోహ్లీ.. ది గ్రేట్

- నేడు దక్షిణాఫ్రికాతో తొలి టీ20
- సా॥ 6.00 గం॥ల నుంచి

జోహాన్స్‌బర్గ్ : టెస్ట్ సిరీస్‌ను 2-1తో కోల్పోయిన టీమిండియా... వన్డే సిరీస్‌ను 5-1తో గెలిచి గ్రాండ్‌గా ముగించింది. టెస్ట్‌లు వేరు... వన్డేలు వేరు... టీ20లు కూడా వేరు... చిన్న జట్లు సైతం టీ20ల్లో 250 పరుగుల లక్ష్యాన్ని తేలిగ్గా ఛేదించగలుగుతున్నాయి. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ ఆదివారం ప్రారంభం కానుంది.

వన్డేల్లో సఫారీజట్టుకు ఏమాత్రం అవకాశమివ్వకుండా 5-1తో సిరీస్‌ను గెలవడమంటే ఏమంత తేలికకాదు. టీమిండియా సిరీస్ విజయంలో విరాట్ కోహ్లీ ప్రధానపాత్ర పోషించాడనడంలో ఎటువంటి సందేహం లేదు. పరుగుల యంత్రంగా మారిన విరాట్ ధాటికి అరవీర భయంకరమైన సఫారీ బౌలర్లు కూడా చేష్టలుడిగి చూస్తుండిపోయారు. అంతలా చెలరేగిపోయిన విరాట్ ఈ సిరీస్‌లో పలు రికార్డులను నెలకొల్పాడు కూడా. ఈ సిరీస్‌లో కోహ్లీ (112, 46(నాటౌట్), 160(నాటౌట్), 75, 36, 129(నాటౌట్) మొత్తం 558 పరుగులు సాధించాడు. ఇందులో మూడు సెంచరీలతోపాటు మరో మూడుసార్లు అజేయంగా నిలిచాడు. 186.00 యావరేజ్‌తో సఫారీ గడ్డపై ఆరు ఇన్నింగ్స్‌లో 558 పరుగులు సాధించిన తొలి భారతీయ క్రికెటర్. వన్డే క్రికెట్ చరిత్రలో ఓ ద్వైపాక్షిక సిరీస్‌లో 500 పరుగులు చేసిన తొలి బ్యాట్స్‌మెన్ కోహ్లీనే. వన్డే ద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు గతంలో రోహిత్ శర్మ పేరిట ఉండేది. 2013లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత శర్మ 491 పరుగులు చేశాడు. ఆ రికార్డును కోహ్లీ దాటేశాడు. చేజింగ్‌లో కోహ్లీకిది 21వ శతకం. మొత్తంగా చూసుకుంటే వన్డేల్లో కోహ్లీ చేసిన శతకాల సంఖ్య 35. మరో 15 శతకాలు సాధిస్తే సచిన్ (49) రికార్డును బద్దలుగొట్టేస్తాడు. ఒక ద్వైపాక్షిక సిరీస్‌లో మూడు శతకాలు సాధించిన భారత ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. అంతకుముందు గంగూలీ, లక్ష్మణ్‌లు ఓ సిరీస్‌లో మూడు శతకాలు సాధించిన అవి ద్వైపాక్షిక సిరీస్‌లు కావడం విశేషం. కోహ్లి తర్వాత శిఖర్ ధావన్ ఒక సెంచరీ సాయంతో మొత్తం 323 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ సైతం ఒక సెంచరీ చేసి... ఈ సిరీస్‌లో 170 పరుగులు సాధించాడు. బౌలింగ్‌లో కుల్దీప్ యాదవ్, యజ్ఞేంద్ర చాహల్‌ల ప్రతిభతోనే సిరీస్ గెలిసిందనడంలో అతిశయోక్తి లేదు.

భారతజట్టు : రోహిత్ శర్మ, శిఖర్ ధావన్, విరాట్ కోహ్లీ (కెప్టెన్), సురేష్ రైనా, మనీష్ పాండే, ఎం.ఎస్. ధోనీ (కీపర్), హార్దిక్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, యజ్ఞేంద్ర చాహల్, లోకేష్ రాహుల్, జయదేవ్ ఉనద్కట్, దినేష్ కార్తీక్, అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్,

దక్షిణాఫ్రికా జట్టు : హెండ్రిక్స్, స్మట్స్, డివిలియర్స్, డుమినీ (కెప్టెన్), డేవిడ్ మిల్లర్, క్లేశన్ (కీపర్), క్రిస్ మోరిస్, ఫెల్యూక్విియో, జూనియర్ దాలా, డేన్ పీటర్సన్, ఆరోన్ ఫంగిస్కో, బెహార్డియన్, క్రిస్టియన్ జోంకర్, టబ్రేజ్ షాంమ్సీ.

ధోని - 600 నాటౌట్



భారత వికెట్ కీపర్, మాజీ సారథి ఎంఎస్ ధోని అంతర్జాతీయ క్రికెట్‌లో 600 క్యాచ్‌లు పట్టిన మూడో వికెట్ కీపర్‌గా ధోని ఘనతను సాధించాడు. దక్షిణాఫ్రికాతో చివరిదైన ఆరో వన్డేలో ఆమ్లా క్యాచ్ పట్టడం ద్వారా ధోని ఈ మార్కును చేరాడు. ఫలితంగా అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్ కీపింగ్ క్యాచ్‌ల్లో భాగస్వామ్యమైన తొలి భారత కీపర్‌గా ధోని నిలిచాడు. 494 మ్యాచ్‌ల్లో 564 ఇన్నింగ్స్‌ల్లో ఆరొందల కీపర్ క్యాచ్‌లను ధోని పట్టాడు. ఓవరాల్‌గా వికెట్ కీపర్‌గా అత్యధిక వికెట్లు పట్టిన జాబితాలో ధోని మూడో స్థానంలో ఉన్నాడు. తొలి స్థానంలో మార్క్ బౌచర్(952-దక్షిణాఫ్రికా) ఉండగా, ఆడమ్ గిల్‌క్రిస్ట్(813-ఆస్ట్రేలియా) రెండో స్థానంలో ఉన్నాడు.

అండర్-14 కరాటేలో ఆంధ్రాకు అగ్రస్థానం

ప్రజాశక్తి - విశాఖపట్నం ప్రతినిధి

విశాఖలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న 16వ ఆలిండియా బుడోకాన్ కరాటే ఛాంపియన్‌షిప్ సుమన్ కప్ - 2018 పోటీల్లో శనివారం అండర్-14 విభాగంలో జరిగిన పోరులో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో 15 బంగారు, 48 సిల్వర్, బ్రాంజ్ 76 మొత్తంగా 169 పతకాలు, 445 పాయింట్లను సాధించి దేశంలో ఎపి అగ్రస్థానంలో నిలిచింది. రెండోస్థానంలో తెలంగాణ 15 బంగారు, 15 సిల్వర్, 30 బ్రాంజ్ పతకాలతో మొత్తం 60 పతకాలను సాధించి, 152 పాయింట్లను కైవసం చేసుకుంది. మూడో స్థానంలో కర్నాటక నిలిచింది. 6 బంగారు, 5 సిల్వర్, బ్రాంజ్ 5 మొత్తం 16 పతకాలు, 58 పాయింట్లతో మూడోస్థానం దక్కించుకుంది. 4వ స్థానంలో మణిపూర్ 7 బంగారు, 4 సిల్వర్, 3 బ్రాంజ్ మొత్తం 14 పతకాలు, 50 పాయింట్లను సాధించింది. 5వ స్థానంలో తమిళనాడు రాష్ట్రం 3 బంగారు, 2 బ్రాంజ్ మొత్తం 5 పతకాలు, 14 పాయింట్లను దక్కించుకుంది. తర్వాత స్థానాన్ని జమ్మూ, కాశ్మీర్ 2 బంగారు, ఒక బ్రాంజ్‌తో 11 పాయింట్లతో సరిపెట్టుకుంది.

Published and Printed by Paturu Ramaiah on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governarpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Paturu Ramaiah, Ph : 2577248, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68